

పత్రిక

13-11-64




త్వరలో!
గౌరి ప్రొడక్షన్స్ సమర్పించు
తోటలో పిల్ల కోటలో రాణి
దర్శకత్వం: జి.విశ్వనాథం నిర్వహణ: కె.భావనారాయణ
రచన: వేటూరి సంగీతం: కోదండపాణి కెమెరా: వేణు నృత్యం: చోప్రా
పూర్ణా రిలీజ్
NAVRANG


స్టార్
గమనించండి!
హెచ్.ఎం.వి. నుండి
సరికొత్త
రికార్డు
ప్లేయర్
మీరు
ఎన్నుకోవచ్చు!
బ్యాటరీతో నడిచేది రు.167
ఎ.సి.మెయిన్‌లకు రు.190
4 స్పీడుల రికార్డు ప్లేయర్ అటాచ్‌మెంటు 8661-బ్యాటరీ మోడల్ మీవద్దనున్న రేడియో ద్వారా పనిచేస్తుంది-రూ. 167 మోడల్ 8161-ఏసి రూ. 190 ఎక్సైజ్ సుంకంతో సహా. ఇతర పన్నులు అదనం.
మీకు అతి సమీపంలోవున్న హెచ్. యం. వి. డీలర్ను పెట్టి వినిపించమని కోరండి. ఏదైనా ఇబ్బందిగా వుంటే హెచ్. యం. వి. పో. బా. నెం. 48, కలకత్తా-1కు వ్రాయండి.
హిస్ మాస్టర్స్ వాయిస్
"HIS MASTER'S VOICE"



'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4″×2″, 4″×4″ చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

ఉత్తరాలు

కథలు

"క్షంతవ్యులు" కథ నన్నెంతో ఆకర్షించింది. కథ కొత్త పంథాలోను, క్రొత్త పోకడలతో నడిపించి పాఠక బృందానికి అందించిన హనుమంతరావుగార్కి నా అభివందనలు.

శేషు (విశాఖ)

వరదలు

ఇటీవల ఆంధ్రావనిని ముంచెత్తిన వరదల గురించి మీరు 23—10—64 సంచికలో ప్రస్తావించడం ముదావహం. ఇలా జరుగుతున్న చరిత్రను సచిత్ర వారపత్రిక అందివ్వడం చాలా అవసరం.

బి. ఆనందరావు (నెల్లూరు)

నేను సైతాన్ చేతుల్లో...

చదువుతున్నంతసేపూ ఏదో రకంగా ఉంటుంది. అలాంటిపూజలుంటాయాని అనుమాన మేస్తుంది. ముందు ముందు ఏమౌతుందాని మనసువ్విళ్లూరుతుంది. కథ ఇంకా చాలా ఉందని తలంతును.

యదాలం (బెంగుళూరు)

హార్పో మృతి

హాస్యత్రయం మార్క్సు బ్రదర్స్‌లోని హార్పో మరణం నన్ను విచారగ్రస్తుని చేసింది. నిజంగా స్వర్గంలోనే అతను ఉండి ఉంటాడు. కాని, మీరు హార్పోను హార్ట్పో అని వాడారు. ఇది అచ్చు పొరపాటనుకుంటాను.

వా. మనసిజమూర్తి (రాయపురం)

*అది అచ్చు పొరపాటే!

హాకీ గెలుపు

మనవాళ్లు మొరటుగా ఆడకనే, పోయినసారి ఉన్న దీక్ష ప్రతిష్ఠ పోగొట్టుకొన్నారు. భారత్ ఈసారి తిరిగి బంగారు పతకంతో హాకీ విజేతగా రావాలని అందరం కోరుకుంటున్నాము. మొరటుగా ఆడకపోతే అది రాగల సూచనలు లేవని మా ఉద్దేశం!

హాకీప్రియులు మూర్తిరావు బృందం (నాగ్‌పూర్)

ఢిల్లీ లేఖ

అంతా భగవంతుని లీల అనడం మంత్రుల వంటి బాధ్యతాయుతమైన వ్యక్తులకు మంచిపని కాదు అని సుశీల నయ్యార్ గ్రహించడం అవసరం. శ్రీ కృష్ణగారు బాగా ఏకేశారు.

రామవరపు జక్కన్న (బందరు)

దీపావళి కథల పోటీ

దీపావళి పోటీ కథలు మాకు యీసారి సంతృప్తికరంగా వున్నాయి. మా థాంక్స్.

శ్యామల అండ్ ఫ్రెండ్స్ (విజయవాడ) ★

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 13—11—'64
క్రోధినామ సం॥ కార్తికమాస శు॥ అష్టమి
సంపుటము : 57 సంచిక : 11

స్థాపితము:
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి	30 పై.
సంవత్సర చందా	15.60 పై.
6 మాసాల చందా	7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1



"మీ పుట్టినరోజు గురించి బెంగెట్టుకోకండి. నా షష్టిపూర్తి సంగతి కన్నా ముందు మీ సంగతే, మిగతావన్నీ నే చూసుకొంటానుగా!"

మనలో మాట

చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపింది. దీనిని గురించిన వ్యాసం ఒకటి ఈ సంచిక 9 వ పుటలో వేశాము. పాఠకులు కూడా భారత దేశం అణ్వస్త్రాలు తయారు చెయ్యాలా, లేదా అనే ప్రశ్నని చర్చిస్తే బాగుంటుందని దాని మీద ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సగం 'కాలం' మించని ఉత్తరాలు వ్రాయమని వారిని కోరుతున్నాము.

సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు లైనస్ పాలింగ్ ఇటీవలే వెలువడిన ఒక వ్యాసంలో కొన్ని లెక్కలు ఇచ్చారు. (1) రెండవ ప్రపంచం యుద్ధంలో వాడిన ఆయుధాల మొత్తం పేలుడు శక్తి 6 మెగా టన్నులు. (2) నేడు ప్రపంచంలో తయారయి సిద్ధంగా ఉన్న అణ్వస్త్రాల మొత్తం పేలుడు శక్తి 320,000 మెగా టన్నులదాకా ఉంటుంది! (3) అమెరికా మీద 250 ఆటంబాంబులు (2500 మెగా టన్నుల పేలుడు శక్తికలవి) వేస్తే, వేసిన 2 నెలలకి, 9 కోట్ల 80 లక్షల మంది చనిపోతారట, 2 కోట్ల 80 లక్షల మంది ప్రమాదకర మయిన స్థితిలో ఉంటారుట, మొత్త జనాభాలో మిగిలిన 7 కోట్ల మంది వివిధ గాయాలకి లోనవుతారుట. (4) అణ్వస్త్రాలతో ప్రపంచయుద్ధమే కనుక జరిగితే అమెరికా, యూరప్‌లలో మాత్రం (2 నెలలలో) 72 కోట్లమంది మరణించవచ్చు (మొత్తం జనాభా 80 కోట్లు.) (5) పై లెక్కలు 2500 నుంచి 30,000 మెగా టన్నుల ప్రయోగాలకే ఏర్పడే నాశనాన్ని సూచిస్తాయి! మొత్తం 320,000 మె. ట. ల. బాంబులు ఉన్నాయన్న సంగతి మర్చిపోరాదు. ..

చైనా ప్లుటోనియం బాంబు పేల్చిందని ముందర అనుకున్నారు కాని తర్వాత జరిగిన పరిశోధనలవల్ల చైనాలో పేలిన అణ్వస్త్రం యురేనియం దేనని భావిస్తున్నారు; దీని శక్తి ప్లుటోనియం అస్త్రం కన్నా ఎక్కువగా ఉంటుంది. ఈరకం బాంబులని వేసేందుకు తగిన విమానాలు కొన్ని కూడా చైనాకి ఉన్నాయేమో నని కొందరు నిపుణులు వ్రాస్తున్నారు.

* * *

పైవారం సంచిక నెహ్రూ జన్మదినోత్సవ సంచికగా వెలువరుస్తాము. బాలబాలికలకు ప్రత్యేక శీర్షికలతోపాటు యిందులో ఒక పిల్లల సీరియల్ ప్రారంభం అవుతుంది.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: జమున (ఫొటో: ప్రభాకర్)


కొత్త శిక్షకుని అగచాట్లు!
మాజీ ఆహార మంత్రుల చేతకానితనం
ఆహార సమస్య
ఆ అబ్బాయిని నిద్రపుచ్చాం గా!
ఇండో సిలోన్ ఒప్పందం
మంత్రులకు పార్టీ నియమావళి
బ్లాక్ మార్కెట్లు
రేషనింగు వస్తే
ఎప్పటికైనా అక్కడికి చేరలేమా?
నందా ముందుచూపు

న్యూ ఢిల్లీ లేఖ

తిండి కోసం తిప్పలు!

అనుకున్నంతా జరిగింది...!

భారతీయత, దాని నిశ్చలస్వరూపమూ పటాపంచలయి పోయాయి యీ వారంతో. భారత దేశంలోని 'జాతీయత' కేవలం భ్రమగా తయారయింది. జాతి సమైక్యతా భావం మాటల్లోనూ, నినాదాల్లోనే గాని, కార్యరూపంలో మాత్రం గాదని తేలిపోయింది యీ వారంతోనే!

మొదట్నించీ జరుగుతుందనుకొంటూ వచ్చిన ఆహార మంత్రుల సమావేశం ఈ వారంలోనే జరిగింది. ప్రధానమంత్రి, ఆహారమంత్రి ఉపన్యాసాలు చేస్తూ, చెప్పదలచిందేదో నిష్కర్షగా చెప్పేశారు.

సందర్భోచితంగా ప్రధాని శ్రీ శాస్త్రి వ్యాఖ్యానిస్తూ, శుష్క దండుగ ఉపన్యాసాలకూ, పథకాల మీద పథకాలు తయారు చెయ్యటానికి గడువు పూర్తయిందనీ, ఇప్పుడు కావలసిందల్లా 'నిర్దుష్టమైన కృషి' అని స్పష్టీకరిస్తూ, హెచ్చరించారు. దొంగనిల్వలు, కల్తీలు చేసేవారికి కఠినమైన శిక్షలు తప్పవని కూడా ప్రధాని శ్రీ శాస్త్రి మరీ మరీ చెప్పారు. పదిలక్షల జనాభా మించిన నగరాలన్నిట్లో రేషనింగు ఉండాలని, ముఖ్యంగా కలకత్తా బొంబాయిలో వెనువెంటనే ఈ రేషనింగు అమలు జరగాలని ఆయన నొక్కి వక్కాణించారు.

వచ్చిన తగాదా అంతా ఇక్కడే. ప్రస్తుతం ఉన్న 'జోనల్' విధానం రద్దు చేయటం ఫలితంగా ఏర్పడే 'కొరత'ను — అధికోత్పత్తిని సాధిస్తున్న రాష్ట్రాలు పంచుకోటానికి సమ్మతించలేదు. 'మాక్కావలసిన దానికంటే అధికంగా పండిస్తున్నాం' అని చెప్పుకొన్న రాష్ట్రాలే "కరువు భరించవలసిన అవసరం మాకేమిటి ?" అన్నాయి. ఏమి న్యాయం ?

భారతదేశపు పౌరులమని చెప్పుకొంటూ, కనీసపు మానవత్వం గాని, విశాల దృక్పథం గాని లేక పోవటం, సోదర మానవుని పట్ల అనురాగం కాకపోయినా, దయ అయినా లేక పోవటం అన్యాయం కాక మరేమిటి ? పైగా, ఈ పెద్దలే, అధ్యక్షత వహించిన 'జాతీయ సమైక్యతా ప్రమాణాల' ఉత్సవాలు జరిగింది మొన్ననే. చైనాను తరిమి వేయాలని ఇండియా ప్రజలు వహించిన దీక్షలో ఎంత ఐక్యతో ఉన్నదో (?) తెలిసికొని — ఢిల్లీలో చైనా రాయబారి మనల్ని చూచి పరిహసించకుండా ఉంటాడా ?

ఈ సందర్భంలో, కైరోలో జరిగిన అలీన రాజ్యాల దృష్టాంతాన్ని చెప్పుకొందాం. అలీన రాజ్యాలలో చాలా వరకు పేద దేశాలన్నది నిర్వివాదం, భాగ్యవంతమైన దేశాల చేయూతను, ఈ పేద దేశాలు అర్థించిన సంగతీ వాస్తవమే! ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా మొదలైన దేశాల సౌభాగ్యాన్ని, శ్రేయస్సును కాంక్షిస్తూ అమెరికా లగాయితు భాగ్యవంతమైన దేశాలు విరివిగా సహాయాన్ని చెస్తున్నాయి. ఆర్థిక సహాయాన్ని పొరుగు దేశానికి అందచేయటమన్నది ఆశయం కానీయండి, దేశీయ విధానం కానీయండి, లేదా, పొరుగు దేశాల పట్ల అనురాగం కానీయండి — మొత్తం మీద బోలెడంత డబ్బు చేతులు మారుతూనే ఉన్నది. ఇదే ఉదాహరణాన్ని రాష్ట్రాలు పాటించకపోవటం శోచనీయం.

ఆహార సమస్య విషమ పరిస్థితి: ప్రణాళికా సంఘం వైఫల్యం!!

అసలు సమస్యకు వద్దాం. గాంధీమహాత్ముని జన్మదినోత్సవ సంరంభంతో అక్టోబరు నెల ఆరంభమయింది. నిజం చెప్పాలంటే ఈ ఉత్సవాలే ప్రతి భారతీయునిలో భారతీయతను మేల్కొల్పాలి. సరిగ్గా ఈ నాటికి 24 రోజుల క్రితం రాష్ట్రాల ముఖ్య మంత్రులంతా "ఉన్నవాళ్ల"ను గురించి "లేనివాళ్ల"ను గురించి చర్చించారు. "లేనివాళ్ల"కు అండగా నిలవలసింది కూడా ప్రభుత్వమే. ఈ బాధ్యతలు రాష్ట్రాలకు కూడా ఉన్నాయి. లేని రాష్ట్రాల సంగతేదో, ఉన్నరాష్ట్రాలైనా పట్టించుకోకపోతే మరెవరు చూస్తారు ?

ఆహార సమస్య సంగతి చూదాం. కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం అధీనంలో ఏవీ ఉన్నట్లు కనుపించదు. పేద భారతీయులు పన్నులుగా చెల్లించే లక్షల రూపాయలను ఆయన "దేశం కోసం" ఖర్చు మాత్రం చెయగలడు. ఈ అలవాటు మన దేశంలో ప్రభుత్వ పెద్దలందరికీ సంప్రదాయంగా వస్తున్నదే కదా !

ఆ మధ్య ప్రారంభింప బడిన "అధికాహారోత్పత్తి" పథకం విజయవంతంగా అమలు జరిగినట్లయితే ఈనాడు ఆహార కొరత ఇసుమంతయినా ఉండేది కాదు.


ఈ పథకం ధర్మమా అంటూ విపరీతంగా బావులను త్రవ్వించారు. పూడిపోతున్న చెరువుల మట్టి తీయించటం, అవి మళ్లీ పూడిపోవటం, మళ్లీ పూడిక తీయించటం మామూలయిపోయింది. ఆ మధ్య బెంగాల్‌లో వెర్రితలలు వేసిన క్షామాన్ని పురస్కరించుకొని, ఎప్పుడూ మిలియను టన్నుల ఆహార ధాన్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని తీర్మానించారు. ఇది ఇరవై సంవత్సరాల పాటి మాట. ధాన్యపు నిల్వల గిడ్డంగులను నిర్మించటానికి ఆ కాలం నుంచీ ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రణాళికలనే పదాలను పెద్దలు పదేపదే వల్లె వేయటం నాజూకు అయిపోయింది.

మరో విషాదకరమయిన విషయం ఏమంటే, దేశంలో పండే ధాన్యంలో పదోవంతు ధాన్యాన్ని చీడ పురుగులే హరిస్తున్నాయి.

ప్రభుత్వ లక్ష్యాలను, అంచనాలను రూపొందించటమే ప్రణాళికా సంఘంవారికి ప్రధానమైన కార్యక్రమం. ప్రతి ఐదేళ్లలోనూ, గోధుమ, వరి, ఇతర ధాన్యాల ఉత్పత్తులకు సంబంధించిన లక్ష్యాలను ప్రణాళికా సంఘం రూపొందిస్తుంది. అయినా, కొందరు ఆహార ధాన్యాలను పండించటం తగ్గించి, ఇతర భాగ్యవంతపు పంటల వైపు దృష్టి మరలించిన సంగతి ప్రణాళికా సంఘానికి తెలిసినా, వారు మౌనం వహించటంలో ఔచిత్యం లేదు.

ఒకసారి దృష్టిని స్మృతి పథంలోకి మళ్లిద్దాం. 1945 లో 'అధికాహారోత్పత్తి' పథకానికి సంబంధించిన తొలివేదిక వెలువడింది. అందులో కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించటం జరిగింది.

48 వ పేజీ చూడండి



సెనెటర్ గోల్డ్‌వాటర్‌ను ఓడిస్తూ, అమెరికా అధ్యక్షపదవికి పొందిన శ్రీ లిండన్ జా[న్సన్]

మీ పిల్లలకు దగ్గుగాని రొంపగాని వచ్చినప్పుడు

నిజమైన స్వస్థత చేకూర్చుటకు



సిరోలిన్ 'రోష్' ఇవ్వండి

మీ పిల్లలయొక్క దగ్గును రొంపను ఉపేక్షించకండి. శీఘ్రముగా నిరపాయముగా నిజమైన స్వస్థత చేకూర్చే సిరోలిన్ ఇవ్వండి. అది చాలా సౌమ్యముగా పనిచేయును. మీ బిడ్డలు దాని రుచికి యిష్టపడుదురు. సిరోలిన్ మీకు కూడ ఎంతో మంచిది. అది దగ్గును ఆపడమే కాకుండా దగ్గుకు మూలకారణమగు హానికరమైన సూక్ష్మ క్రిములను నశింపచేయును. సిరోలిన్ గొంతు నొప్పిని ఉపశమింపచేయును. కఫమును నుసను పోగొట్టును, ఎంత బాధాకరమైన దగ్గునైనను శీఘ్రముగా పోగొట్టి స్వస్థత కలుగజేయును.

మీ గృహమందు సిరోలిన్ తప్పక ఉంచుకొనండి

'రోష్' తయారు — సోల్ డిస్ట్రిబ్యూటర్సు: వాల్టాస్ లిమిటెడ



ఆటమ్ బాంబ్ !

మనం అణ్వస్త్రాలు తయారు చెయ్యాలా ?

మొదటి ప్రపంచ యుద్ధంలో సుమారు 10,000 తుపాకి తోటాలు పేలితే ఒక మనిషి చనిపోయినట్లు అంచనా వేశారు. హిరోషిమాలో ఒక్క ఆటంబాంబు వెయ్యటంలో కొన్ని వేలమంది నశించారు. హైడ్రజన్ బాంబుతో ఇంకా ఎక్కువ విధ్వంసం వీలవుతుంది. కోబాల్ట్ బాంబు ఇంకా పెద్దది.

ఈ భయంకర మయిన అణ్వస్త్రాల వల్ల ఉపయోగం ఏదయినా ఉందా ? వాటిని యుద్ధంలో — ఒక అణ్వస్త్ర యుద్ధం తర్వాత మళ్లీ యుద్ధాలంటూ ఉండవని అందరూ ఒప్పుకున్నారు— వాడే అవకాశం ఉందా? ఈ ప్రశ్న లకి సమాధానం ఊహించటం కూడా కష్టం. యుద్ధం మాట అటుంచి, అణ్వస్త్రాల పరీక్షలు మానవజాతికి తీరని హాని చేస్తున్నాయని శాస్త్రజ్ఞులు ఇంచుమించు ఏక కంఠంతో చెపుతూనే ఉన్నారు. పరీక్షలని పూర్తిగా ఆపలేకపోయినా కనీసం తగ్గిద్దామని ఇప్పటికి కొంత కాలంగా సమావేశాల ద్వారా కృషి జరుగుతోంది.

ప్రస్తుతం అణ్వస్త్ర రంగంలో అమెరికా, రష్యా, బ్రిటన్‌లది పై చెయ్యి, వీరిలోనూ అమెరికా రష్యాలతో బ్రిటన్ సరితూగలేదన్నది అందరికీ తెలిసిన విషయమే. ఫ్రాన్సు ఇటీవలే 'అణ్వస్త్రపు క్లబ్'లో చేరింది. కాని మొదటి మూడు దేశాలతో పోలిస్తే ఏ మూలకీ రాదని నిపుణుల అభిప్రాయం. ఫ్రాన్సు తయారుచేసే ఆటంబాంబులు కొంత దాకా గొప్పకే అని అనుకోవాలి.

ఇక అమెరికా రష్యాల అణ్వస్త్ర బలాలు వూహాతీత మయినవి. అమెరికా విమానదళంలో ఒక శాఖ ఇరవై నాలుగు గంటలూ కొన్ని వందల విమానాలలో అణ్వస్త్రాలని ప్రయోగించటానికి సిద్ధంగా ఉంచుతుంది. అణ్వస్త్రాలు పొదిగిన మిస్సయిల్‌లు ఎన్నో నేలమీదా, సముద్రాలలో జలాంతర్గాముల లోనూ రష్యా, అమెరికాల పెద్ద నగరాలని నాశనం చేసేందుకు సిద్ధంగా 'ఎక్కుపెట్ట' బడి ఉన్నాయి. వీటన్నిటిని బట్టి యుద్ధం— అణ్వస్త్ర యుద్ధం —కేవలం ప్రమాదవశాత్తు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని వూహించటం కష్టం కాదు. ప్రపంచంలోని మేధావులు, శాస్త్రజ్ఞులు ఇటువంటి ప్రమాదం ఉందని హెచ్చరిస్తూనే ఉన్నారు. (కొంత కాలం క్రితం ఒక అమెరికన్ విమానంలోని అణ్వస్త్ర పరికరం ప్రమాదవశాత్తు, జారి క్రింద పడింది కాని పేలలేదు. ఇంకా ముందు రాడార్ పరిశీలనలు చేస్తూ పొరపాటున రష్యా 'దండెత్తు'తున్నదనే హెచ్చరిక జరిగింది. ఎప్పుడు, ఏది జరుగుతుందో చెప్పటం కష్టంగా ఉంది.)

అంటే, ఎన్ని దేశాలు అణ్వస్త్రాలు తయారు చేసే 'అణుయుద్ధం' (ప్రమాద వశాత్తయినా సరే) ప్రారంభం అయ్యే అవకాశాలు అంత పెరుగుతాయన్న మాట.

ఇటువంటి పరిస్థితులలో చైనా ఆటంబాంబు పేల్చటం విచారించదగ్గ విషయం, భయంకరమయిన విషయం కూడా. కాని, దీనికి మన ప్రభుత్వ ధోరణి భారతదేశంలో కూడా ఆటంబాంబులు

భారతదేశంలో జరిగే అణుపరిశోధన ఏమిటి ?

అణుశక్తికి సంబంధించిన విషయాలలో పరిశోధన జరిపే శాఖనే 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎటామిక్ ఎనర్జీ' అంటారు. వైజ్ఞానిక విషయాలు, 'ఎటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్‌మెంట్, ఎటామిక్ మినరల్స్ లిమిటెడ్' ల కింద ఉంటాయి: పారిశ్రామిక ఉత్పత్తి, 'ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్, ట్రావంకూర్ మినరల్స్ లిమిటెడ్' లు చేస్తాయి.

ఎటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్‌మెంట్—ఎ. ఇ. ఇ—బొంబాయి పక్కనే ట్రాంబేలో ఉంది. ఇక్కడ వైజ్ఞానిక అభివృద్ధికి సంబంధించిన పరిశోధనలు చేసేందుకు అవకాశాలు ఉన్నాయి.

ట్రాంబేలో ప్రస్తుతం మూడు 'రియాక్టర్లు' ఉన్నాయి. (అణుశక్తికి సంబంధించిన ప్రక్రియలు వీటిలో జరుగుతాయన్నమాట.) వీటి పేర్లు: 1. అప్సర, 2. కెనెడా—ఇండియా రియాక్టర్, 3. జెర్లినా.

'అప్సర' లో యురేనియం లోహానికి సంబంధించిన 'రియాక్షన్' లు ఏర్పరుస్తారు: కెనెడా—ఇండియా రియాక్టర్‌లో 'ఐసోటోపు' లు ఉత్పత్తి చెయ్యవచ్చు. (మూలకాలలో ఎటామిక్ వెయిట్‌లు తేడాలున్న దినుసులు ఉంటాయి. ఈ దినుసులనే 'ఐసోటోపు' లంటారు) 'కె. ఇం. రి.' లో ముందు కట్టబోయే రియాక్టర్లకి అవసరమయిన పరిశోధనలు చేసుకోవచ్చు. మూడవ రియాక్టర్, జెర్లినాని వివిధ పరిశోధనలకి వాడుతారు.

యురేనియం ఉన్న ఖనిజాలు వెతికి వాడేందుకు కావలసిన పని అంతా 'ఎటామిక్ మినరల్స్ డివిషన్' చేస్తుంది. ట్రావంకూర్ మినరల్స్ సంస్థ సెరియం, థోరియం' యురేనియం మొదలయిన లోహాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

'కేవలం వైజ్ఞానిక' పరిశోధనలు ఎన్నో 'టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసర్చ్' లో జరుగుతాయి. కలకత్తాలోని సాహా ఇన్‌స్టిట్యూటు, అహమ్మదాబాదులోని ఫిసికల్ రిసెర్చి లాబొరేటరీలలోనూ ఇటువంటి పరిశోధనలు జరుగుతాయి.

ఎ. ఇ. ఇ. శాఖవారు రేడియో ధార్మికశక్తి కల ఖనిజాల తవ్వకానికి అవసరమయిన సహాయం చేస్తారు. అంతేకాక, యాంత్రిక పరికరాలు అరువుకి ఇస్తారు. ఉచితంగా సాంకేతిక సలహా ఇస్తారు.

భవిష్యత్తులో విద్యుచ్ఛక్తిని అణుశక్తి ద్వారానే ఉత్పత్తి చెయ్యాలని ఎ. ఇ. ఇ ఆశయం. తారాపూర్‌లో 300 మె. వా. లు ఉత్పత్తిచేసే చేసే కర్మాగారం వకటి మూడవ ప్రణాళిక చివరిలో పూర్తికావచ్చు.

కొన్ని ఐసోటోపులు ఇతరదేశాలకి ఎగుమతి చేస్తున్నట్లు ఇటీవలే ఒక ప్రకటన వెలువడింది.

[ఒకరకం యురేనియం అణువు చాలా 'పెద్దది', బరువయినది—నిలకడ తక్కువ; ఈ యురేనియం అణువుని న్యూట్రానులతో కొడితే అణుకేంద్రాలు ఇంకా చిన్న ముక్కలుగా విరిగిపోతాయి. ఈ విరిగిన ముక్కల ఘనం మొదట ఉన్న అణువులు మొదలయిన వాటి ఘనంకన్నా తక్కువ కాబట్టి 'శక్తి' వెలువడుతుంది. ఎన్నో అణువులు విరిగితే ఎంతో శక్తి వెలువడవచ్చు.

అంతేకాదు—యురేనియం నించి నెప్ట్యూనియం, నెప్ట్యూనియం నుంచి ప్లుటోనియం తయారుచెయ్యవచ్చు. ప్లుటోనియం అణుకేంద్రానికి నిలకడ తక్కువే కాని రేడియో ధార్మికశక్తికి అంత శీఘ్రంగా లోనవదు. న్యూట్రానులతో భేదించవచ్చు. అణ్వస్త్రానికి— ఆటంబాంబ్—బాగా పనికివస్తుంది...

ప్లుటోనియంని యురేనియం నుంచి తయారుచేసినప్పుడు, మార్పు సక్రమంగా జరిగేట్లు చూడటం ముఖ్యం. అతివేగంగా జరగరాదు! దీనికని, గ్రాఫయిట్, బరువు నీరు (ఉదజని కేంద్రం బరువుగా ఉన్న నీరు), వాడవచ్చు.

భారతదేశంలో బరువు నీరు తయారీ ఉంది. అణువుల బరువులని, స్వభావాలనీ మార్చగలిగే పరికరాలే 'రియాక్టర్' లు. వీటిలో జరిగే వింతలనే శాస్త్రజ్ఞులు అనుశీలిస్తారన్నమాట !]

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం

ఆటమ్ బాంబ్

తయారు చెయ్యటమేనా ? అణ్వస్త్ర ప్రయోగం అనేది జరిగాలే కాని రెండు దేశాల మధ్య యుద్ధం వినుషాలలో ప్రపంచ యుద్ధానికి దారి తీసి సర్వ మానవజాతి నాశనానికి దారితీస్తుంది. యుద్ధాలు, ప్రాంతీయంగా, అణుశక్తిని వాడే ఆయుధాలు లేకుండా ఉండవలసిందే. అణ్వస్త్ర యుద్ధంలో గెలుపు అనేది ఎవరికీ ఉండదు. అణ్వస్త్రయుద్ధం సందర్భంలో ఆ మాటకి అర్థం లేదు.

ఇప్పటికే అతి ప్రమాదకరంగా ఉన్నా పరిస్థితిని మరింత ప్రమాదకరం చెయ్యటానికి చైనా పూనుకున్నా మనం కూడా అదే మార్గం అనుసరించటం తెలివితక్కువ పని, అంతేకాక, మన ఆర్థికస్థితి అణ్వస్త్ర ఉత్పత్తికి తట్టుకోలేదని భావించినా అతిశయోక్తి కాదేమో !

(త్వరలోనే కెనడా ఇండియా రియాక్టర్లో రోజుకి ఒకటిన్నర పవున్ల ప్లుటోనియం తయారవవచ్చుట. అంటే, వారానికి ఒక బాంబు తయారు చెయ్యటానికి సరిపోయే మొత్తం అని ఒక అమెరికన్ శాస్త్రవేత్త చెప్పాడు. ఈ ప్లుటోనియంతో శాంతియుత మయిన పరిశోధనలు ఎన్నో చెయ్యవచ్చు. అణ్వస్త్ర నిర్మాణం దుర్వినియోగమే కాక దండుగ పని కూడా, అని ధైర్యంగా చెప్పవచ్చు.)

అయితే చైనా ప్రతిఘటించటం ఎలాగనే ప్రశ్న నేడు దేశంలో చాలా ఆందోళన కలిగిస్తోంది. ఆటంబాంబు తయారు చేసినంత మాత్రాన యుద్ధంలో గెలుపు నిశ్చయం కాదన్న సంగతి స్పష్టంగా తెలుస్తూనే ఉంది. మనం ఉత్పత్తి చెయ్యకపోతే, కనీసం అమెరికాతో సైనిక ఒప్పందం చేసుకోవాలని కొందరు పెద్దలు చెపుతున్నారు.

భారతదేశం తటస్థ విధానం అవలంభిస్తున్నట్టు చాలా కాలంగా ప్రకటిస్తూనే వచ్చింది. కాని, చైనా దాడి తీసినప్పుడు ఈ విధానం అమెరికా మొదలయిన 'పాశ్చాత్య' దేశాల సహాయం రాకుండా అడ్డు నడలేదు. ఇక ముందు కూడా ఇటువంటి సహాయం— అవసరమయితే— పుచ్చుకొనటానికి అడ్డంకులేమిటో వూహించటం కష్టం. అయితే రష్యా మాటేమిటి ? కృశ్చేవ్ పోయిన తర్వాత రష్యా సహాయం తగ్గుతుందా ? ఇది వేరే సంగతి. రష్యా మనవైపునే ఉన్నా చైనా అణ్వస్త్ర ప్రయోగానికి అడ్డురాలేదు. అణ్వస్త్ర నిర్మాణానికీ, తటస్థ విధానానికీ ముడిపెట్టటం సహేతుకం కాదని పిస్తుంది.

కేవలం జాతీయాహంకారాన్ని తృప్తి పరచటానికని భూగోళం మీద మానవజాతి భవిష్యత్తు అపాయం కలిగించే ప్రయత్నాలకి పూనుకొనటం అవివేక మయిన పని. ★

మనలోమాట
కూడా
చూడ ప్రార్థన !

హాడ్ డిబ్బెన్ కథ: ఆఖరిభాగం

“నేను సైతాన్ చేతుల్లో బానిసను”

బోసోర్ మెస్సీ మళ్ళీ వచ్చాడు. నా గుమ్మం ముందు నుంచుని నన్ను హేళన చేశాడు. “సైతానే నిన్ను శిక్షిస్తాడు.” అన్నాడు.

అని వెళ్ళిపోయాడు.

నాకు రాబోయే విపత్తుకి ఇతనే కారకుడవుతాడనిపించింది. ఈ అనుమానం నిజమే అయింది. ఒక రోజు పాట్సీ నన్ను వదిలి, ఒక మాటయినా చెప్పకుండా, వెళ్ళిపోయింది. పది సంవత్సరాల స్నేహం ఇలా ముగిసింది.

పాట్సీ ఎక్కడికి పోయిందో నాకు తెలియలేదు, కాని బోసోర్ మెస్సీకీ, ఆమె మాయమవటానికీ ఏదో సంబంధం ఉండి ఉంటుందని అనుకున్నాను. అతన్ని కలుసుకుని పాట్సీ ఎక్కడుందో చెప్పమని వేడుకున్నాను.

“ఇక తిరిగిరాదు డిబ్బెన్,” అని క్రూరంగా నవ్వాడు. నాకు కోపం వచ్చింది. వళ్ళు తెలీక ఏవేవో తిట్లు తిట్టాను. రాత్రంతా నా గదిలో మేలుకుని కూర్చున్నాను. బోసోర్ మెస్సీ వచ్చి కూర్చున్న చోటువంకే చూస్తూ, అతని మరణం కోసం ప్రార్థించాను. . . .

రోజులు గడిచాయి. పాట్సీ జాడలేదు. కాని కొన్ని పత్రికలలో మాత్రం ఆమె యూరప్‌లో ఎక్కడో ఉందన్న వార్తలు వెలువడ్డాయి. “ఒక పురుషునివద్ద నుంచి తప్పించుకుందామని ప్రయత్నిస్తోంది,” అని ఉంది ఒక దానిలో.

బోసోర్ మెస్సీని శత విధాల శపించాను. ఒకనాడు, పత్రికలో అతని బొమ్మ పడింది. కోపంతో పత్రికని మడిచి, ముద్దచేసి తగలపెట్టాను.

మర్నాడు మరొక వార్త వెలువడింది. ఆంద్రె గాబోర్ టిహామెర్ బోసోర్‌మెస్సీ తన 49వ ఏట చనిపోయాడని ఉంది. నేను పశ్చాత్తాపంతో కుంగిపోయాను. నిజంగా నా శాపాలు, తిట్లు ఈ పని చేశాయా ? అనుకోకుండానే “చేతబడి” చేశానా?



భార్యతో హాడ్ డిబ్బెన్.

నిజానికి నేను ఇంత బాధ ఎప్పుడూ అనుభవించలేదు. చర్చికి వెళ్ళి క్షమించమని దేవుడిని ప్రార్థించాను.

హఠాత్తుగా నా పాపానికి తగిన నిష్కృతి ఉందనిపించే అవకాశం కలిగింది. ఒక రోజు నా తలుపుని ఎవరో తట్టారు. గడప మీద ఒక ఆస్ట్రేలియన్ యువకుడు నుంచుని ఉన్నాడు. “మిస్టర్ డిబ్బెన్, నన్ను రక్షించండి ! లేకపోతే చనిపోతాను.” అన్నాడు.

లోపలికి పిలిచాను. తన కథ అంతా చెప్పాడు. కొన్ని వారాలక్రితం సైతాన్ సంఘంలో చేరాడుట. కాని ఇప్పుడు భయంగా ఉందిట. “సంఘం వదులుకుంటే డిబ్బెన్‌కి పట్టినగతే పడుతుం”దని బెదిరించారుట.

“మిస్టర్ డిబ్బెన్, సంఘం వారికి దుష్ట శక్తులు ప్రయోగించే విధానాలు తెలుసా ?” అని అడిగాడు.

నేను నా జీవిత చరిత్ర చెప్పాను. తర్వాత, అతనికి సంఘం నుంచి తప్పుకునేందుకు తోడ్పడతానని హామీ ఇచ్చాను.

జూన్ 24వ తేదీన అతనికి ‘మంత్రోపదేశం’ జరుగుతుందిట. బ్రిస్టల్‌లో ఒక హోటల్‌లో అతని కోసం ఎదురు చూసే కొందరు సంఘ సభ్యులని కలుసుకోమని చెప్పారుట. . .

ఇద్దరం బ్రిస్టల్‌కి వెళ్ళాము. నా కారులో హోటల్ ముందే కూర్చుని నిరీక్షణ ప్రారంభించాము. కొంతసేపు తర్వాత ఒక పెద్ద, నల్లని కారు వచ్చింది. దాని వెనుక అయిదు కార్లు వేరే వచ్చాయి. వాటిలో వచ్చిన వ్యక్తులందరూ చక్కటి దుస్తులు ధరించి ఉన్నారు.

“వెళ్ళి పరిచయం చేసుకో !” అన్నాను నా మిత్రుడితో.

మొదటికారు వైపు నడిచి వెడుతూ ఉండగా దాని డ్రయివరు బయటికి దూకి అతన్ని పట్టుకున్నాడు. బలవంతంగా కారులోపలికి తోయ్యబోయాడు. నేనూ నా కారు వదిలి అక్కడికి పరిగెత్తుకుని వెళ్ళాను. “సైతాన్ పుత్రులు నశించాలి !” అని తిట్టాను.

తక్కిన కార్లలో వారు దిగి నా మీదికి వచ్చారు. వారిలో ఒకడు ఒక కర్రతో నా వీపుమీద కొట్టాడు. నేను ఎదురు తిరిగాను కాని చివరికి లొంగిపోవలసి వచ్చింది. నన్ను బాగా చితకకొట్టి వారందరూ వెళ్ళిపోయారు.

అంత బాధలోనూ ఒక విషయం నాకు హాయిని కల్పించింది. సైతాన్ సంఘం అంటే నాకు భయం పోయింది !

జూన్ 24వ తేదీన నా ఆస్ట్రేలియన్ మిత్రుడు చిట్టడవిలోకి వెళ్ళాడు. మొదట తను సంఘంలో చేరిన చోటు పరీక్షించాడు. అక్కడ సైతాన్ పూజలు జరిగిన చిహ్నాలు కనిపించలేదు.

మేము ఎక్కడ బయటపెడతామో అని భయపడి పూజలు మానుకుని ఉంటారని భావించాను.

సైతాన్ శక్తి నన్ను పూరికే వదిలిందా, అని మీరు ప్రశ్నించవచ్చు. కాని సైతాన్ శక్తి మానవుల మీదనే ఆధారపడి ఉంటుందని నేను అనుకుంటాను. వారే జంకకపోతే ఆ శక్తి నిరపాయకరం అవుతుంది.

అదీకాక నేను నా భయాన్ని జయించాను. భగవంతుని ప్రార్థించి నిబ్బరం అలవరుచుకున్నాను.

ప్రస్తుతం నేనూ, నా రెండవ భార్యా, హాయిగా బ్రతుకుతున్నాము.

నిజంగా నాకు పునర్జన్మ లభించింది. కాని ఈ బ్రిటిష్ ద్వీపంలో సైతాన్ పూజ పూర్తిగా నశించి పోలేదు. ఇంకా ఏవోవో దురాచారాల వార్తలు వినిపిస్తూనే ఉంటాయి. . .

ఇదంతా ఎందుకు వ్రాశానంటే— పొరబాటునయినా ఎవరూ సైతాన్ సంఘంలో చేరకుండా ఉండాలని ఇదే నా హెచ్చరిక.

(అయిపోయింది) ★

టియారా ఆగమనం



టియారా వస్తోంది ప్రజలందర్నీ వివశుల్నీ. చకితులనూ చేసేటందుకు. టియారా జె. కె. హెలన్ కర్టిస్ వారిచే తయారు చేయబడిన లెనోలిన్ కలసిన, ఒక కొత్త టాల్కం పౌడరు. ఇది మెత్తనైనదీ, మృదువైనదీ, ఇది స్త్రీలకు తగిన పౌడరు. టియారా యొక్క సౌమ్యపరిమళము మిమ్మి రోజంతా సువాసనగా వుంచుతుంది. ఎల్లప్పుడూ టియారా వాడండి. ఇది లేక పోతే స్నానం అసంపూర్ణం—సంధ్యా సమయం వెల వెల బోయినట్టు కనబడుతుంది.



భారతదేశంలో డిస్ట్రిబ్యూటర్లు: స్పెన్సర్ అండ్ కం, లి., 153 మౌంట్ రోడ్, మద్రాస్-2 ■ స్పెన్సర్స్ బిల్డింగ్, ఫోర్జెట్ స్ట్రీట్ బొంబాయి-26 ■ 70 డైమండ్ హార్బర్ రోడ్, కిడ్డర్ పూర్, కలకత్తా-23 ■ 19ఎ, అలిపూర్ రోడ్, ఢిల్లీ-6.

ఇవాళ సముద్రం ప్రశాంతంగా ఉంది. కెరటాలు సాధారణ ప్రమాణంలో విరుగుతున్నాయి. అవి చేసే శబ్దం ఒక లయానుబద్ధంగా ఉంది. ఇవాళ సముద్రం నవ్వుతోంది. భీమునిపట్నం సముద్ర తీరమంతా జాలరుల కుటుంబాలతో నిండి ఉంది. చీపురుబారుల్లా, తీరాన ఈ కొసనించి ఆ కొసవరకూ ఉన్నారు స్త్రీలు, పిల్లలు, ముసలాళ్ళూ. చాలామంది పెద్ద వెదురు గంపలు పట్టుకు నిల్చున్నారు. అందరిదృష్టీ ఒకే వేపుంది. సముద్రం వేపు. దూరాన మచ్చల్లా అగుపించే పడవల వేపు. పడవలలో తన కొడుకో, తన భర్తో, తన అన్నో, తమ్ముడో ఎవరో ఒకరు ఆ తీరాన నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ఉన్నారు. చేపలు బేరంచేసి, కొనేందు కొచ్చినవాళ్ళు చాలామంది. పడవలు శరవేగంగా తీరాన్ని సమీపిస్తున్నాయి. 'ఈయేళ ఎర్ర సేపలు పడుంటాయే. సముద్రం రద్దీగానేదుగందా'', ఒక జవ్వనంటోంది—''సూడు సూడే! ఆ పడవ సెంద్రులుది గాదా?'' ఎవరి మాటా ఎవరికీ పొందడంలేదు. అంతా ఒక కోలాహలం. పడవలు దగ్గరవుతున్నకొద్దీ ఆత్రుతా, ఆందోళన, అందర్లోనూ. తనోడికి సేపలు దొరికినయ్యో లేదో? ఎల్లాంటి సేపలు పడ్డయో? పందెంలో గెల్చిన పడవలా ఒక పడవ దూసుకుంటూవచ్చి ఒడ్డుని కొట్టింది. ఒగరుస్తూ నలుగురు జాలర్లు, కండలు తిరిగిన ఒక యువకుడు, విజయం సాధించిన వాడిలా క్రిందికురికి, పడవ కొమ్ముని పట్టుకొని ఆపేడు. తక్కిన జాలర్లు కూడా దిగి, పడవని ఒడ్డుకి తోసేరు. ''ఓ లమ్మో! సెంద్రులులేనే!'' మూక మూకంతా పడవని చుట్టు ముట్టేరు. పడవలో వలనిండా పొడుగాటి తెల్లటి చేపలున్నాయి. బేరగాళ్ళు చుట్టు ముట్టేరు. ఆ చేపలన్నీ ఎంత కిస్తారో అడుగుతున్నారు. కాదని వాళ్ళు నలుగురూ తల లూపుతున్నారు. ''ఇరవైకి తక్కువైతే ఇయ్యను'' యువకు డంటున్నాడు. ''పన్నెండు సేసుకో''—''నాదొకటే మాట''—''సెంద్రులూ, నా బుట్ట నోపటో సేపెయ్యనా?'' ఒక జవ్వని చంద్రులు దగ్గరి కొచ్చింది. చంద్రులు, ఒకచేప ఆమె బుట్టలోకి గిరవాటు వేసేడు. కుక్కలు దారి చేసుకుంటూ పడవని సమీపించేయి. పైని కాకులు ఎగుర్తూ, వల దగ్గరికివస్తూ, ఎగిరిపోతున్నాయి. చేపలమీది ఆశవల్ల వాటికి మనుష్యులంటే భయంలేదు—''ఇరవై యేట్రా? పాతిక్కి తక్కువయితే ఇవ్వమోక.'' ''పోనీ పదిహేను. అంతకంటె ఎక్కువిస్తే నాకేం కిడుతది?'' ఇంతలో తక్కిన పడవలు ఒక్కటొక్కటే ఒడ్డుకి తగిలేయి. మూక ఆ పడవల దగ్గరికి పరుగు తీసేరు. ముందొచ్చిన పడవలకి మంచి బేరం. ఇంక ఆలశ్యంచేస్తే చెడుతుందని చంద్రులు ''సరే ఎత్తుకో'' అన్నాడు. గంపనిండా చేపలు నింపుకొని, గంప తల కెత్తుకొని వయ్యారంగా నడుస్తూ ఆ జవ్వని సాగిపోయింది. కోలాహలం మిన్నుముట్టింది—పడవలు ఒస్తూనే ఉన్నాయి. బేరాలు సాగుతున్నాయి. బేరం కుదరక అమ్ముడుపోని చేపల్ని కావిడివేసి ఇళ్ళకి మోసుక పోతున్నారు. పడవల్ని ఒడ్డుకి, ఇసుకమీదికి లాగి, వాటికి కట్టిన త్రాళ్ళు విప్పి, రెండు చెక్కల్నీ వేరుజేసి, గాలి బారనిస్తున్నారు—వలలు, ఆరెళ్ళకి ప్రేలాడదీసి ఇళ్ళకి మోసుక పోతున్నారు. కుక్కలు అరుస్తున్నాయి. పిల్లలు అరుస్తున్నారు. ఒకరి మాట ఒకరి పొందడంలేదు. స్త్రీలు, గొంతుల కీచు ఎక్కువచేసి, పంచమ స్థాయిలో ఏవేవో మాటాడేస్తున్నారు. కొన్నిచోట్ల కోట్లాడుకుంటున్నారు. క్రమేపీ అన్ని పడవలూ ఒడ్డు చేరుకున్నాయి. బేరాలయిపోయేయి. జాలర్లు ఒక్కరొక్కరూ ఇళ్ళకి పోయేరు, కుటుంబాలు వెంట రాగా. మరొక గంటలో సముద్ర తీరాన అలల సడి తప్ప వేరు శబ్దం లేదు.

మొదటి పడవ వచ్చిన దగ్గర్నించి సన్యాసి కాలుగాలిన పిల్లిలా ఇటూ అటూ తిరుగుతున్నాడు. ప్రతి పడవ దగ్గరికీ వెళ్ళేడు. ఎటువంటి చేపలు పడ్డాయో చూసేడు. అమ్మకంలో సాయపడ్డాడు. ''సముద్రం ఎట్టా ఉందిరా ఇయాళ?'' అని అడిగాడు. ''హేళియ్యడమేటి—సేపలు పడ్డమేటి—ఇయాళేళందరికీ అంతే''—''నాను రేపెడతాను. రేపూ ఇయాల్లాగే ఉండాలి'' కొందరికి పడవ లాగడంలో సాయం పట్టేడు. కొందరి చేతుల్లోంచి తెడ్లందుకొని వాటిని ఆదర పూర్వకంగా చూస్తూ ఒడ్డున చేర్చేడు. వలలు, కావిడి వెయ్యడంలో సాయపడ్డాడు. ఆఖరికి అందరూపోగా పోగా, ఇసుకలో కూలబడ్డాడొక్కడూ సముద్రం చూస్తూ—

సన్యాసి కిప్పుడు అరవై ఏళ్ళు. భార్యపోయి చాలా కాలమైంది. తన కూతురు, కూతుర్ని కని, చచ్చిపోయింది. అల్లుడు ఉత్తరదేశంపోయి ఏదో కార్ఖానాలో పని చేస్తున్నాడు. అల్లుడు మరో పెళ్ళి చేసుకున్నాడు—పిల్లలు, మనుమరాలు సత్యవతి తాత దగ్గరే ఉండిపోయింది. తండ్రి ముఖమెలా టిదో ఎప్పుడూ చూడలేదు. సత్యవతి కిప్పుడు పదమూడో ఏడు. ఉదయాన్నే లేచి సన్యాసివెంట సముద్రానికొచ్చేది. వల మోసుకొస్తూంటే, ఆ వల ఒక కొస తన చేత తీసుకొని నడిచేది.. పడవ రెండు చెక్కలూ కూడదీసి ఒకటిగా కట్టడం చూసేది. పడవని సముద్రంలోకి నలుగురూ నెట్టడం కెరటాలు పడవని వెనక్కి తోస్తూ ఉంటే వాళ్ళు ఆ ఊపుని తెడ్లతో ఆపుకుంటూ కెరటం మీద మీద పడవతో తేలి, కాస్త వెనక్కు నెట్టబడి, కెరటాల్ని దాటి ముందుకి పోతూ, మళ్ళీ నెట్టబడుతూ కెరటాలన్నీ దాటేవరకు చూపుమేర దూరం వరకూ చూసేది సత్యవతి. ప్రతి రోజా కొత్తగానే ఉండేది ఎన్నేళ్ళయి ఈ దిన చర్య చూసినా. మూడు గంటలయిన దగ్గర్నుండి తాత కోసం సముద్రతీరాన నిలబడేది. దూరాన చూస్తూ. ఏమీ కనిపించేది కాదు, సముద్రం తప్ప. కొంతసేపటికి చిన్న చుక్కల్లా అగుపించేవి పడవలు. దగ్గరయిన కొద్దీ పడవకొక ఆకారం. ఆనక మనుష్యులు కానొచ్చేవారు. అదే తాత పడవయ్యుంటుంది, అనుకొనేది ఏ పడవ ముందొచ్చినా. అదితాత పడవకాదు. ''నా తాతనిసూసినారా?'' అని ప్రతి జాలార్ని అడిగేది. ''అల్లదే ఒస్తుండాడు'' ''యాడ?'' ''అదే—అల్లదో—సూస్సేదా?'' తాత పడవ తీరానికి తగలగానే సత్యవతి చెంగున పడవలోకి గెంతి తాత మెడ పట్టుకు వ్రేలాడేది, ''తాతా!'' అంటూ. చేపల అమ్మకంలో తాతకి సాయపడేది.. ''ఇరవైకి తక్కువైతే ఇవ్వను'' అని మొరాయించేది. తరవాత అయేక, పడవ చెక్కలు విప్పేక వల, కావిడి వేసుకొని తాత వెళ్తూ ఉంటే సత్యవతి కూడా ఇంటికి వెళ్ళేది.

రెండు నెలల క్రిందట సన్యాసి జబ్బు పడ్డాడు. నెల రోజుల వరకూ కోలుకోలేదు. జబ్బు పడ్డ దగ్గర్నుంచి సన్యాసి పరిస్థితి మారి పోయింది. ఒంట్లోని శక్తి సన్నగిలింది. తనని పోషించేందుకు కొడుకా లేడు— కూతురేనాడో స్వర్గం చేరుకుంది. అల్లుడు తనవాడు కాదు. తను మనవరాల్ని పోషించాలి. కాని, ఈ రెండు నెలలలో, సత్యవతే తన్ను పోషిస్తున్నది. సత్యవతంటే అందరికీ ఇష్టం. మంచి హుషారయిన పిల్ల లేగదూడలా చెంగు చెంగున గంతులేస్తూ చిన్న నాటినుంచీ జాలరి వాడలోఎక్కడ చూసినా సత్యవతే కనిపించేది. అందరితో కలుపు కోలుగా చలాకీగా మాటాడేది. ఎవరికే పని కావల్సినా చేసి పెట్టేది. ఎవరిమీదా ఎప్పుడూ ఫిర్యాదు చేసేది కాదు. దురుసుగా మాటాడేది కాదు.

సన్యాసి సముద్రంకేసి ఆశగా చూసేడు.

తెడ్డట్టుకొని రెండ్నెల్లయిపోనాది. ఇప్పుడట్టు గుందామంటే తెడ్డు నేదు. ఆ మాయ జొరమొచ్చి నెల్రోజులు పక్క మీద తొంగోబెట్టేసినాది. డాక్టరు కర్చులికి, తిండికీ, పడవపోనాది. తెడ్లు పోనాయి. డాక్టరింక సువుద్రం మొగం సూడొద్దన్నాడు. అలుపోస్తే గుండాగిపోతుందన్నాడు. నాకేటి, గుండాగిపోడమేటి? ఈ డాట్టర్లంతా ఇట్టాగే అంటారు. డబ్బు నాగడానికి— ఏదో మందూ మాకూ పోసి నెల్రోజులు మంచంమీద తొంగోబెట్టేసినాడు— డబ్బంతా దొబ్బినాయాల, సవుద్రం ముఖం సూడకని సెప్తాండాడు! నాకేటి. ఇప్పుడు బాగానే ఉన్నాను. ఫయిల్మాన్లాగున్నాను.

సముద్రానికీ, సన్యాసికీ సమ్మంధం, జ్ఞానమొచ్చిన దగ్గర్నించి జ్ఞానమొచ్చినప్పట్నించి తండ్రి వెంట సముద్రం వరకూ వెళ్ళేవాడు. తండ్రికి సాయపడే వాడు— ''ఓరయ్యా! ఒలనన్నట్టు గోసిరా!'' ''నువ్వేం ఒట్టగుంటావేస్! గుంటనాకొండవి! కొసనట్టుగో—'' తండ్రి కసిరే వాడు. తెల్లవారు జామున హరికేన్ దీపం పట్టుకొనే వాడు. పడవన్నీ కదిలేవి. వాటిలో దీపాలు, మినుకు మినుకు మంటూ ఆ చీకట్లో దీపాలే కనిపించేవి. సముద్రపు హోరు దీపాల మిణుకు. చూస్తూ నిల్చొనే వాడు సన్యాసి. పదో ఏటికి సన్యాసి మంచి ఈతగాడయేడు. పన్నెండో ఏట మొదటి సారిగా తండ్రితో పడవెక్కి చేపలను పట్టడానికి వెళ్ళేడు. తండ్రి చెప్పేడు. ''ఓరి సన్యాసి— దీనికి మంచి ఒడుపుండాల— కెరటమొచ్చే సరికి నానెలా కాసుకొని పడవని బోర్లపడకుండా కాస్తున్నానో సూడు. నువ్వు కదలమోక, కెరటమిరుగుతోంది కాస్కో'' కెరటం ఉవ్వెత్తునపడవని మీది కెత్తింది.—పడవాతనూ బోర్లపడతావేమో నిపించింది సన్యాసికి. కళ్ళు మూసుకొనిపడవంచు పట్టుకున్నాడు గట్టిగా. కెరటం దాటిపోయింది. పడవ ముందుకు పోతోంది. మరో కెరటం పడవమీదకి లేచింది. మళ్ళీ ముందుకపోతోంది. సన్యాసి వెంటనే ఒడుపునపట్టేసేడు. ''నా కెరటమయిపోయిందిరా అయ్యా!'' ''నీ మొగం. పూరుకోకుంటనా కొండే!'' సన్యాసి ఆరోజు వల లాగడంలో చెయ్యి కలిపేడు. పెద్ద పెద్ద చేపలు


వెల్లువ
శ్రీహరి

వెల్లువ

పడ్డాయి. వెంటనే పడ్డాయి. "సన్యాసిగాడి పెయ్యి మా మంచి పెయ్యిరా" అన్నాడొకడు. "ఆ..... ఆడిమొకం" అనాటినించి ప్రతిరోజూ తండ్రితో పడవ ఎక్కేవాడు. చాలా చేపలు పెద్దవి బాగా దొరికేవి. సన్యాసికి ఇరవై ఏళ్ళొచ్చేసరికి తండ్రి పోయేడు. మరో ఏడాదికి సన్యాసి పెళ్లి చేసుకున్నాడు. ఈ సంబై ఏళ్ళూ సన్యాసి వల పడితే చాలు. వలనిండా చేపలే! సన్యాసిని చేపలు ప్రేమించేయి. వాడికోసం ఆహుతవడం వాటి కిష్టం. సన్యాసి ఈ జీవితంలో ప్రేమించినవి రెండే రెండు. ఒకటి సముద్రం. రెండూ చేపలు. అతడు వేటినీ మరింతగా ప్రేమించలేదు. తన భార్య నెప్పుడూ తను ప్రేమించలేదు. కూతురిమీద, అపేక్ష ఉండేది. ఇప్పుడు సత్యవతంటే ఆదరం, దయ. అంతకు మించి ఆత్మీయత ఏమీలేదు. కాని సత్యవతికి తాతే లోకం. తాతే సర్వస్వం. ఈ గట్టు వదిలి సముద్రంలోకి పడవలో తను పోయేక, సన్యాసికి అప్పటిక్కాని తన స్వంత ఇంట్లో ఉన్నట్టుండేది కాదు. సముద్రమే తన ప్రియురాలు. చేపలే తన స్నేహితులు. తన ప్రియురాలి చెలికత్తెలు ఒడ్డు చేరుకొన్నాక, సన్యాసికి తన మగతనం పోగొట్టుకొనేటట్టు ఉండేది. చేపల అమ్మకంలో ఎక్కువ లాభంకోసం ఆశపడేవాడుకాదు. అందుకే అందరూ సన్యాసి పడవకోసం చూసేవారు. చేపలు పట్టటం ఒక వ్యసనం సన్యాసికి. సముద్రంలోకి పోలేక పోని నాడు, చేపలు పట్టలేనినాడు మరింక బ్రతుకక్కర్లేదని సన్యాసి నమ్మకం.

నావింకాగనేను—రేపు సముద్రంలో వేట్లే య్యకపోతే నా పేరు సన్యాసిగాదు—దొట్టి రుకొదు దెమ్మదేవుడొచ్చి చెప్పినా నే వింకయునను. నాకే టయిం దిప్పుడు. దుక్క చెక్కవాగున్నాను. సముద్రం మధ్యకొక్కతూరెళ్ళి చేపలట్టుగొచ్చేసరికి నేనుమల్లా పయిలా పస్తుసులోని సన్యాసినయిపోనా? నావింకాగ నేను. ఈ రెండు నెలలూ ఎలాగున్నానో దేవుడి కెరుక. కల్లో సముద్రం అగుపడ్డది పాలాసార్లు. పెద్ద పెద్ద చేపలు వలలో పడ్డాయి. నిన్న రాత్రి మాంచి ఉస్సింత్రమైన కలొచ్చింది. సముద్రంలో కెళ్ళినాను. అంతా చీకటి చీకటిగాఉంది. పినుకులు పడుతుండాయి. ఎన్నిసార్లు వలేసినా చేపలు పడ లేదు. సన్యాసి వలలో చేపలు పడక పోడమేంది? నాగొప్ప సిరాకేసింది. చేపలమీద మా బలే కోప మొచ్చింది. నాపేరే సన్యాసయితే, నామీదే మీకు దీవేస్తే, ఈ సముద్రమే నా నేస్తమయితే మీరందరూ ఈ వల్లో పడాల అన్నాను. చిన్న బంగారం రంగుచేప కళ్ళు భైర్లు కమ్మేనట్టు కొట్టుకొచ్చింది. అంతా బంగారమే—ఆ చేప నన్ను చూసి నవ్వింది. నన్ను యెంట రమ్మని సైగ చేసింది. నాను పడవ దించి గెంతిచేపెంట ఈదుకుంటూ పోనాను. చేప వెనక్కూ చూస్తూ, నవ్వుతూ పోతుండాది. నానూ నవ్వుతూ చేపెంట పోతుండాను. ఎటు పోతుండానో యాదన్లేదు. అప్పుడే గుంట గుడి సేటి సత్యవతొచ్చి కేక లేస్తూ లేపేసినాది. అకలే నిజమయితే రేపు మాంచి చేపలుండాలి—బంగారం పంట పండాల—నా కొచ్చిన కలలెప్పుడూ అబద్ధం కాలేదు.

బాగా చీకటి పడింది. సన్యాసి ఇసుకలో బోర్లా పడుకున్నాడు. ముఖం ఇసుకలో దూర్చుకొని ఆ మెత్తదనం అనుభవిస్తున్నాడు. ఎక్కడా జన సంచారం లేదు— గాలి జోరు ఎక్కువైయింది. చంద్రుడుదయించి బాగా పైకొచ్చే— చం ద్రుని చుట్టూ పెద్ద గుడికట్టింది. దూరాన అక్కడక్కడ మబ్బులు కనిపిస్తున్నాయి. సత్యవ. గొంతు వినిపిస్తోంది. "తాతా ? యాడుండావు? "తాతా ! ఓ తాతా ఓ యాడుండావురా ?" క్రమేపీ దగ్గరయింది. సత్యవతి దగ్గరి కొచ్చి తాత మీద పడి— "ఇక్కడ తొంగున్నావేంరా ? ఇంటో పక్కేసినాను. బువ్వతిని తొంగో—" "ఒసే గుంటా ! రేపు నాను సముద్రం మీది కెడతానే—" మనవరాలి జుత్తు పట్టుకొని, ముఖం దగ్గరకు లాగి బుగ్గలు ముద్దు పెట్టుకొని అన్నాడు సన్యాసి ఆనందంతో. "డాకటు రొద్దన్నాడె. నిన్నిం కెల్లొద్దన్నాడే—" "ఆ— వల్లకో— ఆడికేం తెల్సే నా సంగతి— ఈడు సన్నాసే యొంత్రి మొగవా— నోపాలి సముద్రంలో తిరిగొచ్చేనరికి సన్యాసి కింక పట్టి పగ్గాలుండవనుకో—" "రేపు మునురేస్తాది మాడు— గాలెట్టగేస్తోందో— సెంద్రుడి సుట్టు వక్రమేసింది." సన్యాసి లేచేడు. ఇద్దరూ బాలరి ఇళ్ల వేపు నడుస్తున్నారు. "మునురు కాదు— పెళయు మొచ్చినా రేపు నే నెడతాను. నన్ను తుపాను అడ్డగాదటే పిల్లా— ఎన్ని తుపాన్లు సూసేను గాదు—" సత్యవతి మాటాడలేదు— తాత చెయ్యి పట్టుకొని నడిచింది. ఇద్దరూ పేట కొచ్చేరు— కొబ్బరిచెట్లు చిరివిగా ఉన్నాయి. పాటిమధ్య పూరిళ్ళు. ఎండు చేపల వాసన ఘాటుగా తగులోంది— "రేపు పెందలకాడ నేనే— అలవాటు తప్పిందా— నిద్రపట్టిందంటె తెల్సరికి మధ్యాన్న మయిపొద్ది."

ఒక పాక ముందాగి— "పైడయ్యా" అని కేక పేశాడు సన్యాసి— "ఓరి పైడయ్యా !" "యేం సన్నాసీ ?" అంటూ ఒక మధ్య వయస్కుడు బయట కొచ్చేడు. నువ్వు లేపెళ్లడం వేదన్నాడు గంగడు." "నాను లేపెళ్లను— సిట్టి వలసలో రేపు నముంది— 'నీ తెడ్డు నా కియ్యి— రేపు నే నెడతాను'" పైడయ్య సన్యాసిని ఎగా దిగా చూసేడు. "డాట్టరు బాబు నిన్ను మరి సముద్రం మొగం సూడొద్దన్నాడే— ఆడి మాటినుకో సన్నాసీ—" సన్యాసి విరాగ్గా అన్నాడు— "పూరుకో యెహే— ఆడికేటి తెల్సు ? పైడయ్యా ఈ సన్నాసి సంగతి నీకు తెల్దా ? ఈడికి సముద్రమే అడ్డ సెప్పదు— డాట్టరు సెప్తాడా ?" పైడయ్య సనుగుతూ, "నీ ఖర్మం" అని గుడిసెపక్కకి వెళ్ళి, పడవ తెడ్డు తెచ్చి సన్యాసికిచ్చేడు— "ఈ గాలి పోటం జూస్తే రేపు గాలి వానొచ్చేటట్టుంది", పైడయ్య అనకుండా ఉండలేక పోయేడు.

అడ్డు చెప్తున్నకొద్దీ సన్యాసి పట్టుదల, హొరు షం ఎక్కువయేయి.

ఈళ్ళందరికీ ఏ గు లు ట్టు గుం ది. నాను బాగుపడ్డం ఈళ్లకిష్టంలేదు నాగుంది. నాను సంతోషం గుండడం ఈళ్లకేడుపు నాగుంది. ఇ దు ా త ప్ర తి దా ని కీ అ డ్డు తగుల్తుండాది— ఇప్పటిదాకా గాలి బాగుంది. ఇప్పుడు గాలి మారిపోనాది. నాకు మాత్రం తెల్దా, ఇది పెద్ద తుపాను కింద మారుతుద్దని. ఈళ్ళు నాకు పచ్చిందా ? [illegible] గాలి ఉపుని కొడతాది. ఏణక తెగిపోయినట్టు ఉప్పొద్ది, పెందలకాడ పినుకులట్టుగుంటయి. అల్లు కొడతది. అయితే నాకేటి ? ఈ సన్యాసికి ఒక అడ్డా ! పెళయు మొచ్చినా, నాను పడవ మీద కూకుంటే అది లేచే ఉంటది. లేపే ఎవడేన పడవ తీస్తాడో నేడా ? యేడో నా పడవ ట్టుకెల్తాడా. నా నొస్త్రా అంటే కాదంటానికేడికున్నాయి దమ్ములు .

ఇద్దరూ పాక చేరుకున్నారు. సన్యాసి, తెడ్డు ట్టట గోడకి చేరవేసి పాకలోకి వెళ్లేడు. సత్యవతి వెంటా వచ్చింది. బుడ్డి దీపం వెలుగుతోంది. ఎర్ర కిరసనవడం వల్ల, వత్తి కొడికట్టింది. ఒక మూలని తాటాకుల చాప— దాని మీదొక చింకి బొంత. వారికల్లా న ఒక తలగడ. సత్యవతి, సన్యాసికి ఎల్యూమినియమ్ గిన్నె నిండా గంజితో కల్సిన అన్నం పెట్టింది. చేప కాల్చి ఆకులో ఉంచింది. ఉప్పు మిరపకాయ. ఇద్దరూ ఎదురెదురుగా కూచొని ఆ గిన్నెలోంచి అన్నం తిన్నారు. సత్యవతి గిన్నెలు కడిగి మూలని పెట్టింది. "ఒలే గుంటా ! నా నింక తొంగుంటాను. ఆరిపోయిన దీపంలో సమురోసి, ఒత్తి సరిజేసి ఉంచు—" పక్క మీద సాగోరుతూ అన్నాడు. చూరువేపు చూస్తూ ఆపులించి, రెండు చిటికలు వేసి "గంగమ్మ తల్లీ" అని కళ్ళు మూసు కున్నాడు సన్యాసి. మరో పది నిముషాల్లో గురక పెడుతూ నిద్రపోయేడు. సత్యవతి హరికేన్ దీపం తీసి చిమ్నీ తుడిచింది. వత్తిని కిందికీ మీదికీ తిప్పి సరిజేసింది. సమురు పోసి, వెలిగించింది. సరిగా వెలిగాక దాన్నార్పింది. బుడ్డి దీపాన్ని కూడా ఆర్పి తాత పక్కలో పడుకుంది. తాతమీద చెయ్యివేసి—

గాలి ఉధృతం ఎక్కువయింది. ఆ వేగంతో తలుపు సందులగుండా వీస్తూ సైరన్‌లా శబ్దం చేస్తోంది. అర్ధరాత్రి, సత్యవతికి చలివేసింది. తాతని కౌగలించుక పడుకుంది. రాత్రల్లా కుక్కలు మొరుగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఒక స్త్రీ రోదన. నిశ్శబ్దం. సత్యవతికి నిద్రపట్టలేదు. ఏదో భయం భయంగా ఉంది. ఎవరో తలుపు తడుతున్న శబ్దం, టక్ టక్. . టక్ టక్— టక్ టక్— టక్ టక్— విని వినిపించని అడుగులసడి— భయంతో తాతని మరింత గట్టిగా పట్టుకుంది సత్యవతి. ఒక కుక్క, గొంతెత్తి, స్త్రీ రోదిస్తున్నట్టు అరి చింది కొంతసేపు— నిశ్శబ్దం— ఎవరో తాత వెనక ఉన్నట్టనిపించింది సత్యవతికి— ఆ వీడ మనిషి నల్లటి పొడుగాటి జుత్తు తాతని కప్పుతున్నట్టని పించింది. తాత దగ్గరిగా ఎవరివో ఉశ్వాస నిశ్వా సాలు. . మినుగురు పురుగు మిణుక్కున మెరిసింది. సత్యవతి భయంతో కళ్లు మూసుకొని, తాతని కౌగి లించుకొంది. "ఓరి తాతా ! నన్నొది లెల్లమాక !" అని గట్టిగా అరిచింది.

సన్యాసికి తెలివచ్చింది. లేచి కూచొని— "యేట యిందే తల్లి ! ఏటలా వణికి పోతన్నావు— దీపం ముట్టించు— పీడకలొచ్చుంటాది" "యానాడో గదిలో కొచ్చినట్టయినాది. . ." "పూరుకో యొంత్రి మొగవా. . కలొచ్చి జడుసుగుంటివి."

దీపం వెలిగించేడు సన్యాసి. కోడి కూసింది. "పెందలయింది, సవాలెట్టు. . ఇంక లేలుపు కెళ్లాల."

సత్యవతి లేచి రాత్రి వండిన అన్నం గిన్నెలో పెట్టి, తరవాణిపోసి ఉప్పువేసి పెట్టింది. పళ్ళు తోముకుంటూ బయటకు వెళ్లేడు సన్యాసి. చిన్న జల్లు పడుతోంది. ఆకాశమంతా మేఘావృ తిండింది. "పోన్— దీనికేట్లె. . . మరో గంట కల్లా తెల్లారిపోద్ది." సన్యాసి ముఖం కడుక్కొని, లోపికొచ్చి అన్నం తిన్నాడు— "ఆ దీపం ముట్టించి ఉంచు— నువ్వు రాపోకు— తొంగో" "అబ్బ— నే తొంగోను. నీ యెంట రేవుకాడ కొస్తాను—" "వర్షమే గుంటా జోర మొస్తాది—" "వర్షం నాకేం సెయ్యదు— నాను రాకుండా నువ్వు రేవు కెళ్లినావా యొప్పుడన్న."



"ఏమిటోయ్! మీ ఇంట్లో పేరంటమా ?..."

"అబ్బే!...పేరంటం ఏమీలేదు...రేపు శనివారం కదూ ! మా ఆవిడ ఉపవాసం వుంటుంది!"

సత్యవతి, చేయి పట్టుకుంది— ఇద్దరూ [illegible] కొచ్చారు. సన్యాసి, బిడ్డను భుజాన వేసుకున్నాడు. అలుపు తీరవేసింది సత్యవతి. ఇద్దరూ సముద్ర తీరంవెంపు నడిచేరు. చిన్న జల్లు కొడుతోంది. గాలి వేగానికి సత్యవతి తట్టుకోలేకపోయింది. ఆమె ఒంటికి చుట్టి పెట్టుకున్న చీర విడిపోతోంది. ఒకచేతితో చీరను సర్దుకుంటూ నడుస్తోందామె. పేటలో ఒక్క జాలరి లేవలేదు. అంతా నిశ్శబ్దం.

వెల్లువ

“యీడో వో తల మాసినోడు రాడా ?” సణిగేడు సన్యాసి. కుక్క 'భౌ'మని అరిచింది. సన్యాసిని గుర్తుపట్టడంతో తోకాడించుగుంటూ పోయింది. కోడి మరోసారి కూసింది. “బద్దకం బర్సిపోవాది ....కొడుకులికి—చిన్న దండిగా పేపల్దారికేయుమో” అన్నాడు సన్యాసి. సత్యవతికి తెల్సు ఇప్పుడు తను ప్రతిదానికీ అనవల్సింది అవునని. ఏదన్నా అడ్డుచెప్తే దుశ్శకునం కింద లెక్క కడతాడు తాత.

గాలి హోరు, సముద్రపుటలలు విరుగుతూ చేసే శబ్దం కలిసి విన్నుముడుతున్నాయి. సముద్రం మంచి పోటులో ఉంది. అలలు ముందుకొచ్చి విరుగుతున్నాయి. తాటి ప్రమాణంగా లేచినడు

43 వ పేజీ చూడండి

విదేశాలలో విదుషీమణులు:

సోవియట్ రష్యాలో స్త్రీలు!

జె. వరలక్ష్మి

సోవియట్‌రష్యా ప్రపంచంలో దాదాపు 6వ వంతు భూభాగాన్ని ఆక్రమించి వున్నది. ఇంతటి సువిశాల ప్రాంతంలో 220మిలియన్ల జనాభా వున్నారు, ఇందులో సగానికిపైగా స్త్రీలు. వీరు ఒకప్పుడు అజ్ఞానంలో వున్నారు. చాలా శతాబ్దాల పాటు చదువూ సంధ్యా ఏమీలేక బాధలు పడ్డారు. మిగతా అన్నిదేశాలలో మాదిరిగానే పేదరికంతో అలమటించారు.

కాని రష్యాలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటు కావడంతో అక్కడి జీవిత విధానమే తారుమారయింది. పురుషులతోపాటు స్త్రీలకుకూడా సమాన హక్కులు లభించాయి. ప్రతివారూ కష్టించి పనిచేయాల్సి వచ్చింది. అందుచేతనే స్త్రీలు తప్పనిసరిగా అన్నిసామాజిక కార్యకలాపాలలో పాల్గొనటం సంభవించింది. దేశాభ్యున్నతికి, సంపదను అభివృద్ధి చేయడానికి పురుషులకు అండదండగా నిర్విరామ కృషి సాగించాల్సి వచ్చింది. చేసిన పనికి పురుషులతోపాటు సమాన జీతం లభించడంతో వేనకువేలమంది ఎంతో ఉత్సాహంతో మహిళలు పాల్గొన్నారు. అంతేకాక విద్యావిజ్ఞానాలను పెంపొందించు కోవడానికి, తమ ప్రజ్ఞా ప్రాభవాలను పెంపొందించు కోవడానికి స్త్రీలకు అపూర్వమైన అవకాశాలు లభించాయి. విప్లవానికిపూర్వం, ఇంటనీ, పిల్లలను చూసుకోవడమే స్త్రీలకు కర్తవ్యం అని భావించిన స్త్రీలు, విప్లవానంతరం, ప్రభుత్వ కార్యకలాపాలలో పాల్గొనటం, రాజకీయాలలో ప్రముఖపాత్ర నిర్వహించటంకూడా తమవిధులుగా గుర్తించారు. అలాంటి నూతన పరిస్థితులలో కల్పింప బడినవి.

స్త్రీలు ఉద్యోగం

రష్యాలో ఏ ఒక్కరూ ఇతరులమీద ఆధారపడి జీవించరు. పని చేయగలిగిన ప్రతివారూ ఆడామగా తేడాలేకుండా పనిచేస్తారు. ఉద్యోగాలలోవున్న స్త్రీల సంఖ్యచూస్తే చాలా ఆశ్చర్యంగా వుంటుంది. 47 మిలియన్లమంది దేశ సౌభాగ్యాన్ని పెంపొందింపజేయడానికై కృషిచేస్తున్నారు. 300,000పైగా ఫిజీషియన్లు, 1,400,000 టీచర్లు,150,000 మంది వర్కర్లు వున్నారు; దేశంలోని ఫిజీషియన్లలో నూటికి 75 మంది మహిళలు. టీచర్లలో 70 శాతం స్త్రీలు. ఇంజనీర్లలో మూడవ వంతు స్త్రీలు. వీరు పురుషులతో సమానంగా అన్నిపనులూ చేస్తారు. జీతంకూడా సమానంగా లభిస్తుంది. అయితే యీ విధమైన అభ్యున్నతి ఒక్కరోజులో రాలేదు.

విప్లవానంతరం,కొన్ని సంవత్సరాలవరకూ అందరూ ఎంతో శరీర శ్రమకు తట్టుకోవాల్సి వచ్చింది. ఆ తరువాతకూడా వారిజీవితాలలో కష్టదశ పోలేదు. విప్లవం అయిపోయినవెంటనే యుద్ధం వచ్చింది. యుద్ధానంతరం మళ్ళీదేశాన్ని పునర్నిర్మించాల్సి వచ్చింది. ఇన్ని ఒడుదుడుకులకు తట్టుకొని దేశసౌభాగ్యాన్ని పెంపొందింప చేశారంటే ఆ దేశపు ప్రజ ఎంతగా శ్రమించారో అర్థంచేసుకోవచ్చు.

ఇంతచేసినా యిప్పటికీ వారికొన్ని కష్టసుఖాలు లేకపోలేదు. కాని ఎప్పటికప్పుడు సాధక బాధకాలు సరిదిద్దుకుంటూ రావడంవల్ల మహిళలే వారియిబ్బందులను తీర్చుకోవడానికి పరిష్కార మార్గాలు వెతకడం వల్ల పరిస్థితులు మెరుగైనవి. అలాఅని స్త్రీలను అన్ని పనులకూ నియోగించడంలేదు. ఈమధ్యనే స్త్రీలను, భూగర్భంలోను, గనులలోను, చేపలను పట్టే చోట్లలోను నియోగించకూడదని చట్టాలు ప్యాసుచేయబడినవి. పరిశ్రమలలో యంత్రాలవాడకం ఎక్కువయింది కాబట్టి, వర్కర్లు యిదివరకంతగా కష్టపడాల్సిన పనిలేదు. అలాగే పొలాల్లోకూడా వెనకటి మాదిరి రెక్కలు ముక్కలయ్యేలాగా పనిచేయ నవసరంలేదు. నేలను దున్నటం, విత్తులు చల్లటం, పంట పండిన తర్వాత కోతలుకోయడం కూడ యంత్రాల సాయంతోనే చేస్తున్నారు. కష్టమైన శరీరశ్రమ అంతగా ఉండదు. యంత్రాలను నడపగలిగిన సామర్థ్యం ఉంటే చాలు. పని సులువుగా జరిగిపోతుంది.

అయితే ఒక ప్రధాన విషయంలోమాత్రం సోషలిస్టు వ్యవస్థ స్త్రీలపాలిటి కల్పతరువు అయింది. స్త్రీలకు 'బానిసత్వం' 'దాస్యం' అనేవి లేకుండా పోయినవి. జారు పాలనలో అంటే ఫ్యూడల్ వ్యవస్థలో స్త్రీలు పశువులకంటే హీనంగా చూడబడేవారు. వారికి వ్యక్తిత్వమనేదే లేదు. పరిస్థితి బానిసలకంటే హీనంగా ఉండేది. అజ్ఞానంతో, పేదరికంతో బతుకే బరువై ఎలాగో రోజులు గడుపుకు రావలసివచ్చేది. బండెడు చాకిరీచేసినా కడుపునిండా తిండే ఉండేది కాదు. ఇంక భావ దాస్యంమాట సరేసరి ! చెప్పనే అక్కర్లేదు. కాని అలాంటి నికృష్ట పరిస్థితులు విప్లవం రావటంతో మారిపోయినవి.

నిర్బంధ విద్య:

దేశంలోని అన్ని స్కూళ్ళలోనూ— హైయర్ స్కూళ్ళగాని, టెక్నికల్ స్కూళ్ళగాని వ్వండి ఉచితంగా విద్య నేర్పబడుతుంది. కొన్ని కొన్ని స్కూళ్ళ విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇచ్చి ప్రోత్సహిస్తారు ! ఈ మధ్యనే లెక్కవేస్తే 50 మిలియన్లమంది ఏదో ఒకరకమైన స్కూల్లో చదువుతున్నట్లు తేలింది. అంటే జనాభాలో ప్రతి నాలుగవ మనిషి ఏదో ఒక రకమైన విద్య నభ్యసిస్తున్నారన్నమాట. ఈ నిర్బంధ విద్య 8 సంవత్సరాలనుంచి 11 సంవత్సరాల వరకూ ప్రతివారికీ ఉంటుంది. చిన్నతనంలో చదుకునే అవకాశాలు లేకపోతే ఉద్యోగం చేస్తూ ప్రత్యేకమైన ట్రైయినింగ్ పొందటానికిగాని, ఏదైన ఒక డిగ్రీ సంపాదించడానికిగాని అవకాశం ఉంటుంది.

విప్లవానికిపూర్వం నాలుగింట మూడు వంతుల జనాభా నిరక్షరాస్యులు. కొన్ని కొన్ని జిల్లాల్లో జనాభా అంతా చదువురానివారే ! అందుచేత విప్లవానంతరం నిర్బంధ విద్య ప్రవేశపెట్టబడింది. వారివారి మాతృ భాషలలో 17 సంవత్సరాల వయస్సు వచ్చేవరకూ బాలబాలికలకు అందరికీ ఉచిత విద్య నేర్పించ బడుతుంది. ఎన్ని అవాంతరాలు, యుద్ధాలు సంభవించినా ఈ పద్ధతి మారలేదు. అందుచేతనే ఈనాడు నూటికి నూరుమంది అక్షరాస్యులే ! అంటే స్త్రీలంతాకూడా అక్షరాస్యులేనన్నమాట! ఇది ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేని విశేషం. హైస్కూలు చదువు పూర్తి అయిన పిదప కాలేజీలకు వెళ్ళి! చదువుకోడానికి సర్వ సౌకర్యాలు ఉన్నవి. ఆ తరువాత ఫ్యాక్టరీలలోనూ, ఆఫీసులలోను పనిచేస్తూ, ఇంకా చదువుకునే ఏర్పాట్లు ఉన్నవి. పరిశోధన చేయాలనే ఆసక్తి కలవారికీ, కావలసిన పరికరాలు, ప్రయోగ శాలలుకూడా అందుబాటులో ఉంటవి.

అక్కడి సదుపాయాలు

అన్ని ఫ్యాక్టరీల్లు ఆఫీసులూ వివాహితులైన స్త్రీలకు ప్రసూతి సమయంలో 4 మాసాల సెలవు మంజూరు చేస్తాయి. జీత నష్టం ఏమీ ఉండదు. ప్రసూతి సౌకర్యాలుకూడా వారే ఏర్పాటుచేస్తారు. అసంఖ్యాకంగా ప్రసూతి వైద్య శాలలు ఉన్నవి. దేశం మొత్తంమీద, ఇలాంటి వైద్యశాలల్లో 215,000 పడకలు ఉన్నవంటే శ్లాఘించదగిన విషయం. అచ్చట మొత్తం, 300,000 మంది డాక్టర్లు, నర్సులు పనిచేస్తున్నారు. ఒక్క సంవత్సర కాలంలోనే 4 మిలియన్లకు

వనితాలోకం

పైగా స్త్రీలు ప్రసూతి సౌకర్యాలు పొందినట్లు రికార్డులు చూపుతున్నాయి. 1913వ సం. లో పశ్చిమ యూరప్ అంత వైశాల్యంగల జక్‌స్థాన్‌లో 29 పడకలు మాత్రమే ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య 11,200 అంటే ఎంత అభివృద్ధి సాధించారో గమనించవచ్చు.పనిచేస్తున్న స్త్రీలయితే ప్రసూతికోసం కానీ ఖర్చుపెట్ట నవసరంలేదు. ఫ్యాక్టరీలు, ఆఫీసులు, వారి 'సోషల్ ఇన్సూరెన్సు ఫండ్సు' నించి చెల్లించే ఏర్పాటు ఉన్నది. ఇద్దరు బిడ్డలున్న తల్లికి మూడవ బిడ్డ పుట్టగానే 'గ్రాంటు' లభిస్తుంది.ఇది ఒకే మొత్తంగా ఇస్తారు. కాని ముగ్గురు బిడ్డలున్న తల్లికి 4వ బిడ్డ పుడితే నెలసరి గ్రాంటు ప్రభుత్వం ఇస్తుంది. నలుగురు బిడ్డలున్న తల్లికి పిల్లల చదువుకు అయే ఖర్చులో 5 వంతు మాత్రమే చెల్లిస్తే చాలు ! మిగతా నాలుగు వంతులు ప్రభుత్వమే భరిస్తుంది. 7 గురు, 8 మంది పిల్లలున్న తల్లులకు పిల్లల పోషణభారం ఉండదు. వారి పోషణా, చదువు, ఆరోగ్యం, మొదలైన వాటికయ్యే ఖర్చు యావత్తూ ప్రభుత్వమే ఇస్తుంది. అలాంటి వారు దేశంలో 3 మిలియన్లకు పైగా ఉన్నట్లు ఇటీవల లంచనావేశారు.

1,288,000 మంది చిన్నపిల్లలు 'క్రెష్'లో చదువుకుంటున్నారు. 47,000 పైగా కిండర్ గార్టెన్ స్కూళ్లు ఉన్నవి. దేశంలోని ప్రతి ఫ్యాక్టరీ ఆఫీసుకు సంబంధించి ఒక కిండర్ గార్టెన్ స్కూలు ఉంది. తల్లులు పనికిపోయే ముందు తమ బిడ్డలను ఈ స్కూళ్లలో దింపి వెళ్తారు.

సాధారణంగా పిల్లలను తల్లులో, అమ్మమ్మలో పెంచుతారు. వీరి ఆరోగ్యం అప్పుడప్పుడు రక్షి చేయడం కోసం 'కన్సల్టేషన్ సెంటర్సు', ఉన్నవి. ఇలాంటివి దేశంలో 16,400 దాకా ఉన్నవి. ఇక్కడ డాక్టర్లు ఉచితంగా సలహాలనిస్తారు. పట్టణాలలోనూ, పల్లెలలోనూ పిల్లల ఆహారం అమ్మే వంటశాలలు ఉన్నవి. ఇక్కడ పిల్లలకు కావలసిన పాలు, కూరలు, పండ్ల రసాలు, విటమినులు మొదలైనవి చాలా చవకగా అమ్ముతారు. ఈ ఆహార పదార్థాలలో ఏమాత్రం లోపం రాకుండా డాక్టర్లు ఎప్పటికప్పుడు పరీక్ష చేస్తూ ఉంటారు.

తల్లి పిల్లను పెంచలేకగాని, మంచి శిక్షణ లభిస్తుందనే ఉద్దేశ్యంతోగాని చేర్పించాలనుకుంటే హాస్టలు వసతిగల బోర్డింగ్ స్కూళ్ళు ఉన్నవి. 5,500,000 మంది పిల్లల దాకా ఇలాంటి స్కూళ్లలో ఉన్నట్లు తెలుస్తుంది.

పనిచేసే స్త్రీలకు ప్రత్యేకమైన ఆహారం, మంచి దుస్తులు, పాదరక్షలు కూడా లభిస్తవి. వర్కర్లు, ఇంజనీర్లు, టెక్నిషియన్లు అనే తేడా లేకుండా ఈ సౌకర్యాలు ఉంటవి.

విశ్రాంతి విరామం :

ప్రతి వర్కరుకీ ప్రతి సంవత్సరం, 12 నించి 24 రోజులుదాకా విరామం కోసం సెలవులు ఉంటాయి. ఈ సెలవురోజులు సంతోషంగా గడిపేందుకు వీలైన విశ్రాంతి గృహాలు శానిటోరియమ్‌లు ఉన్నవి. అక్కడవారు లైబ్రరీలో కూర్చుని చదువుకోవచ్చు లేదా ఆటలమీద ఆసక్తి ఉన్నవారైతే ఆడుకోవచ్చు. టెలివిజన్ చూడవచ్చు. చేపలు పట్టవచ్చు. సినిమాలు, ఆర్టు స్కూళ్ళు, డాన్సుక్లబ్‌లు, మ్యూజియమ్‌లు ఏవైనా చూడవచ్చు. అయితే అక్కడ ఉండటానికి కావలసిన ఖర్చులో చాలాకొద్ది భాగమే వర్కరు చెల్లించవలసి ఉంటుంది. ఈ ఖర్చులో నూటికి 70 వంతులుపైగా ప్రభుత్వంగాని, ట్రేడ్ యూనియన్‌గాని భరిస్తవి. అందమైన స్థలాలు చూడటానికి అప్పుడప్పుడు సామూహికంగా ఎక్స్‌కర్షన్‌లు, పిక్‌నిక్‌లు ఏర్పాటుచేస్తారు. ఆదివారం వస్తే చాలు రైల్వేస్టేషన్‌లలోగాని, నదీ తీరాలుగాని చూడాలి. అన్ని వయస్సులవారూ, అతి సంతోషంతో గుంపులు వేస్తూ ఆయా స్థలాలు చూడటానికి వెళ్తారు. బస్సులు, రివర్‌బోట్లు, మొదలైనవి ఫ్యాక్టరీలే ఏర్పాటుచేస్తవి. ఫ్యాక్టరీ ఇన్సూరెన్సు ఫండు నించి నడిపే టూరిస్టు క్యాంపులకు కూడా కొందరు వెళ్తుంటారు. ఇలాంటి క్యాంపులు క్రిమియాలోనూ, కాకేషస్‌లోనూ, యూరల్ పర్వతాల సమీపంలోనూ, సెంట్రల్ ఆసియాలోనూ ఉన్నవి.

రాజకీయరంగంలో ;

చాలా మంది తల్లులు బిడ్డలను చూసుకుంటూనే, తమ ఉద్యోగాలను చేస్తుంటారు. రాజకీయరంగంలో అతి శ్రద్ధతో పాల్గొంటూ ఉంటారు. తమకు రష్యా జాతి ఎడ గల భక్తి ప్రపత్తులను కర్తవ్యాలను పొరపాటునయినా మరిచిపోరు. అయితే అందుకు బలమైన కారణాలుకూడా లేకపోలేదు. యుద్ధరంగంలో పురుషులంతా పోరాడుతుంటే, దేశసంపద, ఆర్థిక పరిస్థితి క్షీణించిపోకుండా స్త్రీలు కాపాడారు. కాళ్లు విరిగీ, చేతులు విరిగీ వికలాంగులై భర్తలు ఇళ్లకు చేరితే, అలాంటి కుటుంబాలను స్త్రీలు పోషించాల్సి వచ్చింది. అహర్నిశలూ కష్టపడి పనిచేయడానికి ఆ దేశపు స్త్రీలు అలవాటుపడిపోయారు.

అన్నిటికీమించి పేదరికం అనేది ఎరుగని సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనే ఆకాంక్ష సోవియెట్ రష్యాలోని స్త్రీలను ఉత్తేజపరచింది. "సుప్రీం సోవియెట్" అనబడే సోవియెట్ పార్లమెంటులో 390 మంది స్త్రీలు ఉన్నరు. నూటికి 41మందిడిప్యూటీలుగా కేంద్ర యూనియన్‌లోనూ, మిగతా రాష్ట్రాల్లోనూ ఉన్నారు. ట్రేడ్ యూనియన్లలోనూ, తదితర సంస్థలలోనూ ముఖ్యమైన పదవులలో అనేకమంది స్త్రీలు ఉన్నారు.

పబ్లిక్ సంస్థలకుగల అధికారాలు ఈ మధ్యకాలంలో పెరిగినవి. అందుచేత గృహిణులకు సైతం 'యాక్టివిటీ' పెరిగింది. ఉత్పత్తిమీద అజమాయిషీ, విద్యా సాంస్కృతిక కలాపాల పని, పబ్లిక్ ఆర్డరు కాపాడటం, మొదలైన కొన్ని బాధ్యతలు స్వచ్ఛంద సంస్థలకు ఒప్పగించబడినవి. ఇదొక గొప్ప విశేషం! ఈ సంస్థలలో ఎక్కువమంది స్త్రీలే ఉన్నారు. కాబట్టి పైన చెప్పిన కార్యకలాపాలన్నీ స్త్రీలపరంగానే జరుగుతున్నవి.

యుద్ధభీతి వ్యాపించి ఉన్న ఈ రోజుల్లో రష్యాలోని స్త్రీలు శాంతికోసం పాటుపడుతున్నారు. తమకు పుట్టిన బిడ్డలను ప్రేమతో సాకడం, రోగులకు ఆదరతో పరిచర్యలు చేయడం ఎలాంటిదో రానున్న తరాలవారిని గుర్తుంచుకొని, ఈనాటి జాతి నశించిపోకుండా కాపాడటంకూడా అలాంటిదేనని స్త్రీలు రష్యాలో గుర్తించారు. సోవియెట్ రష్యా శాంతికోసం చేస్తున్న ప్రతిపాదన వెనుక కోటానుకోట్లమంది స్త్రీలు ఉన్నారనేది మరచిపోలేని సత్యం! వారి పట్టుదలా, ప్రయత్నమే ప్రభుత్వ ప్రతిపాదనలలో ప్రతిబింబిస్తున్నది. ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ స్త్రీల సంస్థలతో "కాంట్రాక్టు" పెట్టుకుని, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ఉంటవి.

స్త్రీలే సభ్యులుగాగల పబ్లిక్ కమిషన్లు ఉన్నవి. మిగతా దేశాల స్త్రీ సంస్థలతో రష్యాలోని సంస్థలకు సన్నిహిత సంబంధం ఉన్నది. స్థానిక స్వపరిపాలన ముందు ముందు అమలుజరిగితే స్త్రీలే రాజ్యం చేస్తారు కూడా !! ★



"హీరోయిన్ మొహంలో అసలు 'కళ' లేదేమోయ్?"
"ఏందుకుంటుంది? ప్రభుత్వం వాళ్ళు ఆవిడ 'పల్లెతనం' లాక్కున్నారుగా!"




ముచ్చటగా కనపడండి

మీరు బొంబే డైయింగ్ బట్టలను కొంటే బట్టయొక్క సున్నితమైన నేతను, సొగసైన డిజైనును మరియు ఆకర్షణీయమైన రంగులను అందరూ మెచ్చుకొని మిమ్మల్ని అభినందిస్తారు। బొంబే డైయింగ్ వారి వివిధ రకముల అందమైన బట్టలలో మీకు నచ్చిన బట్ట నిశ్చయముగా దొరకుతుంది. వాటిని తొడుగుకొంటే మీకు హాయిగా ఉంటుంది, చూచేవారికి ముచ్చట అవుతుంది.

బొంబే డైయింగ్

హృదయకుసుమాలు



హరికిషన్

జరిగిన కథ

డాక్టర్ సీత, తన స్నేహితురాలయిన డాక్టర్ రాధకు తమ కుటుంబ గాథను చెప్తూవుంటుంది... ఎన్నెన్నో అవమానాలకూ, నానా అగచాట్లకూ గురి అయిన అక్కయ్య జీవితం విషాదాంతమవుతుంది. ఆ ఇంట మిగిలిన పసివాడు బాబుకు ఆదరణ, బావకు మనశ్శాంతి కావాలి. కాలేజీలో చదువుతున్న సీతను, బావ రామారావునే వివాహం చేసుకోమని ఆమె తల్లిదండ్రులు అడుగుతారు.

15

జ్యోతితో కృష్ణవేణి ఏం చెప్పిందో? సొంతంగానే ఏ విషయమూ తెల్సుకోకుండా బాధపడే వాళ్ళ మీద అభాండాలు వేస్తుంది. కార్పణ్యం తన మనస్సునే దహించి వేస్తుంది. క్రోధం అనేది నలుగురిలోనూ నవ్వులపాలు చేస్తుంది. ఈ నాలు గంటల్లోనూ కృష్ణవేణి నా మీద ఏ అస్త్రాన్ని ప్రయోగించిందో? అప్పుడు నాకు తెలీలేదు.

ఆనాడెప్పటి ఎప్పట్లాగా ఉత్సాహంతో తయారై కొత్త మామగారు వచ్చి ఉన్నట్లు రామ్మా మీ పెదన గారి పెళ్ళలు జ్యోతి మా కాలేజీలోనే చదువుతోంది. నాకు స్నేహితురాలు, వాళ్ళిద్దరూ కూడా మా ఇంటి దగ్గరనే అని రాను.

రెండు రోజులు పోయాక కాలేజీలో మా ఆడపిల్లల గదిలో కూర్చుని ఏదో నవల చదువుకుంటున్నాను. ఆ నవల చదువుతుంటే అక్కయ్య జీవితం కళ్ళకు కట్టినట్టు కనిపించింది. పుస్తకంలో ఏ పేజీ చదివినా అక్కయ్య జీవితానికి వర్తిస్తుంది. ప్రతి పుటలోనూ అక్కయ్య రూపమే కనిపించసాగింది. నా కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్యి. అప్రయత్నంగా "అక్కయ్యా" అంటూ ఆ నవలలో నా ముఖం దాచుకుని వెక్కివెక్కి ఏడ్చాను. అట్లా ఎంతసేపు కూర్చున్నానో నాకే తెలీదు. కొంతసేపటికి తెలివి తెచ్చుకుని కాలేజీలో ఏడవటమేమిటి? ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారనే ధ్యాసతో కళ్ళు తుడ్చుకుంటూ నవల మూసి కళ్ళు తెరిచాను. కాలేజీలో ఉన్న అంతమంది నా ఎదురుగా నుంచుని వింతగా చూస్తున్నారు.

"ఏమిటి సీతా, మీ అక్కయ్య గుర్తుకొచ్చిందా లేక కలగన్నావా" అంటూ ఎగతాళిగా కొందరూ, సానుభూతిగా కొందరూ ప్రశ్నలు వేశారు. నేను నవ్వు తెచ్చుకుని ఏదో సమాధానం చెప్పాను. అంత మందిలోనూ జ్యోతిగాని, విజయకుమారి గాని లేరు.

ఆ రోజు సాయంత్రమే ప్రమీల నా ఇంటికి వచ్చింది. ప్రమీలను చూడంగానే ఏదో వార్త తెస్తుందనే అనుకున్నాను. ప్రమీల నవ్వుతూ కూర్చుంది.

"ఏం ప్రమీలా దారి తప్పి వచ్చినట్టున్నావే. మా కోట వీధి వాళ్ళ ఇంటికి రావటానికి మనస్కరించిందా?" అన్నాను.

"కాలేజీలో చదువు వీధివాళ్ళకయినా గొప్ప వాళ్ళ కయినా ఒక రీతిగానే చెప్తారు. అది గాక పోయినా నేను ప్రమీలను గాని జ్యోతిని కాను."

"ప్రమీలకే ఆ మాత్రం అభిమానం ఉన్నందుకు చాలా సంతోషం."

"కాలేజీలో ఆ నవల చదువుతూ అట్లా అయిపోయావేం."

"అక్కయ్య గుర్తుకొచ్చింది."

"దుఃఖం ఎట్లా వచ్చినా, ఏడవటానికి చోటా సమయమూ సమయమూ ఉండాలిట."

"ఎవరన్నారు."

"జ్యోతి"

"అందరి ఉద్దేశ్యాలూ ఒక తీరుగా ఉంటయ్యా అందర్నీ మనం మెప్పించగలమా ? ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి."

"ఎవరి అభిప్రాయాలు వాళ్ళవయినా కొందరి అభిప్రాయాలు మనమూ తెల్సుకోవాలి."

"అంటే"

"నా మీద కోపం చేతగాని, కార్పణ్యం చేతగాని అడగటంలేదు. నేను విన్న సంగతులు నిజమా, అభాండాలా అనే విషయం తెల్సుకుందామని అడుగుతున్నాను."

"ఏమిటా విన్న విషయాలు."

"మీ బావగారంటే నీకు చాలా ఇష్టంటగా."

"అక్కయ్య భర్త బావగా నాకాయన ఇష్టమే. అక్క భర్తతో మాట్లాడ కూడదా, విరోధ భావంతో ఉండాలా, ఏది ఉత్తమం ?"

"బాంధవ్య రీత్యా బావగా, అక్కగారి భర్తగా గౌరవించవచ్చు. కాని ప్రేమించటం తప్పుకదూ."

"అనలు ప్రేమంటే"

"నాకు అమ్మా, నాన్నల మీద ప్రేమ తెల్సు. బావగార్ని మీద ప్రేమ నాకు తెలీదు. కారణం నాకు అక్కయ్యలు లేరు గనుక."

"నీకు తెలీక పోయినా వీరు వూహించుకున్న ప్రేమ కాదు ప్రమీలా. అక్కయ్య భర్తగా, బావగా మాత్రమే గౌరవించాను. కాకపోతే చను వుగా మాట్లాడేదాన్ని. ఏదయినా పచ్చకామెర్ల వాళ్లకి లోకమంతా పచ్చగానే కనబడుతుంది. అయినా. కృష్ణవేణి నా మీద అభాండాలు వేసిం దంటే నేను అట్టే బాధ పడను ప్రమీలా. ఆవిడ ప్రవర్తన, మనస్తత్వం నాకు తెల్సు" అన్నాను.

ప్రమీల ఆశ్చర్యంగా నా వైపు చూసింది. ఆ చూపులో జ్యోతి మీద ఈర్ష్య భావం వ్యక్త మైంది.

"అయితే జ్యోతి సామాన్యురాలు కాదే"

"సర్కసినాస్పెక్టరుగారమ్మాయివి. ఆ మాత్రం తెల్సుకోపోతే ఎట్లా ప్రమీలా. నన్ను గురించి తను తెల్సుకున్న విషయాలేవో జ్యోతినే అడుగు. విని నేనూ సంతోషిస్తాను."

పేలవంగా నవ్వింది ప్రమీల. కాస్సేపు కాలేజీ విషయాలు మాట్లాడుకున్నాం. తరువాత ప్రమీల వెళ్ళి పోయింది.

ప్రమీల వెళ్ళాక ఆలోచిస్తూ అట్లాగే కూర్చున్నాను. నన్ను గురించి కృష్ణవేణి ఏమని చెపుతుంది ? కల్పించి చెప్పటానికి ఒక హద్దేముంది? అక్కయ్య కోసం వాళ్లింట్లో ఉంటే నేను ఏం తప్పు చేశానని కృష్ణవేణి నా మీద కల్పించి చెపు తుంది ? కల్పిత కథలకి దారీ తెన్నూ ఉండవుకద! కానీమని వూరుకున్నాను.

రాత్రి భోజనాల దగ్గర అమ్మ బావ ప్రస్తావన తెచ్చింది.

"సుభద్రకి ఉత్తరం రాశావుటే. పసివాడు ఎట్లా ఉన్నాడో ఏమో." అన్నది.

"ఎట్లా ఉంటే మనకేమే అమ్మా. అక్కయ్య పోయాక మనకా ఇంటితో ఏం పని. కన్నకొడుకు మంచి చెడ్డలు ఆయనే చూసుకుంటాడు." అన్నాను.

ఈ మాటలు అన్నానేగాని ఎందుకన్నానా అని పెంచింది. చాలా బాధ పడ్డాను. అక్కయ్య కళ్లల్లో మెదిలింది. బావ దిగులుగా చిక్కి పోయినట్లు కనిపించారు. ప్రమీల చెప్పిన మాటలు చెవుల్లో మారు మ్రోగాయి. రమాదేవి నవ్వుతూ నాముందే బావ ప్రక్కన నిల్చున్నట్లు కనిపించింది. బాబు గుక్కపెట్టి ఏడుస్తూ ఉయ్యాల్లో ఉన్నాడు. కంచంలో పెట్టిన అన్నం కోళ్లు కెలికినట్లు కెలుకు తున్నానేగాని ముద్ద ఎత్తలేదు. కళ్లనీళ్లు జారి కంచంలో పడ్డయ్యి. పొంగి పొర్లుకొచ్చే దుఃఖంతో ముక్కులు ఎగ బీలుస్తూ కంచంలోనే చెయ్యి కడుక్కుని వెళ్లిపోయాను. దిండులో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాను. అమ్మా నాన్నా ఇద్దరూ వచ్చారు.

"అదేమిటే సీతా అన్నం తినకుండా ఈ ఏడు పేమిటి. ఎవరేమన్నారు నిన్ను. ఉత్తరం రాయలేదే మన్నాను గాని ఇంకేమీ అనలేదు కదా." అన్నది అమ్మ నన్ను లేవదీసి కూచోపెట్టి.

"అక్కయ్య గుర్తుకొచ్చిందామ్మా" అన్నారు నాన్న.

ఏమీ మాట్లాడలేక పోయాను. అమ్మ ఎన్నో విధాలుగా బ్రతిమాలింది. నాన్న కారణ మేమిటో చెప్పమన్నారు. ఏం చెప్పేది.

అమ్మకు విసుగొచ్చింది.

"కడుపులో చిచ్చు పెట్టి అది ఆ రీతిగా దాని రోజులు వెళ్లబుచ్చుకు పోయింది. ఈ రీతిగా నువ్వు మమ్మల్ని కాల్చుకు తిను. నాకు చావు రాకుండా ఉంది." విసుక్కుంటూ వెళ్లింది అమ్మ. నాన్న నా మంచం మీద కూర్చునిన్నారు.

"సీతా. ఏమిటమ్మా. ఏం జరిగింది. నీకన్న మాకు ఇంకెవరున్నారమ్మా. అమ్మ పుట్టెడు దిగు లుతో, విచారంతో రోజులు గడుపుతుంది. సంగ తేమిటో నాతో చెప్పమ్మా." అన్నారు నాన్న.

"నాన్నా"

"ఏం తల్లీ"

"ఆడ పిల్లలు మేక పిల్లలు నాన్నా. పులిని చూసి ఝడుసుకోవాల్సి వస్తుంది. తోటి మేక పిల్లలు కుమ్ములాటకు వస్తే తప్పుకు తిరగాల్సి వస్తుంది."

"ఎవరయినా ఏమన్నా అన్నారా తల్లీ" అన్నారు నాన్న.

"ఎవ్వరూ ఏమీ అనలేదు నాన్నా. అక్కయ్య జీవితం ఒక్కసారి కళ్లకు కట్టినట్లు కనిపించి మనస్సు చెదిరి బాధ పడ్డాను నాన్నా. మరేం లేదు నాన్నా. మరేం లేదు. మీరు భోజనం చెయ్యండి. నాకు అక్కర్లేదు."

"అట్లా కంచంలో అన్నంలో నీళ్లు కుమ్మరించి వచ్చేస్తే మా మనస్సు ఎంత బాధ పడుతుందో ఆలోచించు తల్లీ. ఆకలయినంత మాత్రమే తిను."

ప్రాధేయ పూర్వకంగా బ్రతిమాలారు నాన్న. లేచి వెళ్లి మజ్జిగన్నం తిన్నాను.

రాత్రంతా నిద్ర పట్టలేదు. ఏమిటో ఆలోచన. ఏమిటో దిగులు. కృష్ణవేణి. తల్చుకుంటేనే వళ్లు మండి పోతున్నది. ఏమని చెప్పింది జ్యోతికి. నాకూ బావకూ ...... తల్చుకుంటే వళ్లు దహించుకు పోతున్నది. జీవితంలో ఎట్లాంటి అపవాదాలూ, అపవాదులూ పడాల్సివస్తున్నది. బావతో మాట్లా డుతూ, అక్కయ్య గారింట్లో ఉన్నందుకేగా ఈ అపవాదు. ఛీ. ఎంత నీచమై పోయింది బ్రతుకు.

కృష్ణవేణి ద్వేషంతో నేనంటే కిట్టనివాళ్లకి ఏయేవో అక్కయ్యకు పోయింగా ఉంటున్నానని పొరుతో చెప్పి ఉంటుంది. జ్యోతి ఇదంతా ఇంకా నాలుగు కల్పించి కాలేజిలో తన స్నేహితు లందరికీ చెప్పి ఉంటుంది. అంతా నన్ను గురించి హేళనగా మాట్లా డుతూ నవ్వుకుంటారు. నా ప్రవర్తన మంచిది కాదనుకుంటారు. రమాదేవిని అనుకున్నట్లుగానే నన్నూ అనుకుంది కృష్ణవేణి.

రాత్రి తెల్లవార్లూ నాకళ్లు మెరుపులైనయ్యి. మర్నాడు లేవలేక పోయాను. వళ్లు అవిర్లు లేలు తోంది. పొట్ట చూసుకుంటే పేలిపోతున్నది. జ్వరం తగిలింది.

ఏడు గంటలు దాటినా లేవకపోయేసరికి అమ్మ గదిలోకొచ్చింది. నన్ను చూస్తూనే "అదేమిటే కళ్ళూ, మొహం అట్లా వాచినయ్యి." అంటూ నా నుదురు మీద చెయ్యేసి చూసింది.

"అదేమిటే వళ్లు మసిలి పోతున్నది. జ్వరం తగిలింది." అంటూ నాన్నని పిల్చింది. నాన్న వచ్చారు. ధర్మామీటరుతో చూస్తే జ్వరం మూట మూడు డిగ్రీలున్నది.

అమ్మ నెత్తి నోరూ బాదుకుంది. నాన్న ఖంగారు పడ్డారు. నా కళ్లు మూతలు పడ్డయ్యి. లేవలేక పోయాను. మెల్లిగా రెక్క పట్టుకుని అమ్మ సాయంతో దొడ్లోకి వెళ్లి ముఖం కడుక్కున్నాను. మెల్లిగా తీసుకొచ్చి పక్క మీద పడుకో పెట్టింది అమ్మ. ఇంక ఇంటి పని మానేసి, నా పక్కలోనే కూర్చుంది. అక్కయ్యనూ, నన్నూ చిన్నప్పటినుంచీ ఎట్లా పెంచి పెద్ద చేసిందీ మామురిద్దు ముచ్చట్లు ఎట్లా తీర్చిందీ, రోగాలు వచ్చినప్పుడు నిద్రాహారాలు మాని మాతో ఎంత అవస్థలు పడ్డదీ అన్నీ ఏకరువు పెట్ట సాగింది. అక్కయ్యనట తల్చుకుని ఒకటే ఏడుపు.

నాన్న వెళ్లి డాక్టర్ని తీసుకొచ్చారు. ఆయన చూసి "ఏం భయం లేదండి. మామూలు జ్వరమేను. కొంచెం నీరసంగా ఉంది. అంతే. మందిస్తాను. అన్నప్రతికి రండి. రెండు రోజుల్లో తగ్గి పోతుంది" అన్నాడు.

"దెబ్బ తిని ఉంటం నుంచి మాకూ కాళ్ళూ చేతులూ ఆడలేదండి. రాత్రి వరకూ బాగానే ఉంది. తెల్లవారి చూసేసరికి నాట ముడుంది." అన్నారు నాన్న.

ఇటీవల ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. జ్వరం అయిదేళ్ల క్రితం కామాలు వచ్చింది. పది లంకణాలు చేశాను. మళ్లా ఇదే జ్వరం రావటం.

నాలుగు రోజులుంది జ్వరం. అమ్మ ఎప్పుడూ నా పక్కలోనే కూర్చునేది. వంట చేసే గంటసేపూ మినహా రాత్రింబగళ్లు నాసేవతోనే సరిపోయేది. తల్లి ప్రేమ అటువంటిది. అందులోనూ అక్కయ్య చావుతో మరీ దిగులు పడి పోయింది అమ్మ.

అయిదో రోజున కాస్త చారన్నం తిన్నాను. పథ్యం తిన్నాక నిద్ర పోతానేమోనని నా గదిలోనే కూర్చుంది అమ్మ. అమ్మను చూస్తుంటే జాలి, ఇంత కష్టపెడుతున్నానని బాధా మనస్సులో కలత పెట్టింది. అమ్మకు అక్కయ్య ధోరణే ఎప్పుడూ. కడుపుకోత అటువంటిది. కాపురం చేసే చెట్టంత కూతురు పోతే ఏ తల్లికి విచారం ఉండదు? ఆ మను

43 వ పేజీ చూడండి

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం



13-11-1964 శుక్రవారము మొదలు
19-11-1964 గురువారము వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. వృత్తి వ్యాపారాల్లో చాలా శ్రమ మీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. వ్యాపారంలో రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసిన పరిస్థితి యేర్పడవచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితిలో మార్పులు రావు. స్థిరాస్థి వ్యవహారాలు మాత్రం ఇదివరకటి కంటె బాగా ఉంటాయి. వారం మధ్యలో స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. సాంఘిక వ్యవహారాల్లో వ్యయమూ బాధ్యతా కూడా పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కొద్ది చికాకులు రావచ్చును. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి,
మృగ 1, 2 పా.)

ఆర్థిక వ్యవహారాలు గత వారంలో కంటే కొంచెం బాగా ఉన్నా ఆరోగ్య విషయం అంత సంతృప్తికరంగా ఉండక పోవచ్చును. అనారోగ్య కారణంగా వారాంతంలో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆదాయం మామూలుగానే ఉన్నా, యేదో ఒక విధంగా డబ్బు యెప్పుడూ చేతిలో ఉండడం వలన ఇబ్బంది లేకుండా అన్ని వ్యవహారాలూ వెరవేర గలవు. సాహసముతో కూడిన వ్యవహారాలు అంతగా రాణించడానికి అవకాశం లేదు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు కలగవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకు తగిన ఫలితం ఉండదు. శుభ మూలంగా ధన వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— వారాంతంలో ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. బంధువుల్లో గౌరవం లభిస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు,
1, 2, 3 పా.)

ఈవారం ఆరంభంలో సామాన్యంగా ఉన్నా రాను రాను అన్ని వ్యవహారాలూ అనుకూలంగా మారుతాయి. వృత్తి వ్యాపారాలు మీరు ఊహించిన దాని కంటే ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ వ్యవహారాల విషయంలో నిర్ణయం చేయవలసిన అధికారులు మీ యెడల సుముఖంగా ఉన్నా మధ్యవారి జోక్యం వలన కొన్ని ఆటంకాలు కలిగే సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల కంటే మీ స్వంత వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం సదుపాయాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని కుటుంబంలో పెద్దలకు అనారోగ్యం చేయవచ్చును. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును.

మీ	మే	వృ	మి
	గు		రా
చం శ	వారఫలం		
	మహేష్		కు
కే	బు	ర	శు

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈవారం ఆర్థికంగా, సామాన్యంగా ఉంటుందిగాని సాటివారిలో గౌరవం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాల్లో కొన్ని అనుకూల పరిణామాలు కలగ వచ్చును. కాని వాటివల్ల మీకు అంతగా ప్రయోజనం ఉండదు. ఇబ్బందులలో ఉన్న స్నేహితులకు సహాయ పడడం వలన మీరే కొన్ని చికాకులకు గురికావలసి వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందక పోవచ్చును. వృత్తిలో మాతన పరిచయాలు లభిస్తాయి. ఉద్యోగంలో వారారంభంలో ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడవచ్చును గాని మీకు నష్టం ఏమీ కలగదు. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు సరికి రావు. రాజకీయాల్లో లాభకరమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాల్లో కార్య భారం పెరగడంవలన తీరిక లభించదు. బంధువులతో మాట పట్టింపులు రావచ్చును.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం మొత్తం మీద వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగా ఉన్నా సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికొనడం మంచిది కాదు. ఇతరులను నొప్పించడానికి మీరు వెనుకంజ వేయడం వలన వ్యాపారంలో మీరు సాధించవలసినంత అభివృద్ధిని సాధించలేక పోవచ్చును. భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో క్రమంగా అనుకూలత ఉంటుంది. వృత్తిలో ఆదాయం మామూలుగానే ఉన్నా వ్యయం మాత్రం పెరగవచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది. మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వారాంతంలో చేయడం మంచిది. వారం మధ్యలో స్వల్ప అనారోగ్యం చేస్తుంది. ప్రేమ వ్యవహారాలు చాలా బాగా ఉంటాయి.

స్త్రీలకు— సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రము ఖ్యాతి పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి.

> **ఈవారం ధరలు**
>
> అపరాల ధరలు వారాంతంలో కొంచెం తగ్గుతాయి. వెనుపుధర సుందరంగా ఉంటుంది. మాసెధర మొదట తగ్గి తరువాత పెరుగుతుంది. బట్టల ధరలు కొంచెం పెరగవచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఇంట్లోకి ఇత్తడివూ, బయటకు బంగారూ పూసవలె ఈ వారం మీ పరిస్థితి ఉండవచ్చును. పదిమందీ మీ మాటకు సరేనా అంటారు కాని దానివల్ల మీకు కలిగే ప్రయోజనం యేమీ ఉండదు. మీరు కొన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకోవడం వలన లాభం రావలసిన వ్యవహారాల్లో శ్రద్ధ వహించలేని స్థితి యేర్పడుతుంది. వృత్తిలో గత వారంలో నిలచి పోయిన కార్యక్రమాలను ఈ వారంలో పూర్తి చేయగలరు. ఉద్యోగంలో అవస్థ మీది, అనుభవం పరోకరిది కాకుండా చూడవలసిన అవసరం చాలా ఉంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు యేర్పడినా వాటివల్ల యే కార్యక్రమమూ ఆగిపోదు. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. ఎవరితోను మాట పట్టింపులు పనికి రావు. సంతానానికి సౌఖ్యం లభిస్తుంది.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా.)

వృత్తి వ్యాపారాల్లో శరవేగంతో జరిగే పరిణామాల వలన మీ కార్యక్రమాలు తలక్రిందులు అవుతూ ఉన్నా మీరు చూస్తూ ఊరుకోవడం తప్ప యేమీ చేయలేని పరిస్థితి యేర్పడుతుంది. కాని జరిగినది కూడా మీకు అంతగా వ్యతిరేకమైనది కాకపోవడం వలన ఫరవాలేదనే భావం కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు గతవారం కంటే బాగా ఉన్నా రావలసిన డబ్బును నమ్మి భారీ వ్యవహారాలకు పూనుకోవడం మంచిది కాదు. ఉద్యోగంలో ఆదాయం మామూలుగానే ఉన్నా అధికారుల ప్రశంసలను మాత్రం పొందగలరు. ఆరోగ్యం వారాంతం నుంచి బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో మీకు వ్యతిరేకంగా జరిగే కుట్రలను సకాలంలో ఛేదించగలరు.

స్త్రీలకు— ఆరోగ్యం ప్రస్తుతం బాగాఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇంతవరకు చేస్తున్న

ఆలోచనలకు ఈ వారం కార్యరూపం ధరించడానికి అవకాశం ఉంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు ఊహించిన దానికంటే అదనంగా వ్యయం చేయవలసిన పరిస్థితి యేర్పడడం వలన ఆర్థికంగా తొట్రుపాటు కలగవచ్చును. వృత్తిలో మీకంటే తక్కువవారి సహకారం వలన అభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో పోటీవారితో మాటపట్టింపులు రావచ్చును. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఉత్సాహకరమైన పరిణామాలు కలగవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి.

స్త్రీలకు— శుభ కార్యాల విషయంలో విజయాన్ని సాధిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం ప్రారంభంలో బాగానే ఉన్నా వారాంతానికి వృత్తి వ్యాపారాల్లో కొన్ని చికాకులు యేర్పడగల సూచనలు ఉన్నాయి. మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో కూడా ఇప్పుడు విపరీత పరిణామాలు కలగడం వలన మానసికాందోళనను పొందగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి విడిచి పెట్టడం మంచిది. వృత్తిలో మార్పుల కోసం ప్రయత్నం చేయడం మంచిది కాదు. ఉద్యోగంలో మీ పరిస్థితి సాధారణంగా ఉంటుంది. మీ మంచితనాన్ని ఆసరాగా తీసికొని కొంత మంది వ్యక్తులు అక్రమ ప్రయోజనాన్ని పొందడానికి ప్రయత్నం చేస్తారు. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో యేర్పడిన చికాకులు క్రమంగా తొలగి పోతాయి.

మకరం :

(ఉషా 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో అన్ని వ్యవహారాలూ గత వారంలోకంటే బాగా ఉంటాయి. వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధించగలరు. అధికారుల వలన జరగవలసిన పనులు సులువుగా నెరవేరడం వలన మీరు మొదట ఊహించిన దానికంటే వ్యాపారంలో కార్యభారం తగ్గుతుంది. వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. ఉద్యోగంలో మీ శక్తి సామర్థ్యాలను అధికారుల దృష్టికి తేవడానికి తగిన అవకాశం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలత ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో యేర్పడిన చికాకులు తొలగిపోవడం వలన వారాంతంలో కొంత డబ్బు అందగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉన్నా కొంచెం బలహీనత చేయవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో మార్పులు రావచ్చును.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో క్షణం కూడా తీరిక లభించని పరిస్థితి యేర్పడవచ్చును. ఆదాయం కొంత పెరిగినా, మీరు పొందిన శ్రమతో పోల్చినప్పుడు అంత సంతృప్తికరంగా కనిపించదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగానే ఉంటాయి. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాలవల్ల ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది గాని, మీకు వ్యతిరేకంగా గూడుపుఠాణీలు జరిగే ప్రమాదం ఉంది. కోర్టు వ్యవహారాలు చాలవరకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం గతవారంలో కంటే బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. ప్రేమ వ్యవహారాల్లో చికాకులు రావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు అంత బాగా ఉండవు. పోటీవారితో మాట పట్టింపులు రావచ్చును.

మీనం :

(పూ. భాద్ర. 4 పా., ఉ. భా. రేవతి.)

ఈ వారం గతవారం కంటే బాగా ఉన్నా, యే వ్యవహారంలోను తొందరపాటు తగదు. ఆదాయం పెరగక పోయినా రావలసిన డబ్బు సమయానికి అందడం వలన అన్ని వ్యవహారాలూ ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. వ్యాపారంలో మీరు తాత్కాలికావేశాలకు లొంగి పోవడం వలన చేజిక్కిన అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. వృత్తిలో పోటీవారితో పోటీ కొంతవరకు తగ్గవచ్చును. ఉద్యోగంలో మీరు నిష్కారణంగా నిందలకు గురికాగల సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు విజయవంతం కావచ్చును. ప్రేమ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. నూతన విషయాలను గ్రహించడం ద్వారా మీ విజ్ఞానాన్ని పెంపొందించుకొంటారు. ★

జన్మదినఫలం

నవంబరు-13

గడచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో కేవలం అధికాదాయమే కాకుండా విజయాన్ని సాధించామనే సంతృప్తి కూడా లభిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో మాత్రం మీరు యెంత జాగ్రత్తగా ఉన్నా కోర్టు వరకూ వెళ్ళవలసిన పరిస్థితి యేర్పడగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో మీ ప్రయత్నం లేకుండానే కొన్ని అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అధికారులు మీ మంచితనాన్ని గుర్తించినా, మీరు పోటీవారి అసూయకు గురి కాగలరు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు అంత బాగా ఉండక పోవచ్చును. అప్పుడప్పుడు భేదాభిప్రాయాలు రాగలవు. వినోద యాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

నవంబరు-14

ఈ సంవత్సరం అంత బాగా ఉండక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో సామాన్య వ్యవహారాలకు కూడా యెంతో కృషి చేయవలసి వస్తుంది. మిమ్మల్ని మొదట పొగుడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించ వలసిన పరిస్థితి యేర్పడుతుంది. దీర్ఘ కాలానికి ఫలితాన్ని ఇచ్చే భారీ వ్యాపారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. మీ ఆలోచనలు మీ స్వంత వ్యాపారాల్లో కంటే ఇతరుల వ్యవహారాల్లో బాగా పని చేస్తూ ఉంటాయి. వృత్తి రీత్యా ప్రయోజనం లేని ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగంలో అప్పుడప్పుడు ఒడుదుడుకులు రావచ్చును. జీర్ణ సంబంధమైన అనారోగ్యం చేయగల సూచనలు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో శత్రువులు మిత్రులుగాను, మిత్రులు శత్రువులుగాను మారతారు గాని మొత్తం మీద విజయాన్ని సాధిస్తారు. విద్యార్థులు శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

నవంబరు-15


ఈ సంవత్సరం అంత బాగా ఉండదు. ఏ వ్యవహారాన్నీ పూర్తిగా నెరవేరే వరకూ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో అనుక్షణమూ యేవో చికాకులు కలుగుతూ ఉండడం వలన ఈ సంవత్సరం చెప్పతగిన అభివృద్ధిని సాధించలేరు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి విడిచి పెట్టడం మంచిది. వృత్తిలో స్నేహితుల సహకారం లభిస్తుంది కాని దాని వల్ల మీరు పొందవలసినంత ప్రయోజనాన్ని పొందలేరు. ఉద్యోగంలో అననుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంవత్సరం మధ్యలో రక్త సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో అనవసరమైన వ్యయం జరుగుతుంది. శుభ కార్యాల విషయంలో మీరు ఇంతవరకు చేస్తున్న ఆలోచనలు సంవత్సరాంతంలో ఆకస్మికంగా కార్యరూపం ధరిస్తాయి. విద్యార్థులు మొదటి నుంచీ శ్రద్ధగా చదవడం మంచిది.

నవంబరు-16

ఈ సంవత్సరం శుభా శుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ అంచనా కంటే అదనంగా వ్యయం జరగడం వలన మీ కార్యక్రమాల్లో మార్పులు రావచ్చును. అధికారుల వలన జరగవలసిన పనులు మాత్రం సులువుగా జరిగి లాభిస్తాయి. వ్యాపారంలో సాహసం చేయడం వలన తరువాత పశ్చాత్తాప పడవలసిన పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో యథాస్థితిని నిలుపు

56 వ పేజీ చూడండి

వెన్నెల మడుగు



జంటకవుల చక్రపాణి

'అప్పుడే వచ్చావేం సుబ్బులూ' అంటూ లోపలికి వెళ్లింది అమ్మ. బూటు విప్పి 'ఈజీచైర్'లో కూలబడ్డాను. 'సినిమాకు వెళ్లొస్తానని అప్పుడే వచ్చావేరా! ఒంట్లో బాగాలేదా— ఇంద ఈ కాఫీ తీసుకో.' 'అబ్బే లేదమ్మా బాగానేవుంది.' అంటూ కాఫీ తీసుకున్నాడు. ఏంచెప్పాలో పాలుపోక. మధ్యాహ్నంనుంచి మనస్సు మనస్సులోలేదు. హృదయం బ్రద్దలయ్యే బాధ. బజారునుంచి ఇంటికొస్తుంటే రమేష్ ఎదురయి 'అదేమిటి గురూ! ఏమైంది? ఏమిటి సంగతి' అని ఆదుర్దాగా అడిగేంతవరకూ నా కళ్లంబడి నీరు కారుతున్నట్లుకూడా నాకు తెలియదు. 'ఏమిట్రా జేబులో ఉత్తరం— ఎవరు రాశారు.' అని అడిగింది అమ్మ. ఇంక లాభంలేదు అమ్మతో చెప్పితీరాలి. ఆవిడ దుఃఖానికి అంతుండదు. కాని ఈ బాధనంతా నాలోనే దాచుకునే గుండె నిబ్బరం నాలోలేదు. బయటికి వెళ్లగక్కితేనన్నా కొంత మనశ్శాంతి ఉంటుందేమో.

'దీపావళి మనకు అచ్చిరాలేదమ్మా,.....రామయ్య పెదనాన్న దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. 'చక్రం' పదిరోజులనుంచి కనిపించటల్లేదుట. అన్నిచోట్లా వెతికి అందరికీ ఉత్తరాలుకూడా వ్రాశామూ— ఇంకా జాడ.........' ఇంక చెప్పలేకపోయాను. అమ్మ శోకాలే మొదలెట్టింది. ఎంత ప్రయత్నించినా నాకు గుండె నిబ్బరం చిక్కటంలేదు. చక్రం ఏమైనట్లు ఎలా వాడి జాడ కనుక్కోవడం. నిజంగా మానవ జీవితం విచిత్రమైంది. మరీ కొందరి జీవితాలకు అర్థం పర్థంలేకపోగా కేవలం వాళ్ల జీవితాలు విషాదానికి ప్రతిబింబాలుగా తయారవుతాయి.

ఆలోచనలు ఒకదానివెంట ఒకటి కారుమేఘాలలాగా పరుగెడుతున్నాయ్. గుండెల్లో హాహారు, మెదడులో తుఫాను. మనస్సు గతంలోకి వెళ్లింది.

* * *

రెండేళ్ల క్రిందటిమాట.

ఆఫీసు పనిమీద గుంటూరు వెళ్లిన నాకు 'చక్రధరరావు పెళ్లి— అవనిగడ్డలో— త్వరగా రావలసింది' అని రామయ్య పెదనాన్న దగ్గరనుంచి



'పెత్రిగావు' వచ్చేటప్పటికి పాడానిడిగా బయలు దేరాను. మొదట్లో వాడికేమిటి పెళ్ళేమిటి అని పించింది. పోనీ అదీ ఒకందుకు మంచిదిదేలే, పెద్ద వాళ్ళిద్దరూ దాటిపోయింతర్వాత వాడికిమాత్రం దిక్కేవరవి పెళ్ళికి ప్రయాణం కట్టాను. ప్రయా ణం చేస్తున్నంతసేపూ వింత వింత ఆలోచనలు. పెళ్ళి అయితేనన్నా వాడొకదారికి వస్తాడా దారికొచ్చి మనిషవుతాడా అనిపించింది. ఏదైనా వాడికి పెళ్ళంటూ తలపెట్టటంవల్ల ఒక అమాయక స్త్రీ జీవితం నాశనం చేయుటల్లేదుకదా అనిపించింది. పాపం వాడుమాత్రం అన్యాయకుడు కాదూ! నేనంటే ప్రాణమిస్తాడు. వాడితో నాకు పరిచయ మైన రోజే నా జీవితంలోని ఒకే ఒక సుదినం. ఆనాడే ఉదయం పదిగంటలకు మొట్టమొదటగా తెనాలి రామయ్య పెదనాన్న ఇంట్లో దిగాం. నా చిన్న ప్పుడే చనిపోయిన నాన్న అంటూ ఉండేవాడట, అమ్మతో 'మధురం— నేను పోతూ నీకూ అంటూ మిగిల్చింది ఏమీలేదు. కానీ ఒకటిమాత్రం మర్చి పోకు నీకూ తెలుసనుకుంటాను. అదే తెనాలి రామయ్య సంగతి. వాడు నా గుండె అంటే నమ్ము. నీకేం కావలిసినా ఉన్నంతలో నీకు సాయపడతాడు— అంతే, నేను ఎలాగో అనుమర్తుడై. రోజులు గడవటం మరీ కష్టంగా ఉన్న సమయంలో రామయ్యగారి పంచన బ్రతకటానికి తెనాలి వచ్చేశాం. అదీగాక నేను ఫోర్తుఫారం చదువవలసి రావటం, అది మా స్వగ్రామంలో లేకపోవటం ఒక కారణమైంది. రామయ్యగారు మమ్మల్ని చాలా అప్యాయంగా ఆద రించి ఆశ్రయమిచ్చారు.

ఆనాడే చూశాను చక్రధరరావును. పాడా విడిగా లోపలకొచ్చి 'మామ్మా....మామ్మా! లక్ష్మి అత్తయ్యకు పంది పిల్లలు పుట్టాయ్' అంటూ భళ్ళున వెళ్ళగక్కాడొక వార్త— రామయ్యగారి ముసలి తల్లితో పక్కవీధిలో ఉన్న వాళ్ళ అత్తయ్య గారి ఇంటినుంచి వచ్చిన చక్రధరరావు. పాపం ఆ ముసలావిడ అసలేపూర్వకాలపు మనిషి, నిజమో అబద్ధమో తెలియని పరిస్థితిలో శోకాలు పెడుతూ వీధిలోపడింది. ఆవిడ పోంగానే పకపకా నవ్వుతూ 'పిచ్చిముండ నిజమే అనుకుంటోంది' అంటూ నా వంక తిరిగి ఎవరా ఈ కొత్త మనిషి అన్నట్లు అయోమయంగా చూశాడు. చిరిగిన పొట్టిలాగూ వాళ్ళ నాన్నది కాబోలు, ఒక బారాటి చొక్కా. ఇదీ వాడి అవతారం. 'నీ పేరు చక్రధరరావుకదూ' అన్నాను. అవునన్నట్లు తలూపి అక్కడే చిలక్కొ య్యకున్న వాళ్ళ నాన్న సిల్కు చొక్కా తీసుకు పరుగెత్తబోతున్నాడు. 'ఎక్కడికీ పోతున్నావ్' అన్నాను.

'మరి డబ్బుల్లేవుగా.........ఈ చొక్కా ఇస్తే, ఆ బతాణి పాపయ్య జేబుడు సెనగలు పెడతాడు.' అంటూ పరుగెత్తబోయేటప్పటికి గుమ్మంలో రామయ్యగారు సాక్షాత్కరించారు, ఆయన ముసలి తల్లితోసహా.

''ఏరా! మామ్మతో ఏమిట్రా కూశావ్? లక్ష్మి అత్తయ్యకు పందిపిల్లలు పుట్టాయా— నాకు గాడిదవు పుట్టావు చాలదూ'' అంటూ చేతికర్రతో వాణ్ణి చావకొట్టటం మొదలెట్టాడు. 'నాన్నోయ్! ఇంకేం అననురోయ్. కొట్టి చంపకురోయ్' అని శోకాలు పెడుతున్నాడు. రామయ్యగారికి చెప్పవస్తున్నా కొట్టటం మానటం లేదు. నాకు చెప్పలేనంత జాలేసింది. ఇంక ఏమీ ఆలోచించకుండా రామయ్యగారి కర్రకు అడ్డు పోవటం, ఆయన కర్ర నా తలకొక గాయం చెయ్యటం తృటిలో జరిగిపోయాయి. రామయ్యగారు ఒక్కసారి ఆగిపోవటంతో అదునుచూసుకుని 'దొంగవెధవ— నువ్వు నిద్రపోతావుగా— అప్పుడు ఒక్క గుద్దుతో చంపుతా' అంటూ వాళ్ళనాన్నని తిట్టి వీధిలోకి పారిపోయాడు చక్రధరరావు.

'అనవసరంగా నీకు దెబ్బతగిలిందిగా నాయనా' అన్నారు రామయ్యగారు.

'పర్వాలేదులెండి.'

'అండి అనక్కర్లేదు నాయనా ... పెదనాన్నా అంటే చాలు. మీనాన్నా నేనూ ఏమీకాకపోయినా ప్రాణ స్నేహితులం. అదృష్టంలేదు. నీ ముద్దూ, ముచ్చట్లు చూసుకోకుండానే రాలిపోయాడు. నేనుమాత్రం మిగిలాను— వీడితో సతమతమై చావటానికి' అంటూ గుడ్ల నీళ్ళ గుడ్ల కుక్కుకుంటూ లోనికి వెళ్ళాడు.

'అసలు అలా ఉంటాడేమిటి మామ్మగారూ— చక్రధరరావు' అన్నాను. 'ఏం చెప్పమంటావు నాయనా. అంతా మేము చేసిన పాపం. వాడు చిన్నప్పటినుంచీ అంతే. తండ్రికి ఒక్కగానొక్క కొడుకు. చిన్నప్పటినుంచీ అతి గారాబంగా పెరి గాడు. దానికితోడు మూడో ఏటినుంచి ఏడోఏటి నుంచి వాడికి చెయ్యని జబ్బంటూలేదు. దాంతో ఎళ్ళూ, మెదడూ అన్నీ పాడైపోయినాయ్' అంటూ కళ్ళు వత్తుకుంది.

''చదువుకుంటున్నట్లుకూడా లేదు'' అన్నాను పూర్తిగా తెలుసుకుందామనే కుతూహలంతో.

'చదువేం చదువు నాయనా! వాడికి సరిగ్గా మాట్లాడటమే రాదు. వాడొక పిచ్చి మాలోకం నాయనా!' అంటూ చక్రధరరావును వెదకటానికి కాబోలు వీధిలోకి వెళ్ళింది. ఆవిడ వెళ్ళటం ఆలశ్యం మెల్లగా లోపలకు వచ్చాడు. 'నాకు దెబ్బలు లెక్క లేదురా! పాపం నువ్వేం చేశావ్ వాణ్ణి— అదేరా..... నాన్నగాణ్ణి......పద సెనగలు కొనుక్కుందాం!' అంటూ నన్ను కుర్చీలోంచి లేపబోయాడు. తన వల్ల నాకు దెబ్బ తగిలిందే అన్న ఆలోచన, బాధ చక్రధరరావు మెదడులో ఏ మూలో ఉన్నట్లుంది. వాళ్ళ నాన్నను సంబోధించిన పద్ధతిచూస్తే నవ్వొ చ్చింది. మెదడు ఏమాత్రం సరిగా లేకపోయినా మనిషి సంస్కారంమీద ఎంత దెబ్బతీస్తుంది.

'తప్పుకదూ? చొక్కా అమ్మి సెనగలు కొనుక్కో వచ్చా' అన్నాను. అనలేమంటాడో అని. వాడి వైఖరి చూస్తే నన్నొక్క గుద్దుకు చంపుతాడన్న భయంకూడా లేకపోలేదు. కానీ నేను ఊహించని మార్పు అతనిలో కనిపించింది. ఆ చొక్కా అవతల పారేసి నా దగ్గరకొచ్చి, నా తలమీద చిమ్మిన నెత్తురు తన చొక్కాతో తుడవటం మొద లెట్టాడు. నాకు ఆశ్చర్యంవేసింది. మాటల్లోనూ, ప్రవర్తనలోను అంత చిలిపితనం, పిచ్చితనం, అసం దర్భం ఉన్న చక్రధరరావుకు కూడా మానవత్వానికి దగ్గరగా ఉన్న కొన్ని ఊహలూ,ఆలోచనలు ఉన్నాయ్. నాకు దెబ్బ తగిలిందనీ, అది నొప్పి పెడుతోందనీ, రక్తాన్ని తుడవాలనీ తెలుసు. ఈ జరిగిన సంఘటనలో నాకు తగిలిన దెబ్బ గురించి మామ్మగారికీ, రామయ్యగారికీ జ్ఞాపకమేలేదు. కానీ చక్రధరరావు నా దెబ్బ గురించి ఆలోచిస్తున్నాడు. తాను చేయగల పనిచేస్తున్నాడు— విచిత్రం.

''చక్రం! నేను వచ్చినదాకే సెనగలు తెచ్చుకోవటం మానేశావేం'' అన్నాను. ఏమిటో వాణ్ణి 'చక్రం' అని పిలవాలనిపించింది. 'ఆ......అదే మా నాన్నయి తేనా — ఒక్క తన్నుతన్ని పోయేవాణ్ణోయ్' అన్నాడు. వాడి వైఖరి వాళ్ళ నాన్నంటేనేకాదు. వాడి వెర్రి వాగుడికి, పిచ్చి చేష్టలకూ అడ్డుపడ్డ ఎవరితోనైనా అంతేనేమో అనిపించింది.

ఒకనాడు చక్రం, నేనూ— ఇంకా కొంతమంది మా వీధి పిల్లలూ కలిసి చెరువులో ఈతకొట్ట టానికి వెళ్ళాము. నిజానికి నాకు చాలా తక్కువే ఈతవచ్చు. ఆ చెరువులో ఈదలేను. నేనూ, వాడూ ఆఖరిమెట్టుమీద నుంచుని తలిమ్మా వాళ్ళ ఈతలు చూస్తున్నాం.

'బాబోయ్! పాము' అని అరిచాడు చక్రం. అంతే అదిరిపోయిన వాణ్ణల్లా, కాలుజారి చెరువులో పడ్డాను. ఈతల మజాలో ఉన్న వాళ్ళు చూడనే లేదు. 'ఒరేయ్, మబ్బులు చచ్చాడోయ్' అంటూ చెరువులోకి దూకాడట. రెండు, మూడు గుటకలేసిన మా ఇద్దర్నీ ఎలాగయితేనేం వడ్డుకు చేర్చారు. కాసేపయిన తరువాత 'నువ్వుకూడా దూకా వేరా' అని అడిగితే 'పిచ్చి వెధవ్వి తమాషాకు పామంటే చెరువుకో పడ్డావ్ మరి .... మరి నువ్వు చచ్చిపోతా వేమో అని నిన్ను లాగటానికి దూకానూ' అన్నాడు. తరువాత తెలిసింది.— వాడికి ఈత అసలు రాదని. నిజంగా వాడు నాకు ఆనాడు ప్రాణం పోశాడు.

రాను రాను నాకూ వాడికీ మధ్య స్నేహానురాగాలు ఎక్కువ అవటం మొదలెట్టాయి. వాడు ఎంత పిచ్చి వెధవ అయినా, మొండయినా నాలో ఏముందో కానీ నేనంటే ఒక విధమయిన భయం, నేను చెప్పినమాట మీద కొద్దిగా గురి ఉన్నట్లు కనిపించే వాడు. వాడు నాదగ్గర ఎక్కడలేని చనువూ చూసు కుంటూ, కొద్దిగా పొందికగా ఉండేవాడు. కానీ వాడి ప్రవర్తనలోకానీ, మాటల్లోకానీ మార్పు మటుకు ఏమాత్రం లేలేకపోయేవాడిని.

ఏ రోజు కారోజు ఏదో ఒక కాండ చేస్తూనే ఉండేవాడు. పక్కయింటి బామ్మగారి దొడ్లో ఒక జామకాయ కోసుకుంటానని అతి వినయంగా అడిగి, చెట్టుమీదినుంచి పసరు పిందెలతోసహా పాతిక ముప్ఫై కాయలు జేబులో కుక్కుకుని మెల్లగ జారుకునేవాడు.— మా పెదనాన్న స్నేహితులు ఎవరైనా 'హొటల్'కి వెళ్ళటం చూసేవాడు. హొటల్లో ఒక మూల కూర్చుని కావల్సినన్ని మెక్కి మెల్లగా జారుకునేవాడు. ప్రొప్రయిటర్ నిలదీసి అడిగితే 'అదుగోనయ్యా! చీటీ ఆయన కిచ్చాను. ఆయనే ఇస్తాడు,' అని వాళ్ళ నాన్న స్నేహితుని వంక చూపించటం,— ఆయన పాపం విధిలేకా— మా పెదనాన్నమీద ఉన్న గౌరవం కొద్దీ, బిల్ చెల్లించటం జరిగేది. వాడు అడిగింది కనక ఇవ్వకపోయారంటే బుర్ర దానుకీర్తన పాడిందన్నమాటే.

అలాగే వాని జీవితం పదిహేడు సంవత్సరాలు గడిచిపోయింది. వాడి జీవితంలో అనుకోకుండా ఒక విధమయిన మార్పు వచ్చింది. నూనూగు మీసా లతో, వచ్చీరాని గడ్డంతో ఇష్టమొచ్చినట్లు వీధుల

వెన్నెల మడుగు

వెంట తిరిగి నానా గొడవలూ, పిచ్చి చేష్టలూ చేసే చక్రాన్ని కొంతమంది నానా మాటలూ అనటం, అప్పుడప్పుడు దెబ్బ తీసుకోవటం కూడా జరిగేది. ఒకరోజు ఏదో రిక్షావాడు రోడ్డుపక్కన రిక్షా ఆపి సిగరెట్ కొనుక్కోటానికి పక్క దుకాణానికి వెళ్ళటం చూసిన చక్రం, మెల్లగా సైకిల్ గాలి తీసేసి పిచ్చిగా నవ్వుకుంటూ పారిపోవడం మొదలెట్టాడట. అదిచూసిన రిక్షావాడు వాణ్ణి పట్టుకుని చిత్తుగా బాదకొట్టేశాడు. పాపం ఆ దెబ్బలను చక్రానికి తీవ్రమయిన జ్వరం, ఒక విధమయిన భయంతోకూడిన పలవరింతలు మొదలెట్టి, నాలుగు రోజుల్లో 'టైఫాయిడ్' జ్వరంగా మారింది. అసలు వాడిమీద ఆశలే వదులుకోవటం చివరికి ఎలాగైతేనేం వాడు ప్రాణాలతో బైటపడటం జరిగింది. కాని ఈ సంఘటన వాడి మనస్తత్వం మీద విపరీతమైన ప్రభావానికి కారణమైంది. ఇదివరకున్న చిలిపితనం, గడుసుదనం పిచ్చి వాడిలో నశించిపోయింది. ఎవరినీ ఏమీ అనడు, ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడడు. అయోమయంగా, అమాయకుడిలా ప్రశాంతంగా కాలం గడపటం అలవాటయింది. అమాయకత్వం వివర్ణనా శక్తి తక్కువైనా తప్ప, వాడిలో ఇదివరకు ఉన్న పిచ్చి లక్షణాలూ, గడుసుతనం పూర్తిగా పోవటం చివరికి పెళ్ళంటూ జరిగితే ఇంకాస్త దారికొస్తాడేమో అన్న సంకల్పం రామయ్య పెదనాన్నా వాళ్ళకు ఆ మధ్యే వచ్చింది.

* * *

సాయంత్రం ఆరుగంటలయింది.

అవనిగడ్డలో బస్‌దిగి పెళ్ళి ఇంటికి రిక్షా మాట్లాడి బయలుదేరాను. సరిగ్గా అప్పటికి లగ్నానికి రెండు గంటల వ్యవధి ఉంది. రిక్షా ఒక ఫర్లాంగు దూరం నడిచిందో లేదో లక్ష్మీపతి మామయ్య ఎదురయ్యాడు. ఒకర్నొకరు చూసుకుని ఆశ్చర్యపోయాను. 'ఏరా సుబ్బులూ— కులాసా, పద పోదాం' అంటూ దారితీశాడు.

'కులాసాయే' అంటూ నసిగానే కాని, ఈ సంఘటనకు నాకు మతిపోయింది. ఏమిటి ఈ తమాషా. జీవితంలో మళ్ళీ కలుసుకోననుకున్న మామయ్యతో అనుకోని తలంపుగా కలుసుకోవటం జరిగింది. మామయ్యకు అవనిగడ్డలో ఏమిటి పని— కొంపతీసి ఈయన కూడా పెళ్ళికని రాలేదుకదా ? అయినా రామయ్య పెదనాన్నకూ ఈయనకూ పరిచయంకానీ, బంధుత్వంకానీ లేదే. ఏమిటో— ఆలోచనలకు అంతులేకుండా ఉంది. ఒకదానికీ, ఇంకొక దానికీ సంబంధంకనిపించటంలేదు.

"ఏమిట్రా ! అంత పరాకుగా నడుస్తున్నావ్, ఇంత అకస్మాత్తుగా కలిసామేమిటా అనా ?" అని వాడిగా నవ్వాడు. 'శీనువాడి పెళ్ళిరా, రామయ్యగారి అబ్బాయికి— నువ్వొస్తున్నావు వాళ్ళ ఫోర్నోటుగా ఉండటం. నాకూ మొన్ననే తెలిసింది'— అని పాడిపోయిన మొహంతో చెప్పుకుపోతున్నాడు. అంతా మన చేతిలో ఉందని విడిచినడి, చివరకు విధి అనే సంకెళ్ళలో కట్టుబడిపోయే అల్పమానవుని దీన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది అయన

ముఖంలో. ఏమిటో మళ్లీ ఆలోచనలు— ఏటికి అంతుపొంతూ కనిపించదు.

నిజంగా— చిన్నతనం ఎంత సరదాగా గడిపాం 'నాగూ' నేనూ, స్కూల్లో నేను ఐదో క్లాసు చదువుతుండగా అది అక్షరాలు దిద్దుతుండేది. అప్పటికి నాకు పదో ఏడు, దానికి ఆరో ఏడూ. కొద్ది కాలుబారుతనంతో పదకొండు— పన్నెండు ఏండ్ల వాడిలాగా కనిపించేవాణ్ణి. రోజూ ఏదోఒకటి కొనుక్కొని నాకు పెట్టందే తినేదికాదు. లక్ష్మీపతి మామయ్య కూతురు— శేషుమణి. దానికి చిన్నప్పటినుంచి ముక్కుమీద కోపముండేది. అందుకే అది తాచులాగా ఉంటుందని 'నాగూ' అని పిలిచేవాణ్ణి. మొదట్నుంచీ దాంది అదే మన స్తత్వం. ఆరు నూరైనా నూరు ఆరైనా దాని మనస్సుకు తోచింది జరగాల్సిందే. కోరిక నెరవేరాల్సిందే.

లక్ష్మీపతి మామయ్యా మేమూ, మా స్వగ్రామంలో అదే మున్సిపాలిటీలో ఒకే వీధిలో ఉండే వాళ్లం. మామయ్య బాగా ఉన్నవాడనే చెప్పాలి. ఎనిమిదెకరాల మాగాణీ, రెండు మామిడి తోటలూ ఇదికాక కోర్టు లావాదేవీలూ— అంతా ఘనంగా ఉండేది ఆ రోజుల్లో. నాన్నతప్ప మాకు పెద్దగా ఆధారంలేకపోయినా, ఏదో మామయ్య మమ్మల్ని అప్పుడప్పుడు కనిపెడుతూనే ఉండేవాడు. మా ఇంటి చుట్టుపట్ల వాళ్లందరూ నాగూ నేనూ కలిసిమెలిసి తిరగటం, ఒకేచోట ఆడుకోవటం చూసి, 'ఈడూ జోడూగా ఉంటారమ్మా పిల్లలూ ఇద్దరికీ ముడేస్తే చూడముచ్చటగా ఉంటుంది' అనుకోవటం విని మాకు ఎక్కడలేని సిగ్గు ముంచుకొచ్చేది.

* * *

విడిది పందిట్లోకి తీసుకెళ్లాడు లక్ష్మీపతి మామయ్య నన్ను. 'అనుకోని తలంపుగా నిమిషాల మీద నిశ్చయమయింది రా సుబ్బులూ— టెలిగ్రామ్ అంది వేళకు వస్తావో రావో అని ఎంత బెంగ పడిపోతున్నానో' అంటూ ఆప్యాయంగా ఎదురైనాడు రామయ్య పెదనాన్న.

'ఏరా పెళ్లికొడకా! నాతో చెప్పకుండానే పెళ్లి చేసుకుంటున్నావే ?' అన్నాను— చక్రాన్నిచూసి పలకరిస్తూ. వాడికి సమాధానం ఏం చెప్పాలో తోచక తెలముఖంవేసి లోపలికెళ్లిపోయాడు నవ్వుకుంటూ. 'స్నానంచేసి రెండు మెతుకులు తినరా సుబ్బులూ— ప్రొద్దునగా ఎప్పుడు తిన్నావో ఏమో' అంటూ పలకరించింది సీతదొడ్డమ్మ. సరే అన్నీ కానిచ్చుకుని తయారయేటప్పటికి వధూవరులు పీటలమీద కూర్చోవటం జరిగింది. అబ్బ ఎన్నాళ్లకు శేషుమణిని చూడటం జరిగింది. తలవొంచి పొందికగా కూర్చుందేగాని— నాకోసం పందిరంతా గాలిస్తూనే ఉంది, అప్పుడప్పుడు మెల్లగా దించిన తలయెత్తి వోరగాచూస్తూ. ఇద్దరి కళ్లూ సూటిగా కలుసుకున్నాయ్. కానీ— ఆమె చూపులోకానీ, ముఖంలోగానీ ఏ విధమైన అనుభూతినీ పసికట్టలేకపోయాను. ఆ పెళ్లిపీటలమీద వింత శోభతో కనిపిస్తోందామె. కొట్టొచ్చినట్లు కనపడే ఆ ముక్కు.

నాకు బాగా జ్ఞాపకం. మా చిన్నతనంలో ఒకసారి తిరుపతికి వెళ్లాం. అప్పుడు నాకు మొక్కుండటంవల్ల ఒక పెద్ద జెడుండేది. అంతకు పదిరోజులు క్రిందటే 'నాగూ'కు మోపిదేవితో గుండు చేయించారు నున్నటి గుండూ అది చూడటానికి తమాషాగా ఉండేది. 'ఏయ్! గుండూ— పంపర పనసకాయ్' అని నేను ఎగతాళిచేస్తే 'నువ్వు న్నావులే— బండ బావవి. ఇంత జడా నువ్వూనూ' అంటూండేది. నేనూ నాగూ పెద్ద తిరుపతిలో సత్రం డాబామీద ఉండి ఏదో మాట్లాడుకుంటుంటే, మా అమ్మ మెల్లిగా నాగూను దగ్గరకు తీసుకుని— 'ఏమే పిల్లా— దేవుడికి ఏమని దణ్ణం పెట్టావ్' అనడిగితే 'వెంకటేశ్వరస్వామీ! నాకూ మా సుబ్బులు బావకూ పెళ్లయేటట్టు చూడు నాయనా అని దణ్ణంపెట్టానత్తా' అన్నది అమాయకంగా ముఖంపెట్టి నాకూ, మా అమ్మకూ నవ్వాగలేదు. మా నవ్వులుచూసి నాగూకి సిగ్గూ, అభిమానమూ వచ్చి ముఖమంతా కందగడ్డయిపోయింది. అప్పటి దాని కోపంతోకూడిన ముక్కు కళ్లకు కట్టినట్టు కనిపించింది.— మనస్సు చివుక్కుమంది.

పురోహితుడు ధారాళంగా మంత్రాలు చదువుతూ యథావిధిగా అన్నిపనులూ చేయిస్తున్నాడు. 'బాజాభజంత్రీలు వాయించండి' అంటున్నాడు మధ్య మధ్యలో. చక్రానికి ఉన్నట్టుండి పురోహితుడిమీద ఎందుకో కోపం వచ్చింది. ఇప్పుడు అక్కడ ఏంచేస్తాడో అని ఖంగారుపడ్డాను.

ఒకనాడు రామయ్య పెదనాన్న వాళ్ళు 'పాండవోద్యోగ విజయం' నాటకం వేస్తున్నారు. పెదనాన్న అందులో దుర్యోధన పాత్రధారి. ఆయన చొక్కా, చేతి కర్రా, చిల్లర డబ్బులూ పట్టుకుని చక్రం స్టేజీమీద 'సైడ్వింగ్'లో నుంచుకుని ఉన్నాడు. 'దుర్యోధన సార్వభౌముడు యుద్ధంలో తొడలు విరిగి పడిపోవటం— భీమసేనుడు దుర్యోధనుడి కిరీటం మీద మామూలు ప్రకారం ఒకతాపు తన్నటం జరిగింది. ఇదిచూసిన చక్రానికి వళ్లు మండింది. 'మా నాన్నను తలమీద తంతావురా వెధవా' అని అమాంతం స్టేజీమీదకు వచ్చి— భీమసేన పాత్రధారిని కర్రతో అదిరిపోయేట్టు కొట్టాడు. ఆనాడు వాణ్ణి ఆపలేక నానాసమయింది. అది జ్ఞాపకమొచ్చినప్పుడల్లా నాకు నవ్వాగదు అందుకే వాడికి కోపం వచ్చిందంటే ఏమిచేస్తాడో అన్న భయమే.

పీటలమీద వధూవరుల స్థానాలు మార్చటానికి కాబోలు త్రిపురాంబత్తయ్య వచ్చింది. 'మహా ఇల్లాలు! ఎన్నాళ్టికి దర్శనమిచ్చావు తల్లీ' అనిపించింది. నిజంగా ఆ రోజుల్లో నా పాలిట రాక్షసై కూర్చుంది. నాకు పెద్దగా ఆస్తిలేదూ— అదీగాక చదువు తొందరగా ఎక్కిరాలేదూ అన్న ఉద్దేశం ఉన్నా— ఆ రోజుల్లో మామయ్యకు నేనంటే సదభిప్రాయమే ఉండేది. కానీ, ఈ త్రిపురాంబగారికి మా కుటుంబమంటే ఎక్కడలేని చులకన, అసహ్యం. కారణం తనకున్న డబ్బు తనకిచ్చిన అహంభావం. మమ్మల్ని గడ్డిపోచగా చూసేది. మామయ్య ఆవిడ చేతిలో కీలుబొమ్మ. ఆమెచెప్పిన మాటకు ఎదురు చెప్పే జబ్బు ఆయనకు చస్తేలేదు. చెప్పాడా ఆ రోజు ఇంట్లో పెద్ద వాన కురిసి వెలిసిందన్నమాటే. నాకికి— ముఖ్యంగా త్రిపురాంబత్తయ్యకు ఇష్టం లేకపోవడంతో ఆ రోజుల్లో మా పెళ్లికి స్వస్తి చెప్పడం జరిగింది.

కాని చాలారోజులు 'నాగూ' చేసిన అల్లరికి అంతూపొంతూలేదు. సరిగ్గా తిండితినేదికాదు. ఎప్పుడూ ఏడుస్తూ కూర్చునేది. వాళ్ల అమ్మ ఎంత చెప్పినా వినేదికాదు. ఇలాగే దాదాపు ఒక ఏడాదిదాకా గడచిపోయినా 'నాగూ'లో మార్పు కనిపించకుండా— నా కంటిచూపుకే పం, నానోట మాటకోసం తపనపడేది కాస్తా— 'సడన్'గా మారిపోయినట్టనిపించింది. నామీదా, మా ప్రసక్తిమీదా ఇష్టం చాలా కొద్ది కాలంలోనే తగ్గిపోవడానికి కారణం తెలియక చాలా మథనపడ్డాను. ఆశలు అడుగంటే స్థితిని వూహించుకోలేక నాలో నేనే నేనే కృశించిపోయేవాడిని ఇదంతా నేను 'థర్డు ఫామ్' చదివే రోజుల్లోనిమాట. తరువాత తెల్సింది— 'నాగూ' వాళ్ల ఇంట్లో పనిమనిషిద్వారా మా అత్త ఏదో మందుపెట్టి నాగూ మనసు విరిచేసిందని. ఈ సంఘటన జరిగినకొద్ది కాలానికే ఉన్న వూరు వదలి తెనాలి వచ్చాం.

పెళ్లి యథావిధిగా జరిగిపోయింది. అక్కడ వున్నంతసేపూ ఏమిటో ముళ్లమీద ఉన్నట్టు ఉంది. అర్జంటు పను న్నాయంటూ తెనాలికి మూడోనాడే ప్రయాణం కట్టాను. 'బస్స్టాండు'దాకా సాగనంపటానికి వచ్చిన లక్ష్మీపతి మామయ్య నేను బస్సు ఎక్కే సమయానికి 'ఏమిటో— మొహాన రాసిపెట్టిలేదు. నిన్ను కలుపుకోలేకపోయాను' అని ఆవేదనగా నన్ను దగ్గరకు తీసుకుని కావిలించుకున్నాడు. బజార్లో ఎవరైనా చూస్తారేమో అనిపించి నాకు తెగ సిగ్గేసింది.


'అదేమిటి మామయ్యా ? ఇప్పుడు జరిగిన తక్కువేమిటి— అంతా సవ్యంగానే జరిగిందిగా— అదేం మనస్సులో పెట్టుకోకు' అన్నాను.

'ఆఁ ......ఏం నవ్వమో' అంటూ తన్లోతను గొణుక్కున్నాడు. కారు కదిలింది.

ఏమిటో పిచ్చివాడు అనిపించింది. అక్కడ పెళ్లిలో ఉన్నంతసేపు రామయ్య పెదనాన్న వాళ్ల వాళ్ళు నా వరాకు చూసి ఏమీ తోచక అర్థంకాని స్థితిలోపడ్డారు. పెళ్లయిన మర్నాడు కాఫీ ఫలహారాల గదిలోకి వెళ్లాను మామయ్య పిలుస్తున్నాడూ అంటే. తీరా అక్కడికికెళ్లి చూసేటప్పటికి గోడనానుకుని కిటికీలోంచి బైట చెరువు కట్టవేపు చూస్తూ 'నాగూ' కాదు—'శేషుమణి' నిలబడి ఉంది.

'ఏం బావా! రావేమో అనుకున్నాను' అంది.

"నిజంగా మామయ్యే పిలిచాడనుకుని వచ్చాను"



న్నాను. ఏమాలోచించాను. 'అయితే నే నేమి అత్త పనిచేసిందన్నమాట' అంది. 'ఎలాగైనా తెలివిగలదానివికదా' అన్నాను ఎందుకో నవ్వొస్తుంది.

'అదేమిటి సుబ్బులూ— అలా మాట్లాడు తున్నావ్' అంది విస్మారంగా. పాపం పిచ్చిది. ఇంకా నామీద పరిభ్రమణం పూర్తిగా అడుగంటు లేదు.

'ఏంలేదు వస్తా శేషుమణీ— ఆలస్యంగా ఉంది' అంటూ బొరుకోబోయాను. వాళ్లమ్మ ఇప్పుడు మేమిద్దరం మాట్లాడుకోవటం చూసిందంటే— ఇంకా సంభాషణ పొడిగిస్తే ఏ మొస్తుందో అనే నా భయం.

'నీవు నన్ను పిలవటంలోనే తెలుస్తోందిలే బావా నీ హృదయంలో నా కింక ఏమాత్రం చోటులేదని సహజమేలే.'

'కాని నేను గతాన్ని అంత త్వరగా మర్చి పోలేను— భవిష్యత్తులోనూ, ప్రస్తుతంలోనూ అదగవలసింది, జరుగుతున్నది ఎంతో ఉన్నా కూడా! అంతవరకూ ఎటో పరధ్యానంగా ఉన్న నేను శేషు మణి వంక తిరిగాను. ఆమె తలవంచుకుని కాలి బొటన వ్రేలితో నేలమీద అర్ధచంద్రాకారాలు చేస్తోంది. ఇంక ఉండబట్ట లేకపోయాను.

'ఇంతకీ నామామయ్య ఈ సంబంధం చూడటంలో ఉద్దేశ మేమిటి' అన్నాను. ఏం అడగాలో కూడా తెలియలేదు. వంచుకున్న తల అలాగే ఉంచి కొద్ది సేపు యేమీ మాట్లాడలేదు. నిట్టూర్పు భరించ లేక పోయాను.

'నాన్న పెట్టిన 'లారీ బిజినెస్' మా జీవితాలకి ఒక చిన్న పాఠం నేర్పింది. దాని ఫలితాలే— ఉన్న ఎనిమిదెకరాల పొలం అమ్మటం— తిండి గుడ్డకు కూడా మొహం వాచిపోటం— సరే ఈ అడంబరాలు లేకినా పి.. . వా. . . హం' ఇంక చెప్పలేక పోయింది.

'అయితే మాత్రం ఇటువంటి సంబంధం...' అని సగంలోనే ఆగిపోయాను. శేషుమణి అభిమానం దెబ్బతిన్నట్టుంది. 'ఏం ఈ సంబంధానికి వచ్చిన నష్టమేమిటి— బాగా ఉన్న వాళ్ళు— చదువు లేనంత మాత్రాన' అని పొడిగా అని పూరుకుంది. 'సరే— చాలా సంతోషం వస్తా' అని బైటపడ్డాను.

శేషుమణికి కానీ, మామయ్యకు గానీ చక్రం విషయాలు పూర్తిగా తెలియువన్న మాట. పోని

వెన్నెల మడుగు

మామయ్య పెదనాన్న అన్నా యేమీ చెప్పక పోవడ మేమిటి. ఆయన్నని ఏం లాభం. ఆ పరిస్థితిలో ఎవరున్నా అలాగే ప్రవర్తిస్తారేమో అనిపించింది.

రెండు మూడు నెల్ల తరువాత హైదరాబాద్‌లో పని చేస్తున్న నాకు ఒక ఉత్తరం వచ్చింది. చించి చూశాను. ఆశ్చర్యం శేషుమణి వ్రాసింది.

'ప్రియమైన బావకు— వ్రాయునది. కుశలా హమే అనుకుంటాను. నా జీవితం మొత్తానికి ఇలా ఉంటుందని నేను వూహించక పోయినా— నీవు నన్ను పెళ్ళి పీటల మీద చూసిన రోజే వూహించి ఉంటావు. ఇక్కడ మా వారు నన్ను 'ఏమ్ ! అమ్మాయ్' అనో 'ఏమండీ' అనో పిలుస్తూ ఉంటారు. నా మీద నీకు జాలిగా ఉంది కదూ— ఎవరి మనుగడకి ఎవరు బాధ్యులు బావా ?— మొన్ని మధ్య ఒక సంఘటన జరిగింది. 'ఏ పెళ్ళానికి కాస్త అవీ ఇవీ పెడుతూ కాస్త మనువు చేసుకో వయ్యా' అని వీధిలో వాళ్ళు ఎవరో చెప్పారుట. ఇంకేముంది. మా పిన్నిగారు— అదే మా అత్తగారు నోరు చేదుగా ఉందని కాసిని ద్రాక్ష పళ్ళు తెచ్చి గూట్లో పెట్టుకున్నారుట. అవి మెల్లగా సంగ్ర హించి, దొడ్లో పని చేసుకుంటున్న నన్ను చూసి, ఆ సందులో నుంచే 'ఏమ్ ! అమ్మాయ్— పళ్ళు— తిను పళ్ళు—' అనటం— ఈ 'సీన్' దొడ్లో ఉన్న పాలేరూ, పనిమనిషీ చూసి విరగబడి నవ్వడం. జరిగిన దానికి ఉక్రోషము చావాలనిపించింది. ఇటు వంటి సంఘటనలు మా ఇద్దరి జీవితంలో కోకొల్లలు— ఈ జీవితమంటే రోతగా ఉంది. ముఖ్యంగా— తను కూడా నలుగుర్లో ఒక పెళ్ళాంకి భర్త అని చాటి చెప్పుకోడానికి చేసే ప్రవర్తనకు తట్టుకోలేకుండా ఉన్నాను— దీనికేమిటి మందు— సరే ఇదంతా దాని నిన్నెందుకు విసిగించడం. ఏలుంటే ఒకసారిరా సుబ్బులూ — యిక ఉంటా— నీ ప్రియ మైన నాగూ !'

ఉత్తరం చదివేటప్పటికి కళ్ళంబడి నీళ్ళు గిర్రున తిరిగాయ్. ఆమె చెప్పినట్టు ఎవరి జీవితానికి ఎవరు బాధ్యులూ అని ఒక నిట్టూర్పు విడవడం తప్ప ఏమీ చేయలేక పోయాను. ఇది ఎవరి తప్పని చెప్పాలి. ఏమీ తెలియని చక్రంది తప్పా ? తమ

సంతానం సంతోషం కోసం ప్రాకులాడే మామయ్యా పెద్ద నాన్నలది తప్పా ? ఎవరు చెప్పాలి దీనికి సమా ధానం.

బాహ్యంగా కొందరి ప్రవర్తన బాగున్నా, అసహ్యంగా కనిపించినా — అంతరంగికంగా నిష్కళ్మషమైన అనురాగ గుచ్ఛం వికసించి ఉంటుంది. ఆ మూగ హృదయం వ్యక్తం చేయలేని పవిత్ర రాగపు తంత్రులను పరికించడానికి మరో మూగ మనసే కావాలి.


దీపావళి మూడు రోజులుందనగా తెలిసింది. శేషుమణి తెనాలిలోనే ఉండే ఒక కుర్రవాడితో లేచి పోయిందని. ఈ సంఘటన వాడిలో చాలా మార్పుకు కారణ మయింది. ఉక్కుపిండం లాగ ఉండేవాడు క్షీణించి పోవటం మొదలెట్టాడు. ఇంట్లో వాళ్ళూ, వూళ్ళో వాళ్ళూ మాటల సందర్భంలో వాడి పెళ్ళాం లేచిపోటం గురించి చులకనగా మాట్లాడే తీరు వాడి మనస్తత్వం మీద తీవ్రమైన ప్రభావానికి కారణమైంది. వాడెప్పుడైనా అలిగితే 'పోరా వెధవా ! భార్యను ఏలుకోలేని వాడివి — లోకం మీద పడతేలావ్' అని రామయ్యగారు కూడా అప్పు డప్పుడు విసుక్కోవటం జరిగేది. భార్య లేచిపోవటం అంటే తనకేదో లోపముందని, అది జరగ కూడని పని అని, వాడేదో వ్యక్తిగతంగా ఫీల్ అవడం మొద లెట్టాడు. ఆ ఒక్క ఆలోచనా వాడి మెదడును తీవ్రంగా గాయపరచి, చాలా సందర్భాలలో వాడికి ఇది వరలో ఉన్న మనస్థిమితాన్ని కూడా లేకుండా చేశాయ్. అంతే— అలాగే రోజులూ వారాలూ, నెలలూ గడి చాయ్.


* * *


ఈ రోజు ఈ వార్త ఒకటి పిడుగులాగా వచ్చి పడింది. చక్రం కోసం ఎక్కడని వెతికేది. ఎలా వాణ్ణి కనుక్కోవడం — వాడు లేని నా జీవితం — ఇంక వూహించలేను.


'చీకటి పడుతోందిరా సుబ్బులూ — ఏదో బొత్తిగా వూరుకోకుండా ఒక కాకర పువ్వొత్తి అన్నా వెలిగించి— రెండు బజ్జీలు నోట్లో వేసుకోనాయనా' అని పిలిచింది అమ్మ. కాఫీ త్రాగివద్దామని వండు మలుపు తిరుగుతుంటే ఎవరో దారిన పోయేవాణ్ణి, ఒక పిచ్చివాలకం మనిషి నా పేరుతో అడుగుతున్నాడు, పరిచితమైన గొంతు. ఎవరా అని చూశాను. అదే సమయంలో పక్కింటి అరుగు మీద కూర్చుని టపాకాయలు కాలుస్తున్న కుర్రాడి చేతిలోని 'వెన్నెల మడుగు' కాంతి ఒక్కసారి ఆ పిచ్చివాలకం మనిషి మీద పడింది. వాడే— సందేహం లేదు— నా 'చక్రం'— నా ప్రాణం. ఎవరి కోసం అయితే నా మనస్సు ఇన్నాళ్లూ పరితపించి పోయిందో, వాడే— నాకు మళ్ళీ దొరికాడు. ఇంత దూరం ప్రయాణం చేసి ఎలా వచ్చాడన్న విషయం నా వూహా కందనిది. విచిత్రం ఎవరు అలవాటు చేశారో యేమో. 'చక్రం' ఇప్పుడు సిగరెట్, బీడి, చుట్ట— ఏదో ఒకటి, ఏది దొరికితే అది త్రాగందే క్షణం ఉండలేడు.

పోనీ— ఏది ఏమైనా— నా చక్రం నాకు దక్కాడు. ఆ వీధిలోని పిల్లవాడు తన 'వెన్నెల మడుగు'తో నా హృదయమంతా వెన్నెలతో నింపాడు. ★




కునేగా
"చెమ్మ అంటిపెట్టుకొని విడువ
కుండా వుండే పరిమళం.
మనోహరంగా సుగంధభరితముచేత
మీ రెప్పుడు అదే కావాలంటారు.
కునేగా
మరిక్కొళుందు.
మరియు
16 మన్నితమైన పరిమళాలు
2 రూపాయలు మనీ ఆర్డరుద్వారా
పంపితే మీకు 4 శాంపిల్సు
పంపబడతాయి.
కునేగా
అడయార్, మద్రాస్-20


ప్రసిద్ధమైన చిత్రప్రతిమ వంటి
ముఖవర్చస్సు కోసం :
నీపా
టాయిలెట్ పౌడర్
హేర్ ఆయిల్
A. K. S. & కంపెనీ
అడయార్, మద్రాస్-20.
neepa
TALCUM POWDER
NEEPA



జ రి గి న క థ

విభిన్న మనస్తత్వాలు గల అయిదుగురు అమ్మాయిల తండ్రి రామయ్యగారు. ఆయనకు మద్రాసులో వాచీల వ్యాపారం. రామయ్యగారి స్నేహితుని కొడుకు సుధాకర్ మద్రాసు చూడటానికి వచ్చి వాళ్లింట్లో దిగుతాడు. అమ్మాయిలందరూ అతని వాలకాన్ని రెండురోజులపాటు గమనించి త్వరగా సాగనంపటానికి పలువిధాల ప్రయత్నాలు చేస్తారు. కాని అవేవీ సుధాకర్ మీద పని చెయ్యవు. కళ ముభావంగా ఉంటం చూసి సుధాకర్ కలవరపడ్తాడు. అతని మిత్రుడు మోహన్‌తో ఆలోచించి యింటికి తీసుకెళ్తాడు. అక్కడ అతనికి గీతతో పరిచయమౌతుంది. రామయ్యగార్ని చూసిన మోహన్ పారిపోతాడు. ప్రభాకర్‌ను పేరుపొందిన హస్తసాముద్రికునిగా తనతండ్రికి పరిచయం చేస్తుంది ఉష. ఆయన ఆప్యాయంగా తమయింటికి ఆహ్వానిస్తాడు. ప్రభాకర్ ప్రయాసపైన నమ్మిస్తాడు. రోజూ లైబ్రరికి వెళ్లి అతి కష్టం మీద హస్తసాముద్రికం పుస్తకాలన్నీ చదివి రామయ్యగారికి నచ్చేటట్లు సాముద్రికం చెప్పాడు. మోహన్ గీతను ప్రేమిస్తున్నట్టు సుధాకర్ తెల్సుకుంటాడు గీతవాళ్ల మేనత్తగారింటికి వైజాగ్ వెళ్లాలని తన స్నేహితురాలితో చెప్పటం మోహన్ వింటాడు.

(గతసంచిక తరువాయి)

"చెప్పండి చూద్దాం! కరెక్టుగా చెప్తే మీకు చాక్లెట్ ఇస్తాను. . ." అంది.

"చాక్లెట్ ఎందుకు? విష్కారణంగా ఓడిపోతారు.. ఆ అమ్మాయి పేరు ప్రియంవద. . . !"

గీత నవ్వింది.

"కాదు. . . ! ఇంకో ఛాన్సు ఇస్తాను చెప్పండి.."

మోహన్ కాస్త ఆలోచించి "కృష్ణప్రియ ! విష్ణుప్రియ ! దేవప్రియ !. . ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి !" అన్నాడు.

గీత తల అడ్డంగా తిప్పింది.

"అవేవీ కావు. . . లక్ష ఛాన్సు లిచ్చినా మీరు చెప్పుకోలేరండి. . ."

"ఫెయిరీటేల్స్‌లో చెప్తారు చూడండి. ఎవడో మరుగుజ్జు వెధవ వాడిపేరు చెప్పుకోక పోతే రాణీగారి పిల్లాడిని తీసుకుపోతానని షరతు పెడతాడు! అలా మీ స్నేహితురాలి పేరు ఎవరికీ తెలీని వింతపేరా ?"

"ప్రియ పూర్తిపేరు ఖరహర ప్రియ !"

"వాట్ ?" అంటూ మోహన్ నోరు తెరిచి చూశాడు.

"ఖర.........హర.......ప్రియ....! అంటే గాడిదకి, దేవుడికి ఇష్టమైన వారా ?" అనడిగాడు.

గీత బుగ్గలు లొత్తలుపడ్డాయి.

"బాగుందండీ మీ వ్యాఖ్యానం ! అది ఒక రాగం పేరు ! ప్రియా వాళ్ల నాన్నగారికి సంగీతమంటే చాలా ఇష్టం.... అందుకని పిల్లలందరికీ రాగాల పేర్లుపెట్టారు.....వాళ్లు ముగ్గురికి అక్కచెల్లెళ్ళు, ఒక అన్నయ్యా.... చెల్లెళ్ల పేర్లేమిటో తెలుసా? బిలహరి, హరి కాంభోజి. వాళ్లన్నయ్య పేరు సారంగ."

"వా సామిరంగ ! ఇవేం పేర్లండి ?" అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చాడు మోహన్.

"అలా ఆశ్చర్యపోతారేం ? ఇంచుమించు ఆడవాళ్ల పేర్లన్నీ సంగీత రాగాల పేర్లే....వసంత, కళ్యాణి, శ్రీరంజని, లలిత, భాగేశ్వరి........."

"ఆ.......? మరి మీదో.......?"

"నా పేర రాగమేదీ లేదనుకోండి.....అయినా సంగీతంలో సగం భాగం నేనేగా.....?" అని వివరించింది గీత.

"మీరు చెప్పిన పేర్లన్నీ శ్రావ్యంగా ఉన్నాయి. ఎంచి, ఎంచి ఆయన ఇంత కఠోరమైన పేర్లు పెట్టాడేం......?"

"అవన్నీ మామూలు పేర్లేగా ? అవి పెడితే ఆయన సంగీతాభిలాష అందరికీ ఎలా తెలుస్తుంది. అవి రాగాల పేర్లని ఎవరు గుర్తుపడతారు ?"

"ఇప్పుడుమాత్రం నాకేం తెలిసిందిలెండి ?" అంటూ మోహన్ బుర్రగోక్కున్నాడు.

"సరేలెండి! జడ్జిచేసి కూర్చోపెట్టారు కదాని నిజంగానే సంగీతం వచ్చుననుకుంటున్నారు కాబోలు.! సంగీతం ఏమాత్రం తెలిసిన వాళ్లకైనా అవి రాగాల పేర్లని నిమిషంలో తెలిసిపోతుంది......"

"ఖర...హర....ప్రియ, బిలహరి, హరి కాంభోజి, సారంగ.......!" మోహన్ నాలుగు పేర్లు వరుసగా ఉచ్చరించి చూసుకున్నాడు చెవులకు ఎలా వినపడతాయో విందామని.

మోహన్‌కు ఒక సందేహం వచ్చింది.

"అందరికీ హరి ఉన్నది కదా, అబ్బాయి పేరిందుకు హైఫన్ లేకుండా వెడిపేశారు ?"

"అందరికంటె అబ్బాయే పెద్దవాడు.....వాళ్ల తాతగారి పేరు రంగయ్యట. 'సారంగ' అనిపెడితే తండ్రిపేరు పెట్టుకున్నట్టూ ఉంటుంది. తన సరదా తీరినట్టూ ఉంటుందని వాళ్ల నాన్నగారు 'సారంగ' అని పేరుపెట్టారట....వాళ్లేమో వైష్ణవులు......అందుకని హరి, రాగం కలిసివచ్చే పేర్లు పెట్టారు.........." అని వివరించింది గీత.

"కొంతమంది తల్లిదండ్రులు మరీ విడ్డూరంగా ఉంటారులెండి......" అని వ్యాఖ్యానించాడు చివరికి మోహన్.

"ఆ మాటకొస్తే మీ పేరుకూడా ఒక రాగమే. 'మోహన' ఎంత చక్కని రాగం అనుకున్నారు ?" మోహన్ని ఉడి[illegible]కదానికన్నట్టు.

మోహన్ [illegible]న్నాడు.

"సంగీతం పేరెత్తితేనే మా నాన్నగారికి వాంతి. నేనెప్పుడన్నా కులాసాగా పాడుకోబోతే ఆయన 'ఆ కూని రాగాలన్నీ కట్టిపెట్టి కుదురుగా ఏదైనా చదువుకో !' అని గసిరేవారు. చక్కని పాటలన్నీ ఆయనకి కూని రాగాలు.......ఖూనీ రాగాలు.......!"

గీత నవ్వింది.

"కొన్ని రాగాలు ఖూనీ రాగాల్లానే ఉంటాయిలెండి. ఖరహరప్రియ సంగతే తీసుకోండి...అదంటే నాకు ఎక్కడలేని చిరాకు........"

"ఈ మాటు ఆవిడ నాకు కనబడనివ్వండి చెబుతాను......" అంటూ బెదరించాడు మోహన్.

గీత లక్ష్యపెట్టలేదు.

"చెప్పండి ! నాకేం భయంలేదు....అదంటే ఎంత ఇష్టమో ఆ రాగం అంటే అంత రోత.....ఆ సంగతి దానికేంతెలుసు....ప్రియా, నేను క్లాసుమేటులం— ఒకే గ్రూపు....అదీ, నేను స్వంత అక్కచెల్లెళ్లలా మసులుకుంటాం......."

వెంటనే అడిగాడు మోహన్ "మీరూ, కళకు మల్లేనా ?" అని.

"పొండి ! మీరు మరీనూ........!" అని కోపగించుకుంది గీత.

"మీ ప్రియ కోసం మీరు వైజాగ్ వెళ్లిపోతారా మరి........?" అంటూ దిగులుగా చూశాడు మోహన్.

"వెళ్లాలనే అనుకుంటున్నాను....." అంది సీరియస్‌గా చూస్తూ.

"మరి....మరి.... ట్రాన్సిస్టర్‌కోసం ఎప్పుడు రాను ?"

గీత ముఖం ముడుచుకుంది.

"అవున్లెండి....! మీ తాపత్రయం ట్రాన్సిస్టర్ కోసంగాని నా కోసమా ఏమిటి ?"

మోహన్ పై ప్రాణాలు పైపైనే ఎగిరిపోయాయి....కాళ్ళు పట్టుకుంటే సత్యభామలా ఉద్దిపెట్టి తన్నితే? తను కృష్ణుడా ఏమన్నా నా తల బద్దలవకుండా బతికి బైటపడటానికి?.....ఎంత పొరపాటు జరిగిపోయింది! ఆడవాళ్లతో మాట్లాడేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి....!

"నన్ను నమ్మండి......! ట్రాన్సిస్టర్ మీరు వీధిలోకి గిరవాటేసినా అవసరంలేదు....అది సుధాకర్ మీకిచ్చాడని కళ వాడితో మాట్లాడటం

[illegible] అడిగితే బాగుంటుందేమో [illegible] అంది [illegible] అన్నారు.

వాళ్ళిద్దరి మధ్య అభిమానం.... బంధువులు కారు"

గీత కొద్దిగా నవ్వింది, మోహన్ మనస్సు కుదుట పడింది.

"మీరు వైజాగ్ వెళ్తే నేనూ మీ వెనకాతల వస్తాను....మీతోపాటు మా నాన్నగారుకూడా వస్తారా..........?"

మోహన్ దిక్కుముఖం చూసి గీత కిలకిలలాడింది.

"మీరేం బెంగపెట్టుకోకండి...నాన్నగారు వెళ్ళినా నేను వెళ్ళదలచుకోలేదు ... ఇక్కడే ఉంటాను...." అంది గీత సముదాయిస్తూ.

"అమ్మయ్య ! రక్షించారు !"

గీత చేతో వారిస్తూ రేడియోలోంచి వినిపిస్తున్న పాట వింటూ 'ఒంటిగా ఉయ్యాలలూగి తివా.....!' సూర్యకుమారి రికార్డు వేస్తున్నాడు... "ఈ రాగం నాకు భలే ఇష్టం.....!" అంది.

మోహన్ ఊ కొట్టాడు.

"ఏ రాగమో చెప్పుకోండి !" అంది గీత హాస్యంగా.

మోహన్ గుండెల్లో రాయిపడింది.

అరవాళ్ళ పేరుకాదుకదా ? అన్నో ! అయ్యుండదు.. అదాక ఇష్టంలేదని చెప్పిందిగా ? మరి ఏ రాగమై ఉంటుంది చెప్మా ?......

ఏదో గాలువ జ్ఞాపకంవచ్చి "బేగడ !" అన్నాడు మోహన్.

గీత కళ్ళు సంతోషంతో మిలమిల మెరిశాయి.

"కరెక్టు....! ఎలా పోల్చుకున్నారండీ......?" అంది గీత అతన్ని అభినందిస్తూ.

మోహన్ గుండెలు నిమురుకున్నాడు.

గీతకు బేగడంటే చాలా ఇష్టమని సుధాకర్ అతనితో చెప్పాడు. 'బేగడ మీగడలాంటి రాగం' అని చెప్పిందట ....సుధాకర్ అతను తెలిసినంతవరకు ఆవిడ ఇష్టాయిష్టాలేమిటో, ఆవిడ దగ్గర ఎలా మసులుకోవాలో అన్నీ వివరంగా చెప్పాడు....అన్నీ 'టిప్స్'........గీతకేం చెప్పడం ?

"నేనింక ఇంటికి వెళ్ళాలి. . . డాక్టర్ సుధాకర్ గారికివ్వాలి. . . నేను వూళ్ళోనే ఉంటాను. వీలు చూసుకుని వస్తుంటారు కదూ. . . ?"

"మీరు ఆ కోరటమే చాలు. నేను రాక పోవటం ఉంటుందా ?"

గీత బస్సులో ఎక్కేంత వరకు ఉండి ఇంటి దారి పట్టాడు మోహన్.

* * *

రాత్రి భోజనాలయ్యాక రామయ్యగారు జానకమ్మతో అన్నారు.

"జయమ్మ వైజాగ్ రమ్మని రాసిందిగా ? పిల్లలు, నువ్వు సెలవులంతా అక్కడ గడిపిరండి. . . జయమ్మ నీ మాట ప్రత్యేకంగా రాసింది కూడా. వదిన కొన్నాళ్ళు వైజాగ్ వచ్చి ఉంటే ఆరోగ్యం బాగు పడుతుందనుకుంటాను అని. . ."

"అయితే ఎప్పుడెళ్ళమంటారు ?" అడిగింది జానకమ్మ.

"నాకు రావటానికి వీలుండదు. . . నువ్వూ పిల్లలు వెళ్ళండి. . ."

"మీరు కూడా వచ్చి అన్నాళ్ళుండి వెళ్ళి" జానకమ్మ మనస్సులో మాట బైట పెడుతూ.

"నా వొళ్ళికి ఆ పట్నంపు లేవు లేవులే. కాంథ నంగా నువ్వు అడిగితే సరిపోతుంది. . ." అన్నారు రామయ్యగారు.

"సరే. . . ! ఎప్పుడు వెళ్ళమంటే అప్పుడే వెళ్తాను. నాదేం పోయింది ?"

"సుధాకర్ ఇంటి కెళ్ళాలని ఒకటే తొందర పడుతున్నాడు. రెండు, మూడు రోజుల్లో వెళ్ళా లంటే అంతా కలిసి వెళ్ళొచ్చు. సగం దూరం వరకైనా మీకు తోడుగా ఉంటాడు. . ."

జానకమ్మ సరే అన్నది.

తర్వాత కళ దగ్గర ప్రయాణం సంగతి ఎత్తితే "నాన్నగారు ఉండి పోతే నేనూ రాను. . ." అంది.

"అదేమిటే ? నువ్వు రాకుండా ఏమిటి ? బావ నిన్ను ఒకసారి చూసుకుంటాడు. . ." అంది జానకమ్మ.

"నన్నేం చూడక్కర్లేదు. . . ?" అని విరాకు పడింది కళ..

"పోనీ ? బావను నువ్వే చూద్దూ గానీలే ?" అంటూ నవ్వింది జానకమ్మ.

ఎలా చెప్పటం ? కళ హృదయం మూల్గింది. . వైజాగ్ వెళ్ళి తీరాల్సిందే ! అక్కడ బావ. . . మేనత్త. . . ! బావ, తనూ మొగుడూ పెళ్ళా లైనట్టు అంతా పరిహాసాలు ప్రారంభిస్తారు. . .

ఛీ! ఛీ! మేనత్తలకు కొడుకు లుండకూడదు ఉంటే చిన్న వాళ్ళుండాలి. . లేక పోతే బావ ప్రాణానికి బంకలా పట్టుకుంటాడు. . .

కళకు ప్రయాణం తప్పలేదు. గీత, ఉష మేమూ రామంటే రామన్నారు. నాన్నగారికి తోడుగా ఉంటా

"నేనూ ఉండి పోతానే అమ్మా ! లేకపోతే అక్కయ్యనెవరు చూసుకోగలరు ?" అంది ఉష.

"ఇన్నేళ్ళొచ్చి ఇంకా చూసుకోలేక పోతే ఎలా ? నన్ను చూసుకునే, వాళ్ళులా అద్దారు. . . . నువ్వు ఎక్కడికీ కదలవు. నాతో పాటు రావాల్సిందే. . . అదీ గాక నువ్వు నా దగ్గర లేకపోతే నేను పిలిస్తే పలికే వాళ్ళు ఉండరు ! మీ అక్కయ్య అందరికీ వచ్చి వండటానికి బద్ధకం. . . !" అంది జానకమ్మ.

అందర్లోకీ ప్రయాణమంటే సంబర పడింది చిత్ర ఒక్కతే. పచ్చ పచ్చని పొలాల మధ్య మెలికలు తిరిగే రోడ్డు, అటూ, ఇటూ తీవిగా నిలబడే కొండలు. . . కొండలపైన, రోడ్డు పక్కన పచ్చని చెట్లు. . . . చెట్ల నుండి తొంగి చూసే రంగు రంగుల పూలు. . . ఇష్టం వచ్చి నన్ని స్వప్నాలు నేసుకోవచ్చు అనుకుంది చిత్ర.

ప్రయాణం రోజున ఇంటికి తాళం వేసుకుని అంతా స్టేషనుకు బయల్దేరారు.

సుధాకర్ రామయ్యగారి దగ్గర సెలవు తీసుకున్నాడు. ఆయన "మమ్మల్ని మర్చిపోకుండా ఉత్తరాలు వ్రాస్తూ ఉండవయ్యా. ." అన్నారు. తర్వాత సుధాకర్ గీతతోను, ఉషతోను వెళ్ళొస్తానని చెప్పాడు. . . ఇంట్లో మనిషొకరు కొత్తగా దూర మవుతున్నట్టు ఇద్దరూ మనస్సులో బాధ పడ్డారు. . . .

రైలు కిటకిట లాడుతూ ఉంది. . .

రైలు కదిలేవేళకు రామయ్యగారు "కాస్త మా వాళ్ళను నువ్వు విజయవాడలో దిగి పోయేంత వరకు చూస్తూ ఉండు బాబూ !" అన్నారు.



అయిదు రేఖలు

జానకమ్మ "పిల్లలు ఒక్కళ్ళే ఉంటారు. . మీరు తొందరగా ఇంటికొస్తూ ఉండండి. . ." అని రామయ్యగారికి అప్పగింతలు పెట్టింది.

అమ్మాయిలిద్దరూ కయ్యాలాడుకోకుండా ఇల్లు జాగ్రత్తగా చూసుకోమని చెప్పింది.

రైలు ప్లాట్‌ఫారమ్ దాటేంత వరకూ ఉండి రామయ్యగారు, గీత, ఉష ఇంటికి తిరుగు ముఖం పట్టారు.

బెజవాడలో సుధాకర్ విడిపోవలసి వచ్చింది. ఎవరూ చూడకుండా చూసి "ఏం బావ ధ్యాసలో నన్ను మర్చిపోతావా ?" అనడిగాడు సుధాకర్ కళను భారంగా.

కళకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. . . మౌనంగా ముఖం మరోవైపుకు తిప్పింది.

జానకమ్మ, అమ్మాయిలతో చెప్పి సుధాకర్ ప్లాట్‌ఫారమ్ వదిలాడు. సుధాకర్ దూర మవుతున్న కొద్దీ కళ చెంపల మీద కన్నీళ్ళు చరచరా పరుగులు తీశాయి. . .

7

రైలు వైజాగ్ చేరుకుంటుందనగా శారద జానకమ్మ నడిగింది—

"స్టేషనుకు బావస్తాడమ్మా ? లేక పోతే మనమే వెతుక్కుంటూ వాళ్ళింటికి వెళ్ళాలా ?"

"వస్తాడమ్మా. . నాన్నగారు ఉత్తరం రాశానన్నారు !" అని చెప్పింది జానకమ్మ.

"బావ ఏమన్నా మారాడో లేదో ? ఇంకా పీలగానే ఉన్నాడో లేక బలిసాడో ?" అన్నది చిత్ర చేతులతో అభినయిస్తూ.

జానకమ్మ నవ్వింది. శారద నవ్వింది. . . . కళ మాత్రం తన ధ్యాసలో తానున్నది.

రైలు వైజాగ్ చేరుకునే సరికి సాయంత్రం అయిదు దాటింది. కిటికీలో నుంచి ప్లాట్‌ఫారమంతటినీ కలయ జూస్తూ "బావ వచ్చినట్టు లేడమ్మా !" అన్నది శారద.

రైలు పూర్తిగా ఆగక ముందే కూలీలు పెట్టెలోకి దూరబడి గబగబా సామాన్లు చేతుల్లోకి తీసుకుంటున్నారు. ప్రయాణీకులు సందడిగా, సంతోషంగా క్రిందకు దిగి సామాన్లన్నీ సరిగా ఉన్నాయో, లేవో సరి చూసుకుంటున్నారు. వాళ్ళను రిసీవ్ చేసుకోవటానికి వచ్చిన వాళ్ళు ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేస్తున్నారు. ప్లాట్‌ఫారం కలకలలాడుతున్నది.

జానకమ్మ శేఖర్ కనబడక పోయేసరికి ఆయోమయంగా చూస్తూ నిలబడింది.

"రావేస్తాడేమో. . . కాస్సేపు చూద్దామా ?" అన్నది ఆఖరికి.

"నువ్వు ముందు కిందికి దిగి నించో అమ్మా. . సామాన్లు దింపేద్దాం. . ." అంది కళ.

జానకమ్మను చెయ్యిపట్టి క్రిందకు దింపింది శారద. భుజానికి ఎయిర్ బేగ్ తగిలించుకుని, చేత్తో ప్లాస్టిక్ బుట్ట పట్టుకుని తనూ దిగింది. . కళ చిత్ర సాయం పట్టి రెండు పెట్టెలూ క్రిందికి దించారు. అందులో ఒకటి ట్రంకు పెట్టె, మరో

కటి తోలుపెట్టెలు రెండూ పెద్దవిగా, బరువుగా ఉన్నాయి. అందులో ట్రంకు పెట్టె మరీని. . . క్రిందకు దించాక కళ, చిత్ర ఎర్రగా కంది పోయిన అరచేతులను ప్రూదుకున్నారు. నిమిషంలో ప్లాట్ ఫారం ఖాళీగా నిలబడింది. అంతా ఎవరి దారిని వారు వెళ్ళారు. . .

"దాహంగా ఉన్నది. . ." అంది కళ జానకమ్మతో.

"నేనూ వస్తాను పద. . . అలా వెళ్ళి మంచి నీళ్ళు తాగొద్దాం. . ." అని బయల్దేరింది చిత్ర.

కళ, చిత్ర వెళ్ళిన కాస్సేపటికి గళ్ళచొక్కా, తెల్ల పంట్లాం, నల్లని ఛాయ, ఒక మాదిరి పొడుగు —సన్నగా, చలాకీగా కనబడే ఆకారం ఆదరా బాదరా పరిగెత్తుకుంటూ జానకమ్మ, శారద నిలబడి ఉన్న చోటికి వచ్చింది.

"అత్తా ! ఎలా ఉన్నావ్ ?. . . వెధవ రైలు ! రోజూ ఆలస్యంగా వస్తుంది కదాని ఈ రోజు కాస్త ఆలస్యం చేస్తే మామూలు టైమ్‌కే వచ్చేసింది. హాల్లో కళా ! కులాసా ? బాగా నల్లబడి పోయావే?"

మంచి నీళ్ళు త్రాగి తిరిగొస్తున్న చిత్ర బావ మాటలు విని అంత దూరం నించే కిలకిలలాడింది.

దగ్గరకొచ్చి "బావా ! నీ బుద్ధి నీ మాత్రం ఎదగలేదు ! అయిదేళ్ళ క్రితం చొక్కా పరికిణీ వేసుకున్నదని ఇంకా అలానే ఉంటుందనుకున్నావా? అది కళ కాదు శారద. . . ఇదీ కళ !" అంటూ తన వెనకాలే నిలబడ్డ కళను చెయ్యిపట్టి ముందుకు లాగింది.

శేఖర్ కళను చూసి వెంటనే మళ్ళా శారద కేసి విస్మయంగా చూపులు సారించాడు.

అయిదడుగులకు మించని ఎత్తు, చామన ఛాయ, చెంపకు చేరడేసి కళ్ళు, పొడవైన ముక్కు,

అయిదు రేళ్ళు

సన్నగా విడిపోతూ చిరునవ్వు చిందించే పెదాలు సున్నగా మెరిసే చెంపలు. . . అందమైన కోల ముఖంలో చక్కని దోసగింజ బొట్టు. . . ముదురు నీలం పట్టు పరికిణీ, తేలిక నీలం జాకెట్టు, దాని మీద వయ్యారంగా జారుతున్న నీలం నైలాన్ వోణీ. . వెనక నుండి ముందుకు కొద్దిగా తొంగి చూస్తున్న వాలు జడలోని పూలు. . అందమైన పదహారేళ్ళ పడుచు. . . !

సన్నగా బాజాగ్గా రెండింతలు పెరిగి పోయింది బాపురే ! మునుపటి శారద కాదు !

కళ ఫకాలుమంది.

"బావా ! పూచ పట్టుకుని నిలబడు. . . . కళ్ళు తిర్గి కమ్మి కింద పడిపోగలవు !"

శేఖర్ విస్మయం నుండి తేరుకునే సరికి కళ కూలీలను పిలుస్తున్నది. . . మరదళ్ళు కాదు పడుగళ్ళు అనుకున్నాడు శేఖర్. . .

ఉన్నవి నాలుగు సామాన్లు. అందులో రెండు చేతో మోసుకు పోయేనే. . .

"పేటికి కూలీ ఎందుకు ? బోలెడంత అడుగు తాడు. . . !" అన్నాడు శేఖర్ క్రిందికి వంగి తోలు పెట్టె మీద చెయ్యేస్తూ.

"మరి మనమే నెత్తిని పెట్టుకుని పోదా మంటావా ?" అని నవ్వింది చిత్ర.

కూలీవాడు పెట్టెలు మీది కెత్తబోతుస్నం తలో "ఎంత కావాలో ముందే అడగవోయ్ ! మళ్ళా ఆనక పేచీ పెడతారు. . . మీరేం సామాన్యులు కారు. . . !" అంది జానకమ్మ ముందు జాగ్రత్తతో.

"పెడడబ్బులకు తేరమేమిటమ్మా ?. క నా అట్ని ! ఇలా బరువుగా ఉన్నాయ ? మూడు పావలా ఇవ్వ య్యండమ్మా. . ." అన్నాడు కూలీ నెత్తిమీద పెట్టెలు పెట్టుకుంటూ.

"హెడ్‌లోడ్‌కి పావలాయే కదయ్యా ! నీ ఆశకు అంతున్నట్టు లేదు. . . దించు ! దించు !" అని అగుపులాడాడు శేఖర్.

"సరే ! అర్థరూపాయి వేసుకోండమ్మా. . ." అంటూ కూలీ సామానుతో వెళ్ళబోతున్నాడు.

"పావలా కొస్తేరా, లేకపోతే కింద పెట్టి వెళ్ళు! మేమే తీసుకు పోగలం. . ." అన్నాడు శేఖర్ కూలి వాడిని బెదిరిస్తూ.

కూలివాడు కోపంగా చూస్తూ "అలాగే ఎత్తు కెళ్ళవయ్యా ? మా కడుపులు కొట్టి ఈ బాబు మేడలే కట్టుకుంటాడో, మిద్దెలే కట్టుకుం టాడో ? పావలా డబ్బులకాడ మొకం చూసుకుంటు న్నాడు. . ." అంటూ ధభీమని వాటిని కింద పడేసి వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

జానకమ్మ నొచ్చుకుంది.

"వీడి నోరు పడిపోను. . . ! విషాకరంగా ఎన్ని మాటలన్నాడు ?" అంది బాధ పడుతూ.

"నువ్వేరుకో అత్తా ! ఏ కూలీ వాడూ అక్కర్లేదు. . . ఎవరో ఒకళ్ళు నాతో రండి. . . రెండూ ఒక్కసారే మోసుకెళ్ళటం కష్టం. . . ఒక పెట్టె రిక్షాలోకి చేరవేసాక మరొకటి తీసుకురావచ్చు. ." అంటూ తోలు పెట్టె చంకలోకి తీసుకున్నాడు శేఖర్.

చిత్ర శేఖర్ వెంట వెళ్ళింది.

బైట రెండు, మూడు జట్కాబళ్ళు, నాలు గైదు రిక్షాలు ఉన్నాయి. రిక్షాలు, బళ్ళవాళ్ళు శేఖర్‌ను చూడగానే గబగబా పరిగెత్తుకుని వచ్చారు. ఒక రిక్షావాడు ఇటు, మరొక జట్కావాడు అటు పెట్టెను పట్టుకు లాగారు. . .

"రిక్షా ఎక్కండి బాబు. . ! సామాను రిక్షాలో పెట్టేస్తాను. . ."

"జట్కాలో ఎక్కండి బాబు ! ప్రిరం తీసు కెళ్ళి పోతాను. . ." తోలు పెట్టె కాస్తా ఇద్దరి మధ్యా అప్పడంలా అణిగి పోతున్నది.

"వెళ్ళండి ! వెళ్ళండి !" అంటూ శేఖర్ ఇద్దరి చేతుల్ని త్రోసి పారేశాడు.

"తోలుపెట్టె కాస్తా ఎలా నొక్కుకు పోయిందో!" అంది చిత్ర బాధగా తోలు పెట్టెను సరిచేస్తూ.

శేఖర్ పెట్టె క్రిందికి దించి "నువ్విక్కడే ఉండి చూస్తుండు. . . నేనా పెట్టె మోసుకొస్తా. . ." అని చెప్పి లోపలికెళ్ళాడు.


శేఖర్ ప్లాట్‌ఫారం మీది కొచ్చేసరికి జానకమ్మ సిమెంటు బెంచీ మీద కూర్చుని ఉంది. కళ, శారద ప్లాట్‌ఫారం కొలుస్తూ నిలబడ్డారు.

"ఇంక పదండి. . . !" అంటూ శేఖర్ ట్రంకు పెట్టె మీది కెత్తబోతే అది లేవలేదు. . . ముగ్గు రమ్మాయిల బట్టలు మోస్తున్న పెట్టె కాబోలను కున్నాడు శేఖర్. . .

"మరో పావలా వాడి ముఖాన పారేస్తే వాడే తిప్పలు పడేవాడు. . . పాపం ? ఇప్పుడు బావ పత్తు వెంతో తెలిసి పోయింది. . ?" అంది కళ పరిహాసం చేస్తూ.

జానకమ్మ కూలీ వాడెవడైనా కనబడతాడేమోనని అటూ, ఇటూ చూసింది. నీలం చొక్కా వేసుకున్న వాడు ఒక్కడు కూడా కంటికి కనబడలేదు.

కళ మాటలతో రోషం వచ్చి శేఖర్ బలవం



అయిదు రెళ్ళు

తంగా పిల్లను తీసి చంకలో పెట్టుకున్నాడు.

బరువుతో క్రిందికి జారిపోతున్న పెట్టెను ఎగదోసుకుంటూ భారంగా అడుగులు వేస్తున్న శేఖర్‌ను చూసి జానకమ్మ "ఎవరన్నా సాయం చేయండి !" అంది.

కళ తన అరచేతులొకేసి మరోక మాటు చూసు కుంటూ "నేను పట్టలేను బాబు ! నా చేతులు చూడు ఎలా కందిపోయాయో ! అయినా ప్లాట్ ఫారమ్ ఈ కొన నుంచి ఆ కొనవరకు ఇద్దరం పట్టుకుని మోసుకెళ్తే చూసే వాళ్ళంతా వీళ్ళ కింత పిసినారితనం ఏమిటని నవ్వుకోరూ ?" అంది బుంగ మూతి పెడుతూ.

శారద మాట్లాడకుండా పెట్టె ఇవతల పక్క హాండిల్ పట్టుకుంది. శేఖర్ వద్దంటూనే అవతల పక్క పట్టుకుని ముందరకు వెళ్ళాడు.

అంతా ఇవతల కొచ్చేసరికి రిక్షావాళ్ళు, జట్కా వాళ్ళు హోరా హోరీగా దెబ్బలాడుకుంటున్నారు. ఒకరి బేరం మరొకరు పాడుచేశారని తిట్టుకుంటూ, శేఖర్‌ను చూడగానే పోట్లాట మానేసి మూక్కుమ్మడిగా పరుగెత్తుకుని వచ్చి చుట్టు ముట్టారు.

"దాబా తోటకు వెళ్ళాలి. . ఏం కావాలోయ్ ?" అని అడిగాడు శేఖర్.

"చెరొక అర్ధరూపాయి ఇచ్చెయ్యండి బాబూ! రెండు రిక్షాల్లో తీసుకు పోతాం. . ." అన్నాడో రిక్షావాడు.

అయిదుగురికి రెండు రిక్షాలేం చాల్తా యను కున్నాడు శేఖర్. జానకమ్మ కూర్చున్న రిక్షాలో ఆవిడొక్కతికే స్థలం సరిపోదు. సన్నంగా ఉన్నా సూత్రం రిక్షాలో ఇద్దరు పెద్ద వాళ్ళకు మించి కూర్చోవటానికి స్థలం ఏం ఉంటుంది ? తను జానకమ్మ పక్కన ఎలాగో అవస్థ పడి కూర్చున్నా ముగ్గురక్క చెల్లెళ్ళు ఒకే రిక్షాలో రావటానికి ఒప్పుకుంటారో లేదో ?

మోహన్ ఆ ఒక్కటేసేపు ఆలోచించక ముందే జట్కావాడు "అయిదుగురు మనుషులు, సామాను రెండు రిక్షా లెలా సరిపోతాయ్ ?. . . నా బండి క్కండి బాబు . . . అంతా ఒక దాన్లోనే కూర్చోవచ్చు" అన్నాడు.

వాడి సలహా శేఖర్‌కే కాదు జానకమ్మ, అమ్మా యిలు కూడా నచ్చింది.

"ఎంత కావాలంటావ్ ?" అనడిగాడు శేఖర్.

"పదణాలు ఇవ్వండి బాబూ !" అన్నాడు జట్కావాడు పెట్టె చేతిలోకి తీసుకుంటూ.

"దగ్గరే కదయ్యా— అర్ధ రూపాయికంటె ఎక్కువివ్వను. . . వస్తేరా లేకపోతే మాని !" అన్నాడు శేఖర్.

"నాకు గిట్టుబాటు కాదు బాబూ ! రిక్షాల్లో ఎల్తే మీకు ఇంతకన్నా ఎక్కువే అవుద్ది. . . . బేరమాడుబుంకేటి బాబు అలా గీసి గీసి బేరమాడతారు ? మీలాటి మకరాజులు దయుంచక పోతే మా బతుకు లెలా బాబూ ?" అన్నాడు బతిమాలుకునే ధోరణిలో బండివాడు.

ఆ మాటా నిజమే ? రిక్షావాళ్ళు ఎంత బేరమాడినా ఆరణాలకు తక్కువకు ఒప్పుకోరు. అదీ గాక రెండు రిక్షాలు కావాలి. . . జానకమ్మ ఇప్పుడైతే బండిలోనే వెళ్తే బాగుంటుందనుకున్నాడు అర్థశాస్త్రం అధ్యయనం చేసిన శేఖర్.

"ఏమంటావత్తా ?" అనడిగాడు జానకమ్మకేసి చూస్తూ.

"సామాను బండిలో పెట్టమను. . ." అంటూ జానకమ్మ బండి దగ్గరికి వెళ్ళింది. బండివాడు సామాను ముందువేపు సర్ది బండి పట్టుకున్నాక జానకమ్మ రెండు చేతులతో బండి పట్టుకుని లోపలికెక్కింది. అమ్మాయిలు ఎక్కాక వెనకాతల పూచ అడ్డంగా తగిలించి శేఖర్ బండివాడి పక్కన కూర్చున్నాడు.

తోవంతా బండివాడు "నైకిరండి, బండి వెనక బరువుగా ఉంది. ." అంటూ పాట పాడుతూనే ఉన్నాడు. ఎంత జరిగినా ఇంకొంత జరగమంటూనే ఉన్నాడు. మధ్యమధ్యలో గుర్రాన్ని కమ్చీతో రెండు మూడు దెబ్బలు కొట్టి పరిగెత్తిస్తున్నాడు. కమ్చీ కర్రను చక్రాలకు తగిలించి టకటక లాడిస్తు న్నాడు. . నందు సందులన్నీ తిరిగి బండి ఇంటికి చేరుకున్నది.

గుమ్మంలో నిలబడి ఎదురు చూస్తున్న జయమ్మ జానకమ్మ బండిలో నుండి దిగి దగ్గరకు రాగానే "వదినా ? కులాసా ?" అంటూ నవ్వు ముఖంతో ఆప్యాయంగా పలకరించింది జానకమ్మ మీద చేతులేస్తూ.

బండివాడు సామాను తెచ్చి ఇవతల వరండాలో పెట్టాడు. కళ తన వానిటీ బ్యాగులో నుంచి డబ్బు తీసి వాడిచేతిలో పెట్టబోతూ ఉంటే "ఉండవే ! వాడిస్తాడులే. . . కళారా !" అంటూ పిలిచింది జానకమ్మ.

"ఏమే కళా ! పరీక్షలు బాగా రాశావా ? శీలా ఊసే రాలేదేం ?. . చిత్రా ! ఎలా ఉన్నావే ?. . . ఓహో ! శారద బాగా పొడుగయ్యిందే ?" అంటూ వరసగా అందరినీ పలకరించింది జయమ్మ.

భౌ, భౌ మని కుక్క అరవటం విని అంతా అటుకేసి చూశారు. దాని పలకరింపు కాబోలు అది! తెలుపు, గోధుమరంగు కలగా పులగంగా ఉన్న రంగు, మెడలో ఒక పటకా, దాని మీద 'ఎస్' అనే అక్షరం —మురికిగా కనబడుతున్న కుక్కను గొలుసుతో స్తంభానికి కట్టారు. . .

"పూర్వ కుక్కను పెంచుతున్నావా బావా ?" అని పగలబడి నవ్వింది చిత్ర. అంతా కిలకిల లాడారు.

శేఖర్‌కు కష్టమేసింది. అయినా పైకి నవ్వుతూ "పూరకుక్కని ఎవరు చెప్పారు ?" అన్నాడు.

"ఒకళ్ళు చెప్పేదేముంది ? దాని ముఖమే చెప్తుంది. . ." అంది కళ వెక్కిరింతగా.

"పో, పో ! ఇది నా ఊర్వశి !" అంటూ శేఖర్ కుక్క పిల్లను చేతిలోకి తీసుకుని ముద్దు పెట్టు కున్నాడు.

జయమ్మ నవ్వుతూ "వాడికాకుక్కంటే పంచ ప్రాణాలు. పొద్దున్న లేవగానే దాని కి ముందు

కాని సోడాకాని వాడు తాగడు. ... అంది.

"బావకు ఇంత భూతదయ ఉంటే ఇక్కడే ఉండొచ్చు. ఊళ్ళో ఊరకుక్కలన్నీ మీ ఇంట్లోనే చేరగలవు జాగ్రత్త !" అని కొంటెగా హెచ్చరించింది చిత్ర.

శేఖర్ సిమెంటు బెంచి దొడ్లో ఒక మూలగా పెట్టాడు. అందరితోపాటు పెరట్లోకి దారి తీస్తున్న శారదను చటాలున చెయ్యిపట్టుకు లాగుతూ "మాట్లాడకూడదా ?" అనడిగాడు శేఖర్ మెల్లిగా.

శారద కాస్త కోపంగానే జవాబు చెప్పింది.

'నన్ను మర్చిపోయావు కాని ఏం మాట్లాడాలి...?'

చిన్నతనంలో అక్కయ్యలతోపాటు తనూ చేరి బావతో కలిసి ఆడుకున్నది. చిన్నది కాబట్టి అందరూ కలిసి ఆటల్లో తననే ఎక్కువ ఏడ్పించేవారు. అందులో మరీని.....అలాంటిది ఇప్పుడు అందరినీ జ్ఞాపకం ఉంచుకుని తన్ను మర్చిపోతే.....?


"మరి నువ్వు అమాంతం పెరిగిపోయి వరికంకిలా, ఓణీలతో చక్కనిచుక్కలా తయారై వస్తే నేనెలా పోల్చుకోనూ ?" అంటూ సంజాయిషీ చెప్పుకున్నాడు శేఖర్.

శారద సిగ్గుపడి "పో బావా !" అంటూ పారిపోయింది.....


సుధాకర్ గుంటూరు వెళ్ళాక వాళ్ళ నాన్నగారు ఒకటిరెండు సార్లు పెళ్ళిమాట ఎత్తారు. కళ సంగతి చెప్పుదామని నోటిదాకా వచ్చిందికాని బావ గాడు జ్ఞాపకం వచ్చి నోట్లోనే దిగమింగుకున్నాడు సుధాకర్. వాడే స్వయంగా లేనప్పుడు మనమెందుకు తొందరపడటం అన్నట్టుగా ఆయనా ఊరుకున్నారు. తర్వాత అడిగినప్పుడుకూడా సుధాకర్ తన మనస్సులోని సంగతి విప్పిచెప్పలేకపోయాడు.

మద్రాస్ వెళ్ళినప్పుడు సుధాకర్ మనిషి, మనస్సు రెండింటినీ పట్టుకెళ్ళాడు. తీరా తిరిగొచ్చినప్పుడు ఒక్క మనిషి మాత్రమే వచ్చాడు. మనస్సు కళతోపాటు విశాఖపట్నం చేరుకున్నది. ఇదివరకెప్పుడూ ట్రాన్సిస్టర్ పట్టుకు వదిలేవాడు కాదు. ఇప్పుడు దాన్నిచూస్తే, కళకూ, తనకు వచ్చిన కలహం జ్ఞాపకం వచ్చి గుండె కలుక్కుమంటున్నది. ఆ కలహానికి ముగింపు చిరకాలపు ఎడబాటేనా ? యాంత్రికంగా పనులు చేసుకుపోతున్నా సుధాకర్ మునుపటిలా హుషారుగా ఉండలేకపోతున్నాడు. కళను గురించి గంటల తరబడి ఆలోచిస్తూ కూర్చుంటున్నాడు. కళను మర్చిపోలేడు, కళ భావనాలోకంలో మర్చిపోలేడు..... కళ కమ్మని కల్తే కళ ద్వారా పీడకల ! ఆ కమ్మని కల ఇచ్చే ఆనందం కన్నా ఈ పీడకల ఇచ్చే బాధే అధికంగా ఉంది ......

(సశేషం)



ఆల్బో-సాంగ్
అన్ని వయసుల
వారికి ఆదర్శక బలవర్థకం
మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు, యువకులకు కూడా పటిష్ఠమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూ కూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు
ALBO-SANG
FOR POORLY AND IMPROPERLY NOURISHED BABIES AND ADULTS
Manufactured by J. & J. DeChane Residency Road Hyderabad (Dn.)
జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).



మీరు పొందగలరు......
ఒక జీవితకాలపు స్వేచ్ఛాపూర్వక
కుట్టు పనిని, ఒక జీవితకాలపు
సింగర్* సర్వీసు, ప్రతి
మెర్రిట్* సూయింగు
మిషనుతో
మీకు అతి సమీపంలో గల అధరైజ్డ్ సింగరు వర్తకుని వద్దగాని, షాపులో గాని, సింగర్ హైర్ పర్చేజ్ పథకం క్రింద మెర్రిట్ కొనండి
మెర్రిట్ మీకు సంతుష్టినిస్తుంది— తేలికైన స్పీడు కంట్రోలు, మెత్తగా, నిశ్శబ్దంగా దానినడకా... టెన్షన్ కంట్రోలు సుభిక్షితా మిమ్మల్ని సంతోష పరుస్తాయి. దానికి కారణం... మెర్రిట్ దృఢమైనదైనా సున్నితంగా బేలన్సుచేయబడింది.
మెర్రిట్ కొనడంలో మరో లాభం కూడా వుంది...ఏ సింగర్ షాపునుంచి అయినా, వర్తకునినుంచి అయినా ప్రఖ్యాత సింగర్ సర్వీసు మీకు సర్వదా లభిస్తుంది.
MERRITT
SINGER SEWING MACHINES
సుమెక్ ఆర్ట్ నిట్టర్ ఆటోమెటిక్ హాండ్ నిట్టింగు మిషన్స్
మెర్రిట్ టేబిల్ & సీలింగు పంఖాలు
మెర్రిట్ ఎలెక్ట్రిక్ ఐరన్
* సింగర్ కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు

వెల్లువ

18 వ పేజీ తరువాయి

ఉన్నాయ్. ఎక్కడో గుట్టల్లోన విరిగిన అల తాకిడి జల సమూహపు శబ్దం ఇక్కడికి వినవస్తోంది. ముందు సత్యవతి వెనక సన్యాసి నడుస్తున్నారు.

రేవు చేరుకునేసరికి మసక మసగ్గా వెలుగొస్తోంది. వానజల్లు ఎక్కువయింది. ఒడ్డున ఉన్న పడవ చెక్కలు చచ్చిపడి ఉన్న తిమింగలాల్లా ఉన్నాయి. రేవు దగ్గర మరెవ్వరూ లేరు. "దొంగ ఎధవలు ఒక్కడూ వాయాళ రానేదు—" సన్యాసి, కసిగా తిట్టేడు.

ఇద్దరూ, పడవల్ని తప్పించుకుంటూ ముందకి సాగిపోయేరు.

ఈ ఏళ మరి నేనెల్లడం గాదేంటి కొంపదీసి— నాను ఎప్పుడు సవుద్రంలో కెళ్ళాలనుకున్నా ఎల్లి తిరినాను. నా పడ వుండేది. మనుసులుండేవారు. ఈ యేలేటవుద్ది సెప్మా— ఈ తుపాను నా పనికి అడ్డు తగులుద్ది గావాల. పడవనేకపోడమొచ్చింది సిక్కు. ఎవడి పడవా యొళ్ళదేమో. మువుద్రంకి నామీద పేమనేదా— ఆ గంగమ్మ తల్లికి కరుణ నేదా ?

మరికొంత దూరం పోయేసరికి, దూరంగా నీడల్లా, మూడు మానవాకారాలు కదులుతున్నట్టు నిపించింది. సన్యాసి సంతోషం పట్టలేక ఒక పొలికేక పెట్టేడు. "సెంద్రులూ ! నువ్వేట్రా"! ఆ నీడల నించి జవాబులేదు. "ఒరే సెంద్రులూ ! నిన్నే నేన్—" జవాబులేదు— సన్యాసి వేగంగా అడుగులు వేసుకుంటూ ఆ ముగ్గుర్నీ సమీపించేడు వాళ్ళు ముగ్గురు జాలర్లు— దగ్గరికి వెళ్ళి దీపపు వెలుగులో వాళ్ళని చూసేడు. తెల్సిన ముఖాల్లానే ఉన్నాయి. "సవుద్రం మీదకేనా ?" సన్యాసి ఆత్రంగా అడిగేడు— వాళ్ళు మాట్లాడలేదు. అవునని తలమాత్రం వూపేరు. "నానూ మీతో ఒస్తాను"— సన్యాసన్నాడు— సరేనన్నట్టు ముగ్గురు తలలూచారు. సన్యాసికి ఏనుగంతబలం వచ్చింది. బంగారంచేప జ్ఞాపకమొచ్చింది. ఇయాళ పట్టేంది బంగారమవుద్ది.

నలుగురూ కల్సి పడవ రెండు చెక్కల్నీ తెచ్చి అలలకి తగిలేటట్టు ఉంచేరు. వాటిని ఒకటిగా చేర్చి, చేకుతాడుతో బిగించి కట్టారు. పని పూర్తయింది. వలని పడవలో వేసారు.

"నువ్వింటికిపోయి తొంగోయేగుంటా ! ఈ వానలో నిలబడబాక—జొరమొస్తాది." పడవని సముద్రంలోకి తొయ్యబోతూ సన్యాసన్నాడు

"అట్టే దూరమెల్లకు— యోగం తిరగొచ్చి" సత్యవతి అంది.

పెద్ద కెరటం విరిగింది— కెరటం వెనక్కి పడవ, అలలమించి లేచిపడుతూ, వెనక్కొస్తోంది కాని, ముందుకు పోవడములేదు— చేతులు మరలా తిప్పుతూ, తెడ్లతో నీటిని తోస్తూ పడవని పోనిచ్చేందుకు నలుగురూ ప్రయత్నిస్తున్నారు. సముద్రం పోనివ్వనంటోంది. గాలి పోనివ్వనంటోంది— రెండూ వద్దంటున్నాయి.

"నాకాడే నీ సరసాలు? నీ సంగతంతా నాకు బాగా ఎరికలే. రెండ్నెల్లయిపోయినాది— సన్నాసి నేకపోయేడు — నీకు పొగరెక్కువయిందే... — ఈడ్నీ అడ్నీ మరిగినావు— ఆళ్ళంతా నీకు గులాములయ్యాన్ సన్నాసొచ్చినాడే దొంగ నంజా— నా దగ్గర తీసిపేట్టలేని యేసాలు."

పెద్ద కెరటం విరిగింది.

అహ్హా ! పొగరు ! తగ్గు తగ్గూ— నాకాడియేషాలేం దొబ్బేవ్— సూడూ ! రెండు నెలల్లె పోనాదే— నిన్ను సూడనేకపోనానని, దినదినం పేణం కొట్టుక పోనాదనుకో ! ఈ సన్నాసిగాడిమీద ఎందుకే కోపం ? నువ్వు నా పేణానివే— నువ్వునేకపోతే నాను బతకనేనే— ఆ సంగతి నీ కెరికే. నీ సన్నాసొచ్చేడే నీ సన్నాసి......అప్పుడే మరిసిపోనావా ?

పడవ అలలని దాటింది.....తెరచాప ఎత్తేరు. గాలివాలుకి పట్టేరు. పడవ రివ్వుమని ముందుకి పోతోంది.

"మా యమ్మో ! నా తల్లో ! నా బంగారు బొమ్మో !

పడవ దూరమైంది. ఆ జల్లులో, వానలో మరి కనిపించలేదు. సత్యవతి ఇంటిముఖంపట్టింది.

సూర్యుడు పడమటి దిశ వాలగానే, గొడుగు వేసుకుని సత్యవతి రేవుకు వచ్చింది. సముద్రంకేసి చూస్తూ నిల్చుంది.

వర్షం పడుతూనే ఉంది. అలలు కబంధుడి హస్తాల్లా, తీరాన్నంతా ఆక్రమించుకుందుకి ముందుకి ఎగసి వస్తున్నాయి— సముద్రం, ఆకాశం, కల్సిపోయేయి. క్రమేపీ వెలుగు పోయింది. చీకటి పడింది. సత్యవతి కూచోనే ఉంది.

నలుగురు జాలర్లు అలా ఒచ్చేరు. అందులో పైడయ్య ఒకడు. పైడయ్య అన్నాడు. "పాకకి పద— ఎంతకని కాసుక్కూకుంటావ్ ? ఆళ్ళే ఒస్తార్లే !"

సత్యవతి ఉలకలేదు— పలకలేదు.

"మనూర్నించి యాడూ ఈయాళ పోనేదే ? ఆ ముగ్గురూ యారు గందా ?" ఒకడు ప్రశ్నించాడు. దానికి జవాబులేదు.

ఆ నలుగురూ, ఆమెని ఇంటిముఖం పట్టించేదానికి ప్రయత్నించారు. లాభంలేక, వాళ్ళే ఇంటిముఖంపట్టేరు.

అర్ధరాత్రయింది. తెల్లవారింది. సత్యవతి అలానే కూర్చుంది.

పేటనించి అందరూ వచ్చేరు. సముదాయించేరు. అన్నం తినమన్నారు. ఇంటికి రమ్మన్నారు, సత్యవతి అలానే కూచుంది సముద్రం కేసి చూస్తూ.

మధ్యాహ్నమయింది— సాయంత్రమయింది— రాత్రయింది— తెల్లవారింది. వర్షం కుండపోతగా పడుతూనే ఉంది. అలలు విలయతాండవం చేస్తూనే ఉన్నాయి. చరాచర ప్రపంచాన్ని కబళించేటంత ఆకలితో గాలి వీస్తూనే ఉంది. సత్యవతి అలా కూచోనే ఉంది. ఆమె నిరీక్షణకి అంతులేదు. ★

హృదయ కుసుమాలు

23 వ పేజీ తరువాయి

కరవూ, కడుపు తీపీ లేకపోతే కడుపున కన్న వాళ్ళంతా ఏమై పోతారు. పెరిగి పెద్దదాన్నయి పందొమ్మిదేళ్ళ పైబడ్డ, అమ్మ వాత్సల్యంతో, ఆదరణతో, ప్రేమతో, కన్నతల్లి కరుణారసమయమైన చల్లని చూపులతో, ఆనందాన్ని తృప్తిని అనుభవిస్తుంటే, బాబు, అక్కయ్య కొడుకు కన్న తల్లిని దూరం చేసుకున్నాడు. వాడికి పెద్దయాక నయినా కన్న తల్లి ప్రేమ ఏం తెలుస్తుంది. ఎట్లా తెలుస్తుంది. మా అమ్మ ఇట్లా ఉండేదని అక్కయ్య ఫోటో చూపించి బావ చెప్పినా వాడికా మాతృప్రేమానుభూతులు ఎట్లా తెలుస్తయ్యి. బావ పెళ్ళి చేసుకోకుండానే జీవితం గడుపుతారా ? ఒకవేళ చేసుకుంటే_ఎవర్ని పెళ్ళి చేసుకుంటారు. ఆ పరాయింటి పిల్ల ఈ పసివాడ్ని ఆదరణగా చూస్తుందా ? వాడి గతి ? సుభద్ర రాసినట్లు, కని పెంచి, మాతృప్రేమ తెల్సిన ఆ పసివాడి నాయనమ్మే వాడికి నీళ్ళు పొయ్యలేక, పాలు పట్టలేక వాడి పోషణ చెయ్యలేక విసుక్కుంటే, ఆ వచ్చిన పొరుగింటి పిల్ల వాడిపోషణ చేస్తుందా ? ఏమిటో ? నా ఆలోచనలు నాకే అర్థం కాలేదు. కడుపులో ఎక్కడో ఒక మూల అర్థం కాని అనుభూతి కలిగింది. ఆ పసివాడి పోషణ భారం నేను వహిస్తే ? ఎట్లా ? వాడిక్కడికి తీసుకు రావాలా ? బావ ఒప్పుకుంటారా ? నా ఆలోచనలు నాకే అంతు పట్ట లేదు.

" బావకు ఉత్తరం రాయు రాదుటే సీతా " అన్నది అమ్మ. అప్పటికి గాని మళ్ళీ నేను తేరుకోలేదు.

" బావకు మనం ఉత్తరం రాయటమెందుకమ్మా"

" పసి వాడ్ని చూడాలని ఉందే "

" చెట్టంత కూతురు పోయిన దుఃఖాన్ని దిగమింగి ఆ పసి వాడ్ని చూట్టానికి వెళతావా అమ్మా. కన్న తండ్రికి వాడి బాధ్యత లేదూ."

" మగవాడు అతనేం చేస్తాడు సీతా. ఆవిడేమో పెద్దది. ఏమిటో తల్చుకుంటే గుండె చెరువైపోతున్నదే."

" పోనీ వోసారి వెళ్ళి చూసి రారాదూ."

అమ్మ కళ్ళు తుడ్చుకుంది. ఆవిడ అంతరాంతర కల్లోలం ఆమె ముఖంలో ప్రస్ఫుటంగా కనుపించింది. చెట్టుకు కాయలు బరువు కాదన్నట్లు పది మంది పిల్లల తల్లయినా అందులో ఒకరు పోయినా కడుపు దుఃఖం ఉంటుంది. మగపిల్లలంటూ లేక ఉన్న ఇద్దరాడ పిల్లల్లోనూ, కాపురం చేసే కూతురు పోయిందంటే ఇక ఆ తల్లి క్షోభ ఏమని చెప్పాలి.

" నేనే ముఖం పెట్టుకుని వెళతానే సీతా. పోనీ ఎదిగిన పిల్లలయినా ఉండి, నాకు మాలిమి అయిన వాళ్ళయినా ఉంటే పోనీ పోరి వెళ్ళి పిల్లల్ని చూసి రావచ్చు. ఆ పసివాడ్ని చూసి రావటానికి ఏ ముఖం పెట్టుకు వెళ్ళను. అయినా వాళ్ళు రమ్మనంది మనం వెళితే ఏం బావుంటుంది." అన్నది అమ్మ.

ఆ మాట నిజమే. నేనేం సమాధానం చెప్పలేదు. అమ్మ నావైపు చూస్తూ కూర్చుంది. ఏదో చెప్పాలను కుంటున్నది గాని చెప్పలేక పోతుంది.

" అక్కయ్య చావుతో బావ పూర్తిగా మారి పోయాడు. కదూ." అన్నది అమ్మ.

" ఎటువంటి వాడయినా ఆ పరిస్థితులు అలాంటి వాతావరణాన్నే కల్పిస్తయ్యి. మన మనిషంటూ లేనప్పుడు ఆయన ఎట్లా ఉంటే మనకు

హృదయ కుసుమాలు

జరిగేదేమిటమ్మా. కాపురానికి వెళ్లిన సంవత్సరం లోనూ దిగులనేది లేకుండా ఏ ఒక్క రోజునా తృప్తిగా అక్కయ్య అన్నం తినలేదు. అన్ని విషయాలూ నీకు తెల్సుకదా. ఏమిటమ్మా బావ మంచితనం? మంచివాడు మంచివాడు అంటూనే దాని గొంతు కోశారు. నీ పని ఇట్లా ఉందాని ఆ పరమాత్ముడు కూడా ఆ పసివాడనే ఒక మేకును ఆయన నెత్తిన కొట్టి అక్కయ్యను ఎత్తుకుపోయాడు. మంచివాళ్ల గుణగణాలు మరణ కాలమప్పుడు తెలుస్తయ్యని దాని రోజులు అది చక్కగా తెల్లార్చుకు పోయింది. ఇంక ఆ పసివాడితో అగచాట్లన్నీ ఆయనే పడాలి.'' అన్నాను.

పని మనిషి రావటంతో అమ్మ వెళ్లింది.

*   *   *

వారం రోజులు గడిచినయ్యి. రమాదేవి ఉత్తరం రాసింది.

గుంటూరు.

సీతా !

నీ వద్ద నుంచి ఉత్తరం లేదు. పోనీలే. అందరి మాదిరే నీకూ నా మీద కోపమొస్తే ఇంక నేను చేయ గలిగిందేమీ లేదు. ఇటీవల సుభద్ర మోసారి మా యింటికి వచ్చింది. మీ బావగారి తల్లి పసివాడి పోషణ చెయ్యలేక సతమతమై పోతున్నది. ఒక్క పురిటినొప్పులు మినహా తతిమ్మా అవస్త అంతా ఆవిడే పడుతున్నట్లుగా రోజూ విసుక్కుంటున్నదిట. మీ బావగార్ని మళ్లీ పెళ్లి చేసుకోమని ఒకటే పోరుతున్నదట. ఆయన ఏం సమాధానం చెప్పటం లేదు. చాలా చిక్కి పోయారు. ఏదో టైము ప్రకారం కాలేజీకి వచ్చి పాఠాలు చెప్పి పోవటమే తప్ప ఆయనలో ఉత్సాహం ఏమీ కనబట్టం లేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉంటారు. ఏమైందీ తెలీదు. ఆయన మనస్సు తెల్సుకోవటం కష్టమే. ఆయన జీవితమూ, ప్రవర్తనా విచిత్రమైనవి. పసివాడి పోషణ విషయమై చాలా బాధ పడుతున్నారు... ఆరిపోయి కరుడు గట్టిన ఆయన జీవితంలో జ్యోతిని వెలిగించే శక్తి ఎవరికున్నదో ? ఎవరికి తెలుసు ?

మర్చి పోయాను. ఇటీవల మా వదిన చెల్లెలు జ్యోతి వచ్చినప్పుడు బహుశా నీమీద ఏవో లేనిపోని కబుర్లు చెప్పి ఉండొచ్చు. మీ బావగారితో నువ్వుచనువుగా ఉంటమే గోరంతలు, కొండంతలుగా చెప్పి ఉంటుంది. నా మీదనే దుమారం లేపిన ఆవిడ నిన్ను గురించి అన్నదంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. ఎవరి జీవితాలు ఎట్లా తెళతయ్యో వేచి చూట్టంకన్నా మనం చేయ గలిగింది మటుకు ఏముంది ? జాబు రాస్తావుగా !

నీ స్నేహితురాలు.
రమాదేవి.

ఉత్తరం చదవంగానే నా మనస్సు దహించుక పోయింది. ఈ ఉత్తరం అమ్మకు చదివి వినిపించాను: "ఆ పసివాడికి సరిగ్గా పోషణ జరిగే అదృష్టం ఉంటే నా బిడ్డే బ్రతికుండేది. అది పోయింతరవాత కాపురం వీధిలో కక్కుతున్నది.'' అన్నది.

కాలేజీకి వెళుతున్నాను. వస్తున్నాను. ఇంటికి రాగానే ఏమిటో ఆందోళన, ఆదుర్దా. అస్తమానం అక్కయ్య, పసివాడు, అక్కయ్య మాత, అంతా కళ్ల ఎదుట ఎప్పుడూ మసులుతునే ఉండేవారు. పసివాడ్ని గురించి ఉత్తరాల్లో చదువుతున్నప్పుడల్లా మనస్సు గిలగిలలాడేది.

ఒక ఆదివారం నాడు ప్రమీల వాళ్లింటికి వెళదామని వెళ్లాను. నేవెళ్లేసరికి జ్యోతి అక్కడే ఉంది. అంతకు క్రితం ఏం మాట్లాడుకున్నారో తెలీదు. గదిలోకి వెళుతుండగా ఈ మాటలు వినిపించినయ్యి. "సీత కసలు వాళ్ల బావ మీద మోజుంది. అంచేతనే ఎప్పుడూ వాళ్లింట్లోనే గుంటూర్లో ఉండేది. లేకపోతే స్కూలు ఫైనల్ ప్యాసయాక ఒక సంవత్సరం చదువు ఎందుకు మానేస్తుంది. చెప్పు.''

జ్యోతి అన్న ఈ మాటలు వినేసరికి తల తిరిగి పోయింది. కాళ్లు లేచిపోసాగినయ్యి. పుట్టెడు దుఃఖం ముంచు కొచ్చింది. ఇంక గదిలోకి వెళ్లలేక పోయాను. మెల్లిగా ఇంటికే వెళ్లి పోయాను. ఆరోజు పడ్డ మనోవేదనకూ, అభిమానానికీ అంతు లేదు. అక్కయ్య గారింట్లో నేనెందుకున్నానో వాళ్లకేం తెల్సు. ఏ పరిస్థితుల్లో అక్కడికి వెళ్లేదాన్నో వాళ్ళకేం అర్థమౌతుంది. అక్కయ్యను ఆవిధంగా కాల్చుకు తిన్న బావ మీద పీళ్లు చిత్రించుకున్న విషయాల్లో ఆవ గింజలో నూరో వంతు ఆలోచనైనా వాకు లేదే. ఎందుకు వీళ్లిట్లా నామీద కత్తి గట్టి ఈ దుమారం సృష్టించారు? కృష్ణవేణి జీవితం జ్యోతికి తెలీదా. తన అక్కయ్య కాబట్టి ఏ విషయాలూ చెప్పదు. కృష్ణవేణి జీవిత చరిత్ర ప్రమీలకి చెబితే ? ఆవిడ మనస్తత్వం ప్రమీల అర్థం చేసుకుంటే జ్యోతికి చెప్పే మాటలు నిజం కావని తెలిపోతుందిగా? ఛా ! అయినా ఈ విషయాల్లో నేను తల దూర్చటం ఎందుకు ? ఎవళ్ల ఉబుసు వాళ్లే ఒయుట పెట్టుకుంటున్నారు గాని, ఇందులో నా తప్పేముంది ? ఏం చెయ్యటానికీ తోచలేదు. దిగాలు పడి కాలం గడపటం తప్ప. ఇట్లా అనుకొని వూరుకున్నాను.

మరో రెండు రోజులు పోయాక సుభద్ర దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది:

సీతా, నే రాసిన ఉత్తరానికి జాబులేదు. నామీద కోపమా ? లేక తీరిక లేకనా ? చదువులో మునిగి తేలుతున్నావా ? రమాదేవి ప్రతిరోజూ వచ్చి పోతూనే ఉన్నది. బాబును చూడకుండా ఒక్క రోజు కూడా ఉండలేదు. రమాదేవి ఇప్పుడు చాలా మారి పోయింది. చాలా పెద్ద మనిషి తరహాగా, మర్యాదగా, కలుపుగోలుతనంగా మాట్లాడుతుంది. అంత ఇదిగా ఉన్నా అన్నయ్య రమాదేవిని పలకరించరు. రమాదేవి కూడా అంతే. వాళ్ల ఉద్దేశ్యాలేమిటో ?

నీకో శుభవార్త. నేనూ, నాన్నగారూ, అమ్మా పసివాడితో సహా వచ్చే శనివారం నాడు ఏలూరు మీ ఇంటికి వస్తున్నాం. మేం రావటం నీకు ఇష్టమేనా ? వచ్చాక అన్ని సంగతులూ మాట్లాడుకుందాం.

నువ్వు జాబు రాయకపోతే నేను రాను. తెల్సిందా !

సుభద్ర.

బాబునీ, సుభద్రనీ చూస్తాననే సంతోషంతో నా మనస్సు పొంగి పోయింది. అమ్మకూ, నాన్నకూ ఈ ఉత్తరం చదివి వినిపించాను. ఇద్దరూ ఒకళ్ల

హృదయ కుసుమాలు

[illegible] వెళ్ళిపోయారు. ఆ పెద్దాళ్ళ సంభాషణ ఏమిటో నాకర్థం కాలేదు.

శనివారం నాడు ఉదయం పది గంటలకల్లా అంతా వచ్చేశారు. సుభద్రని చూడంగానే నాకు మూచ్చటేసింది. ఆ ముఖంలో ఇది వరకు మాదిరి వెర్రి తరహా లేదు. ఎంతో నాజూగ్గా, ఆకర్షణీయంగా, అమ్మ తర్లిలా విప్పారిన ముఖంతో ఆప్యాయంగా నన్ను పలకరించింది.

సుభద్ర తల్లి నావైపు చూసి నవ్వుతూ "బాగున్నావా సీతా" అని పలకరించింది. పసివాణ్ణి ఆవిడ దగ్గర్నుంచి అమ్మ తీసుకుంది. వాణ్ణి చూడంగానే అమ్మ ముఖం విచారంతో వాడి పోయింది. కళ్ళొత్తుకుంటూ వాణ్ణి ఎత్తుకుని ఒకసారి ముద్దు పెట్టుకుంది. అక్కయ్య కాభాగ్యం లేదు కదా! ఏ లోకంలో ఉందో సర్వదా వాణ్ణి చూస్తూ దీవిస్తూనే ఉంటుంది. అందుకనే తల్లిలేని పిల్లలు చక్కగా పెరిగి పెద్దవారవుతారు.

అక్కయ్య కొడుకూ అంతే. అట్లాని ముదిసిపోవటమే. వాణ్ణి చూస్తూ అక్కయ్యని తల్చుకుని కుమిలి పోవటమే. ఇప్పుడిప్పుడే వాడు పారట్లాట్టానికి ప్రయత్నం చేస్తున్నాడు. బోసి నోటితో నవ్వుతూ బొంగ కారుస్తూ అందర్నీ పలకరిస్తాడు. పచ్చగా నిగ నిగ లాడుతూ ఎంతో ముద్దొస్తున్నాడు. వాడిని చూస్తేనే చాలు. ఎటువంటి మనశ్శాంతి లేని వాళ్ళకైనా, వాళ్ళ కష్టాలన్నీ మర్చిపోయి వాడితో ఆడుకుంటారు. భగవంతుని సృష్టిలో ఒక చెడు ఎక్కడయితే ఉందో ఒక మంచి అక్కడే ఉంటుంది. ఒక కష్ట మెక్కడైతే ఉందో, ఒక సుఖమూ అక్కడే ఉంది. ఈ మంచి చెడ్డలనీ, సుఖ దుఃఖాలనీ సమన్వయించుకుని జీవితం గడిపిన వారు ఎంతో ధన్యులు.

సుభద్ర ఆరోజల్లా నాతో ఎన్నో కబుర్లు చెప్పింది. ముఖ్యంగా రమాదేవి సంగతి కృష్ణవేణి సంగతి. "రమాదేవి బి. కాం ఫైనలియరు చదువుతోంది కదూ" అన్నాను.

"అవును సీతా. రమాదేవి మొదట్లో మనం చూసినప్పుడున్న పిల్లా పెళ్ళాగాలేదు. ఎంతో వినయంగా, విధేయతగా మాట్లాడుతుంది. నేనంటే ఎంతో ఆప్యాయతగా మాట్లాడుతుంది. మనింటి కొచ్చినప్పుడు బాబుని ఒక్క నిమిషం కూడా ఏడవ నివ్వదు. ఆదేమిటో రమాదేవి దగ్గర చక్కగా ఉంటాడు వాడూను."

"అంత అంటుకు పోయాడన్నమాట. పోనీ రమాదేవయినా విసుక్కోకుండా వాణ్ణి ఎత్తుకుంటున్నది. నాకూ చాలా సంతోషంగా వుంది." అన్నాను.

"సీతా"

"ఏం సుభద్రా"

"ఏం లేదు"

"ఏదో చెప్పబోయి ఆగావేం"

"మా ఇల్లు నీకెట్లా ఉంది"

"బావుంది. అద్దె ఇల్లే కదా. స్వంత ఇల్లు కాదుగా"

"ఉన్నన్నాళ్ళూ మన ఇల్లేగా"

"అవుననుకో. ఎప్పుడు బాగుండకపోతే అప్పుడే ఖాళీ చేస్తాం. అంతే కద."

"వదిన పోయాక అన్నయ్య కూడా చాలా మారిపోయాడు. జీవితంలో ఎప్పుడూ ఏదో వెతుక్కున్నట్లే ఉంటాడు. వదినను తల్చుకుని ఎంతో బాధ పడతాడు."

"అది లోక సహజమే సుభద్రా. ఉన్నన్నాళ్ళూ లేనిపోని అనుమానంతో కాల్చుకుతిని చచ్చిపోయాక ఆవిడ్ని తల్చుకుని ఏడవక చేసేదేముంది. బతకని బిడ్డ బారెడు అన్నట్లు మనిషి పోయాక వాళ్ళ సద్గుణాలు నాటంతట అవే వెల్లడవుతయ్" అన్నాను.

"అన్నయ్యతో నువ్వు చాలా సరదాగా మాట్లాడే దానివేగా. అన్నయ్య మనస్సు నీకూ కొంతవరకు తెలుసనుకుంటాను."

"అక్కయ్య భర్త బావగా మాత్రమే తెల్సు."

"బాబు ఎప్పుడయినా నీకు గుర్తొస్తాడా"

"ఎందుకు రాడు. తల్లిని పోగొట్టుకున్న నిర్భాగ్యుడు."

"అక్కయ్య కొడుకుని నీ కొడుకుగా ఎందుకు చూసుకో కూడదు."

సుభద్ర గంభీరంగా నావైపు చూసింది. విషయం అర్థం చేసుకున్నాను.

"అందుకే నన్నమాట మీరంతా వచ్చింది. నన్ను మీ ఇంటి కోడలుగా చేసుకోవాలనుకున్నారా"

"అవును సీతా"

నవ్వుతూ నావైపు చూసింది సుభద్ర.

"అయితే ఇప్పుడు పెళ్ళి చూపుల కొచ్చారా"

"సుహ్మం తెలిసి పరాయి దానివా సీతా, నీ అభిప్రాయం తెల్సుకుందామనే వచ్చాం. నువ్వు బాబు తల్లివి కావాలి సీతా, అదే మా అందరి కోరికా."

సుభద్ర నావైపు ఆత్రంగా చూసింది. నా మనస్సు అల్లకల్లోలమై పోయింది. ఏం చెప్పటానికీ నాకు మనస్కరించలేదు.

"నేనిప్పుడప్పుడే పెళ్ళి చేసుకోను సుభద్రా. నా చదువు పూర్తి కావాలి. కాక పోయినా ....."

అక్కయ్య మాటలు గుర్తుకొచ్చి నాకళ్ళు నిండినయ్. కళ్ళు మూసుకుని అట్లాగే కుర్చీలో కూర్చుండి పోయాను. ఎంతసేపు కూర్చున్నానో నాకే తెలీదు. కళ్ళు తెరిచే సరికి బాబును ముద్దాడుతూ సుభద్ర కుర్చీలో కూర్చుంది. వాడు "ఊ, ఆ" అంటూ సుభద్ర చేతుల్లోంచి ఎగురుతూ, కాళ్ళూ చేతులూ తన్నుకుంటూ ఇంతింత కళ్ళతో పాలుగారే బుగ్గలతో కేరింత లాడుతున్నాడు. సుభద్ర బాబుని నాచేతి కిచ్చింది. వాణ్ణి నాగుండెల కదుముకున్నాను. నావైపు వాడు తేరపార చూస్తూ, నా చెవులూ, ముక్కూ పీకుతూ, మెళ్ళో గొల్సు లాగుతూ పలకరిస్తున్నాడు. వాడి బోసి నోటి పెదవులు తనివితీర ముద్దు పెట్టుకున్నాను. వాడి చొంగతో నా పెదవులూ తడిసినయ్. నాకళ్ళు చెరువులయినయ్. బాబు అక్కయ్య నోముల పంట. చిన్న చిన్న కాళ్ళూ చేతులతో ముద్దులు మూటగట్టే వాడి పాలుగారే ముఖాన్ని చూస్తూ, గుండెలకు హత్తుకుని పాలిస్తూ పడుకునే అదృష్టం అక్కయ్యకు లేదు.

నేను వాడికి తల్లిని కావాలా! అందరి కోరికా ఇదేనా! అందుకు అందరి కళ్ళు నామీదనే పడ్డయ్యా! నాకేం తోచలేదు. ఏం చెప్పటానికి మనస్కరించలేదు. అక్కయ్య భావమూ అదేగా! అనుకున్నాను. ఆ రోజు గడిచింది.

మర్నాడు ఆదివారం. మధ్య గదిలో అమ్మా,

ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర

కళ్ళెములాగిన గుర్రము ఆగును!

గుర్రప్పందాలు ఆడే ప్రతి అశ్వఘోషుడు
కులకాంత దృష్టిలో మహాదోషుడు
ఇటువంటి జూదగాణ్ణే ఇంగ్లీషులో అంటారు హార్సిత్
ఈయన భార్యామణి చూపు ఇతడి పాలిట హంటర్
భగవద్గీతలాగ చదువుతాడు రేసుబుక్కు
పసికడుతుంది గెలిచేవాటినే ఆయన ముక్కు
ఆరు తరాలయినా అధమపక్షం
ఆయన చూస్తాడు గుర్రాల వంశవృక్షం
ముప్ఫయివేలు గెలవడానికి వేస్తాడు ట్రిబుల్
మూడోలెగ్గు ప్యాసుకాదు అదే వచ్చిన ట్రబుల్
ఈయన సెలక్టుచేసేవి నిజంగా బెస్టు
ఎప్పుడూ వస్తాయి లాస్టునుంచి ఫస్టు.

సుభద్ర తల్లీ, సుభద్రా కూర్చున్నారు. అమ్మ పక్కనే నేనూ కూర్చున్నాను. నా మనస్సేమీ బాగుండలేదు.

"సీతా" అన్నది అమ్మ. అమ్మ కళ్లల్లో తీరని ఆవేదన స్ఫుటంగా కనిపించింది. అమ్మ వైపు చూశాను.

"సుభద్ర అంతా చెప్పే ఉంటుందనుకుంటాను. నీ ఉద్దేశ్యం చెప్పమ్మా" అన్నది సుభద్ర తల్లి నా వైపు చూస్తూ.

అమ్మ మాట్లాడలేక పోయింది. బాబుని వళ్లో కూర్చో పెట్టుకుని వాడి ముఖంలోకి చూస్తూ కూర్చుంది.

"సుభద్రతో అన్ని విషయాలు చెప్పాను. నేనిప్పుడు పెళ్లి చేసుకోటానికి నిశ్చయించుకోలేదు. నా చదువు పూర్తి కావాలి." అన్నాను ఇంక అక్కడ వాళ్ల దగ్గిర ఒక్క నిమిషం కూర్చో బుద్ధి పుట్ట లేదు. నా గదిలోకి వెళ్లి తలుపేసుకుని పడుకున్నాను. కళ్లు వాచినయ్యి. ఎంతసేపు ఏడ్చానో, ఎంతసేపు అట్లాగే మంచం మీద పడుకున్నానో నాకు తెలీలేదు. గది తలుపు తీసి టైము చూస్తే రాత్రి ఏడు గంట లయింది. నాన్న నన్ను పిల్చి "చూడమ్మా. నీకు ఇష్టం లేని ఏ పని చెయ్యను తల్లీ." అంటూ నన్ను బుజ్జగిస్తూ మాట్లాడారు. ఆరాత్రి ఎవరి ముఖాల్లోనూ కత్తి వేస్తే నెత్తురు చుక్కలేదు, నా పరిస్థితి చెప్పనక్కరలేదు.

మర్నాడు ఉదయమే వాళ్లంతా ప్రయాణ మయారు. యాంత్రికంగా చూస్తూ నిల్చున్నానే

హృదయ కుసుమాలు

గాని బాబుని చూడన్నైనా చూడలేదు. సుభద్రతో మాత్రం ముక్తసరిగా "ఉత్తరాలు రాస్తుండు సుభద్రా" అన్నాను.

అంతా వెళ్ళిపోయారు. అమ్మా, నాన్నా మళ్ళీ ఆ ప్రస్తావన తేనేలేదు. వాళ్ళని చూస్తుంటే, అమ్మకు నన్ను బావకిచ్చి పెళ్ళి చెయ్యటానికి ఇష్టం పడ్డట్లు గానే తోచింది. నాన్నకు మాత్రం ఇష్టం లేదు.

మర్నాడు కాలేజీకి వెళ్ళాను. ఎవళ్ళతోనూ మాట్లాడ లేదు. మధ్యాహ్నం ప్రమీల మాత్రం తనంతట తనే పలకరించింది.

"అట్లా ఉన్నావేం సీతా
నువ్వెంత దాచినా నాకు తెల్సిందిలే"
"ఏం తెలిసింది?"
"మీ బావగార్ని చేసుకో బోతున్నావుటగా"
"ఎవరన్నారు?"
"జ్యోతి"
"జ్యోతికి ఎవరు చెప్పారు"
"వాళ్ళక్కయ్య కృష్ణవేణి ఉత్తరం రాసింది"
"అట్లాగా"

నా ముఖంలో ఏం మార్పు చూసిందో ప్రమీల ఒక్కసారి ఎగాదిగా చూసి వెళ్ళిపోయింది.

కాలేజీ నుంచి మామూలుగా ఇంటికి వెళ్ళిపోయాను. రాత్రి భోజనాలయాక అమ్మ అడిగింది.

"సీతా"

"ఏమిటమ్మా"

"మేమూ పెద్దవాళ్ళ మవుతున్నాం. ఈ దిగులూ విచారాలతో ఎప్పుడో రాలి పోవచ్చు. జానకి చేసుకున్న పూజ కొద్దీ దాని బ్రతుకట్లా తెల్లవారింది. ఒక తల్లి బిడ్డలయినా ఎవరి మనస్తత్వాలు వాళ్ళవి. ఎవళ్ళ అదృష్టం వాళ్ళది. తెల్సిన సంబంధం. అతనేమైనా పెద్దవాడు కాదు. అన్నీ నువ్వు ఎరుగున్న విషయాలే. మాకూ బరువు తీరి నట్లుంటుంది. బావని చేసుకుంటే బావుంటుందని మా ఉద్దేశ్యం తల్లీ. అక్కయ్య ఉద్దేశ్యమూ అదే. తరువాత నీ ఇష్టం" అన్నది. అమ్మ.

ఎదిగిన ఆడపిల్లలంటే కన్న తల్లికి కూడా అంత బరువు కామాలు. ఎప్పుడెప్పుడు పెళ్ళి చేసి అవతలకి సాగనంపుదామా అని చూస్తుంటారు. ఒక సంబంధం చేసి, దాని మంచి చెడ్డలు ఆకళింపు చేసుకుని, ఆ సంబంధం రీత్యా నానా అగచాట్లూ పడి చేతులు కాల్చుకున్నా ఇంకా అటువైపే మొగ్గు చూపటంలో ఏం సబబుందో నాకర్థం కాలేదు. దీనికి కారణం ఆర్థిక పరిస్థితులే కావచ్చు. అక్కయ్య ఆఖరి మాటలే కావచ్చు.

"అక్కయ్య కాపురం పరిస్థితులు చూసి నీ తల బొప్పి కట్ట లేదమ్మా" అన్నాను.

"నీ ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేనే సీతా. అయినా బావ మనస్తత్వం నీకు తెలీంది కాదు. బావని చేసుకుంటే కట్నం బాధ తప్పుతుంది. అదీ గాక వాళ్ళంతట వాళ్ళే మనింటికి వచ్చి ఈ ప్రస్తావన తెచ్చారు. ఇంతకన్న మంచి సంబంధం కట్నం లేకుండా మీ నాన్న మాత్రం ఎక్కడి తేగలరమ్మా. దాని గీత బావుండక అట్లాంటి అపవాదులూ, అగచాట్లూ పడింది గాని నువ్వు సుఖ పడతావనే నమ్మకం నాకుంది సీతా. నువ్వు బావని దిద్దుకో గలవు తల్లీ. ఆలోచించు" అన్నది. అమ్మ.

అమ్మ ఈ మాటలు చెప్పి వెళ్ళి పోయింది.

(సశేషం) ★

న్యూఢిల్లీ లేఖ

7వ పేజీ తరువాయి

ఆ నివేదికలోని సారాంశం ఈ నాటి ప్రణాళికా కర్తలకు ఎంతవరకు అవగత మయింది.

ఆ రోజుల్లో రైతాంగం ప్రాచీన సంప్రదాయాలు పద్ధతులనే ఆధారం చేసికొని వ్యవసాయం చేసిన మాట వాస్తవం. ఈ నాడు ఎన్నో మార్పులు వచ్చాయి. కొత్తగా వచ్చిన పరికరాలను ఎంత వరకు రైతాంగం వినియోగించుకొంటున్నదో తెలియదు. రైతులలో చైతన్యం తీసుక రావటానికి ప్రణాళికా సంఘం ఎంతవరకు కృషి చేసిందో భగవంతునికే తెలియాలి.

'ఎక్కడున్నావే గొంగళీ' అంటే 'వేసిన చోటే ఉన్నా' నన్నట్లుగా ఉంది ప్రణాళికా సంఘం వైఖరి.

ఉదాహరణకు, హిమాచల్ ప్రదేశ్ దృష్టాంతం ఒకటి చెప్పుకొందాం. ఇక్కడ పండే వరి ఈ రాష్ట్రానికి 'బటాబటీ'గా సరిపోతుంది. ఇది ఒకప్పటి పరిస్థితి. కాని ఈ నాడో ? చాలా వరకు పొలాలన్నీ పండ్లకోసం వినియోగిస్తున్నారు. ఈ పండ్లన్నీ ఢిల్లీ వెళుతాయి. దీని ఫలితంగా, హిమాచల ప్రదేశ్‌లో ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది.

చెరుకు పెంచేందుకు ప్రభుత్వం తరఫున పథకాలంటూ లేక పోయినా చెరుకు మాత్రం విరివిగా పెరుగుతున్నది. కారణ మేమంటే, చెరుకు పెంచితే నాలుగు కాసులు మిగులుతాయి.

'అధికాహారోత్పత్తి'కి ప్రభుత్వ పక్షాన ఒకానొక పథకం తయారయిందని పైనే చెప్పకొన్నాం. పథకాలమీద పథకాలను తయారుచేసికోవటం వలన ప్రయోజనం శూన్యం. అవన్నీ నిష్కర్షగా అమలు జరిగిన నాడే వాటి నిజమైన విలువలు వెల్లడవుతాయి. పేద భారతీయులు పన్నుల పేరుతో చెల్లించే లక్షల రూపాయల ధనం, పథకాల పేరిట హారతి కర్పూరంలా హరించుక పోవాల్సిందే ! "ఇంత డబ్బు ఖర్చు చేశామే, దీనికి ఫలితం ఏమిటి" అని ఒక్కసారు వెనక్కు తిరిగి చూచుకొంటే 'నిరాశ' తప్ప ఏమీ కనుపించదా ?

'అధికాహారోత్పత్తి' పథకాలు జయప్రదంగా అమలు జరగలేదన్న మాట నూటికి నూరుపాళ్ళూ నిజం !

ఒకానొక దశలో, 'ఆహార సమృద్ధి' ఉన్నదన్న ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనను 'పి. యల్.—480'తో బలపరచటం జరిగింది. ఇలాంటి దశలో, మన మాజీ ప్రధాని ఒక సందర్భంలో మాట్లాడుతూ, "ప్రజలు ఆకలితో అలమటించి పోతున్నా, ఇతర ప్రాంతాల నుంచి ఆహారం దిగుమతి చేసికొనే ప్రశ్న లేద"న్నారు. ఈ అంశాన్ని మరీ విపులీకరించేందుకు, ప్రధాని శ్రీ నెహ్రూ ఒకప్పుడు సత్వర పారిశ్రామిక ప్రగతి కోసం చేసిన కృషి కూడా చెప్పదగినదే. విదేశీ దిగుమతులను నిషేధించినప్పుడే మన దేశంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందుతున్నాయని మాజీ ప్రధాని భావన. అనుకొన్న దానికంటే, ఎక్కువ మొత్తాలే పరిశ్రమల కోసం ఖర్చయిపోయినా, నమ్మలేనంతగా మన దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.


ఈ నాడు ప్రభుత్వము "అసహాయులమని" తాము చెప్పకొనేటంత అసహాయులుగా లేరు. "ప్రాంతీయతత్వం" అనే పునాదులను ప్రణాళికలు చెదరగొట్టాయి. బహుశా అందువల్లనే ఏమో, రాష్ట్రాలు కేంద్రం మీదనే చాలా వరకు ఆధార పడవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈ మధ్యనే, రెండు రోజుల పాటు జరిగిన 'నేషనల్ డెవలెప్‌మెంటు కౌన్సిల్' సమావేశానికి కూడా ఓ పెద్ద కథ ఉంది. ప్రధాని శ్రీ శాస్త్రి తమ ప్రారంభోపన్యాసంలో, సామాన్యుని దైనందిన అవసరాలను గూర్చి ముచ్చటించారు. చక్కెర, వస్త్రాలు, సిమెంటు, మందులు మొదలైన నిత్య జీవిత అవసరాల ఆవశ్యకతను ఆయన ప్రస్తావించారు.

తమకోసం, తమ ప్రగతి కోసం ఆరాట పడే ముఖ్యమంత్రులు పాల్గొన్న ఈ చర్చలో 'సామాన్యుని నిజస్వరూపమే' లేక పోయింది. 'మా రాష్ట్రానికి ఇది లేదు, అది లేదు" అనే ముఖ్యమంత్రులే అందరూ. వీరంతా అసంతృప్తిని వ్యక్తీకరించిన వారే. పైగా, ఆర్థిక వనరులను పెంపొందించటానికి కూడా ముఖ్యమంత్రులంతా విముఖులయ్యారు.


ఈ ముఖ్యమంత్రులు అనుకొనేదీ నిజమే ! తమకోసం, తమ రాష్ట్రం కోసం కేంద్రం డబ్బు వెచ్చిస్తుందిగా ! ఇక, ఆ బరువు బాధ్యతలు తమ కెందుకు? దేశీయస్థాయిన సమైక్యతా ప్రమాణాలు జరుగుతున్న స్థితిలో, నాకు ఢిల్లీలో కనుపించిన వింత వాతావరణం ఇదే !

—శ్రీ కృష్ణ ★


క్రొత్త
ఎవరెడి
సూపర్ - గ్లో
సెర్చ్‌లైట్
ఇంతవరకూ తయారవని
పెద్ద రిఫ్లెక్టరున్న
3-బ్యాటరీల
టార్చి !
టైపు 6551:
6.50 రూ॥లు మాత్రమే
బ్యాటరీలు మరియు పన్నులు అదనం
దృఢమైన
తుప్పుపట్టని
అతుకులేని
గొట్టం
కాంతి సరిగ్గా
సూటిగా పడే
చాలా పెద్ద
రిఫ్లెక్టర్
బాగా పనిచేసే
నాణ్యమైన
లాక్-స్విచ్చ్
EVEREADY
ఎవరెడీ సూపర్-గ్లో సెర్చ్ లైట్— ఎంతో అభివృద్ధికరిచి చేయబడిన టార్చి. ఇంతవరకు ఇలాంటిది లేదు.
★ దీని రిఫ్లెక్టర్ జాగా మార్కెట్‌లోవున్న తదితర టార్చిలలో కన్నా 35% ఎక్కువ.
★ కాంతి కిరణాలు-దట్టంగా, సూటిగా వస్తాయి. ఇతర టార్చిలలో అలా లేదు.
★ మార్కెట్‌లో వున్న టార్చిలలోకల్లా 'స్ప్రైడర్ గార్డ్' వున్న టార్చి ఇదొక్కటే-బ్యాటరీ ఒత్తిడికి రిఫ్లెక్టరు వంకరపోకుండా కాపాడే ఓ క్రొత్త పద్ధతి.
ఎవరెడి
టార్చిలు•బ్యాటరీలు•బల్బులు•ల్యాంటిర్న్స్
UNION CARBIDE
యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్.
JWTUC

కేవలం విక్స్ వేపోరబ్ మాత్రమే జలుబు బాధిత ప్రాంతాలు మూడింటి మీద వెంటనే పనిచేస్తుంది ...

రాత్రికిరాత్రే జలుబును తొలగిస్తుంది




విక్స్ వేపోరబ్ తక్షణమే మీకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. సులభంగా శ్వాస పీల్చుకొనుటకు...రాత్రంతా హాయిగా నిద్రపోవుటకు మీకు సహాయపడుతుంది...


గొంతునొప్పి, ముక్కునుండి నీరు కారుట, ఛాతి బిగలాగుట, శ్రమతో శ్వాసపీల్చుకొనుట మొదలయిన మొదటి జలుబు చిహ్నాలు కనపడగానే జలుబు బాధిత ప్రాంతాల మూడింటి మీద...ముక్కు, గొంతూ, ఛాతీల మీద విక్స్ వేపోరబ్‌ను పులమండి. కొద్ది నిముషాలలోనే విక్స్ వేపోరబ్ మీ చర్మాన్ని వెచ్చచేయడం...మీకు ఉపశమనాన్ని కలిగించడం మీరు గమనిస్తారు. నివారణగలిగించే వేపోరబ్ ఆవిరితెరలు ముక్కు మరియు ఛాతీలలోని కఫాన్ని త్వరగా విడలగొట్టి మీ గొంతునొప్పిని తగ్గిస్తాయి.

విక్స్ వేపోరబ్ జలుబుతో రెండు విధాలుగా పోరాడుతుంది. రాత్రంతా మీరు సుఖంగా నిద్రించే సమయంలో యీ అద్భుతమైన ద్వివిధ చర్య కొనసాగుతూ ఉంటుంది. ఉదయానికల్లా మీ అతి పెద్ద జలుబు కూడా పూర్తిగా పోయి మీరు సంతోషంగాను, ఆరోగ్యంగాను వుంటారు.


నిద్రపోయే సమయంలో విక్స్ వేపోరబ్‌ను జలుబు బాధిత ప్రాంతాల మీద పులమండి...



విక్స్ వేపోరబ్ యొక్క అద్భుతమైన ద్వివిధ చర్య



వెలుపలి చర్య: చర్మమును వేడిపరచే వేపోరబ్ యొక్క చర్య మీకు తక్షణమే ఉపశమనమును గలిగించును. వేపోరబ్ యొక్క గుణకరమైన ఔషధములు చర్మము మీద పనిచేసి బిగలాగిన ఛాతీ మరియు వీపును సడలించును. కండరముల నొప్పిని తొలగించును.



లోపలి చర్య: మీ శరీరపు వేడే వేపోరబ్‌ను త్వరగా ఔషధపు ఆవిరి తెరలుగా మార్చును. ఈ ఆవిరి తెరలను ప్రతి శ్వాసతో రాత్రి పొడవునా మీరు లోపలికి పీలుస్తారు. యీ లోపలి చర్య ముక్కులోనూ ఛాతీలోనూ వున్న కఫమును తొలగించును...గొంతునొప్పిని ఉపశమింప జేయును.

తీవ్రమైన జలుబులకు, ఆవిరినుండి లేచి వచ్చే విక్స్ వేపోరబ్ ఔషధపు ఆవిరి తెరలను పీల్చండి



విక్స్ వేపోరబ్

3 సైజులలో

VV 368

సినిమా వార్తలు

జమున ప్రజ్ఞ గల నటి. తనకిచ్చిన పాత్ర ఎంతటి క్లిష్టమైన దయినా, అర్థం చేసుకుని రక్తి కట్టించేలా నటిస్తుంది. ఆ పాత్రకు జీవం పోస్తుంది. ఉదాహరణగా మూగమనసులు చిత్రం లోని గౌరి పాత్రను తీసుకోవచ్చు. అది నిజంగా అసాధారణ వేషం! పోషణలో ఆ వేషానికి ఎలాంటి వన్నె తీసుకు వచ్చిందో చూసిన వారికి తెలుసు. మూగమనసులు చిత్రం ఇరవై అయిదు వారాలు నడిచేందుకు కారణ భూతులైన వారిలో జమున కూడా ఉంది. . ఆమె చక్కని నటి మాత్రమేకాదు, సహజంగా అందమైనది కూడా. ఆమె చేసే ఏ పని అయినా అందంగానే ఉంటుంది.

ప్రతి సంవత్సరం వలెనే ఈ యేడాది కూడా బొమ్మల కొలువు పెట్టింది జమున. ఇలాంటి ఉత్సాహవంతమైన కార్యక్రమాలు నిర్వహించ డంలో ఆమె ఎంతో ఆసక్తి, సరదా కనపరుస్తుంది. అలవాటు ప్రకారం అందర్నీ ఆహ్వానించింది. హాజ రైన వారిలో భానుమతి, సావిత్రి, రామారావు గారి సతీమణి, వారి పెద్దమ్మాయి— పరిశ్రమకు సంబంధించినంత వరకు ముఖ్యులు. మూడు రోజుల పాటు జరిగిన ఈ బొమ్మల కొలువు చూడ ముచ్చటగా ఉంది. ఈ వ్యాసకర్త కూడా దర్శిం చాడు. బొమ్మల ఎన్నిక, వాటిని అమర్చిన విధానం చూస్తే జమున అభిరుచి, సంస్కారం వ్యక్తం అవుతాయి. ప్రక్కనున్న మరొక చిన్న గదిలో పూల తోట, జన సంచారం,— ఎదురుగా ఎత్తైన కొండ మీద చిన్న భవనం, దిగువన కోనేరు. . . అసలు వాటిని అమర్చటంలోనే చక్కటి అందాన్ని తీసుకు వచ్చింది కుమారి జమున.

అయిదో యేట నుంచీ ఆమెకు బొమ్మల కొలువు పెట్టే అలవాటు ఉన్నది. నిరంతరం షూటింగు లతో అలసిపోయే తారలకు అప్పుడప్పుడు ఇలాంటివి ఆట విడుపుగా ఉండీ మంచి వేడుకను కలిగిస్తాయి.

*　　*　　*

జమున అమర్‌జ్యోతి మూవీస్ వారి హిందీ చిత్రంలో కథానాయిక పాత్ర ధరిస్తోంది. అది 'కర్పగం' అనే విజయవంతమైన తమిళ చిత్రం ఆధారంగా నిర్మించ బడుతున్నది. ఈ చిత్రాన్నే విజయభట్ మూవీస్ వారు 'తోడూ— నీడ' పేరుతో తెలుగులో తయారు చేస్తున్నారు. ఇందు లోనూ అదే భూమిక నిర్వహిస్తోంది జమున. ఇంకా భానుమతి, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, నాగయ్య, నాగభూషణం, రామకృష్ణ, గీతాంజలి, బేబి షకీలా పాల్గొంటున్నారు. కథ : కె. యస్. గోపాలకృష్ణన్. ఈ కథను ఆయనే తమిళంలో వ్రాసినదీ, చిత్రంగా తీసినదీ కూడాను. సంభాషణలు : సముద్రాల (జూనియర్), గీతాలు: ఆత్రేయ, సంగీతం : కె. వి. మహాదేవన్, కళ : ఎస్. కృష్ణారావు, కెమెరా : ఎం. కె. రాజా, ఎడిటర్ : టి. కృష్ణ, దర్శకత్వం : ఆదుర్తి సుబ్బారావు, నిర్మా తలు : యస్. యస్. భట్, ఎ. రామిరెడ్డి.

*　　*　　*

హాస్యనటుడు రమణారెడ్డికి గతవారంలో



'ప్రేమించి పెళ్ళిచేసుకో' చిత్రంలో చలం, నూతన నటి చంద్రకళ

తూర్పుగోదావరిజిల్లా సామర్లకోటలో సన్మానం జరిగింది. ఆ సందర్భంలో ఆయనను పూరేగించు తున్నారు ప్రజ. బాణా సంచాలతో ఎంతో ఉత్సా హంగా సాగిపోతోంది పూరేగింపు. ఈ హడావిడి అంతా చూసి ఎవరో మంత్రిగారు అనుకుని ఓ వృద్ధుడు రెండు చేతులూ పైకెత్తి నమస్క రిస్తూ ''అయ్యా, మంత్రిగారూ! బియ్యం. .?' అన్నాడుట!

ఏం చెప్పమంటారు పాపం, రమణారెడ్డి అవస్థ!

*　　*　　*

క్రీ.పూ. 500 సంవత్సరముల ముందు కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళ నగరాన్ని రాజధానిగా చేసు కుని పరిపాలించిన మొట్ట మొదటి ఆంధ్ర చక్ర వర్తి ''ఆంధ్ర మహా విష్ణు'' అయిన చరిత్రను ఇప్పుడు శ్రీ శంభూ ఫిలిమ్స్ వారు వెండితెరకు అనుగుణంగా మలచి చిత్రంగా నిర్మించబోతున్నారు. నటీ నటుల ఎన్నిక ఇంకా జరుగలేదు. పింగళి నాగేంద్రరావు రచన చేస్తున్నారు. సంగీతం పెండ్యాల, కళ : తోట, కెమెరా : యు. రాజగోపాల్ నిర్వహిస్తారు. వాహినీ సంస్థకు మూల స్తంభా లనదగిన స్వర్గీయ రామ్‌నాథ్, బి. యన్. రెడ్డి గార్లతో పని చేసి— తన కళా దర్శకత్వం ద్వారా వాహినీ చిత్రాలకు వన్నె తెచ్చిన ఏ. కె. శేఖర్ ఈ చిత్రానికి దర్శకులు.

రాజస్థాన్ నుంచి తెన్ని గుర్రాన్నొక దాన్ని తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు నిర్మాతః దగ్గు



శ్రీ కల్లూరి గోపాలరావుగారి రెండవ కుమారుడు చి. పాండురంగ విఠల్‌కు శ్రీవల్లభ జోస్యుల దక్షిణామూర్తి పుత్రిక చి. సౌ. దుర్గాభవానీని ఇచ్చి గుంటూరులో 24-10-64 వివాహం జరిపారు. పెద్దలు ప్రముఖులు వచ్చి వధూవరులని ఆశీర్వదించారు.

ఎనిమిదేండ్ల తరువాత....
"అష్ట వర్షా భవేత్ కన్యా"....

అంత చిన్నతనంలోనే పెండ్లి చేసే బాల్య వివాహ సంప్రదాయము యిప్పుడు లేదు.
అది యిప్పుడు ప్రాథమిక విద్య పూర్తిచేసే యీడు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఎనిమిదేండ్లు నిండినది. ప్రణాళికలద్వారా అభివృద్ధి సాధించే కృషిలో ప్రాథమిక దశ గడిచి మాధ్యమిక దశ ప్రవేశించినది. రాబోయే ప్రణాళికలలో యితోధికమైన అభివృద్ధి సాధనకై ప్రయత్నము ప్రారంభమైనది.

ఈ ఎనిమిదేండ్లలో మన రాష్ట్రము ఏమి సాధించినది?

	1956 నవంబరు 1 వ తేదీన	**ఎనిమిదేండ్ల తరువాత......**
రాష్ట్ర ఆదాయము	రు. 857.61 కోట్లు	రు. 1323.30 కోట్లు
తలసరి సగటు ఆదాయము	రు. 255.85	రు. 354.31
ప్రణాళిక పెట్టుబడి	రు. 180.59 కోట్లు	రు. 312.66 కోట్లు
రాష్ట్ర బడ్జెటు	రు. 61.08 కోట్లు	రు. 136.00 కోట్లు
ఆహారధాన్యాల ఉత్పత్తి	54.21 లక్షల టన్నులు	70 లక్షల టన్నులు
విద్యుచ్ఛక్తి లభించిన గ్రామాలు, పట్టణాలు	685	4429
విద్యా సంస్థలు (సాధారణ విద్య, వృత్తి విద్య)	30,005	38,047
కళాశాలలు	98	132
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	36	285
సమాజ వికాస కేంద్రాలు	55	321
గ్రామాలలోని కమ్యూనిటీ రేడియో సెట్లు	1,762	10,649



పూర్తిగ మహిళలే ఎన్నుకోబడిన హైదరాబాద్ చేవెళ్ళ బ్లాకు, మహారాజపేట పంచాయితీ మహిళా సభ్యులు.

1964 65 సంవత్సరములో వ్యవసాయ విశ్వవిద్యాలయము స్థాపించబడినది.

పరిపాలనా సామర్థ్యం సడలకుండానే, పొదుపు చర్యగా బ్లాకుల పునర్నిర్మాణము జరిగినది.

15,223 గ్రామ పంచాయితీలలో, 7,177 పంచాయతీలకు— సుమారు 47 శాతం — ఏకగ్రీవ ఎన్నికలు జరిగినవి. పంచాయతీ రాజ్య ప్రగతికి ఇదొక శుభ సూచన. అందరూ మహిళా సభ్యులుగల పంచాయతీలు 11 ఏర్పడినవి. వీటిలో కూడా ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినది.

రు. 139 కోట్లు ఖర్చుకాగల నాగార్జున సాగర్ ప్రాజెక్టు కార్యక్రమము వేగంగా జరుగుతున్నది. ఆనకట్ట నిర్మాణపు పని సుమారు 62 శాతం పూర్తి అయినది.


పరిశ్రమల రంగంలో — భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ, సింథెటిక్ మందుల ఫ్యాక్టరీకాక హైదరాబాదులో డిఫెన్స్ ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ, హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ పదవ విభాగంకూడా ప్రారంభింపబడినవి.

"భేష్" అనిపిస్తుంది యిది చూడగానే.

నిజానికి ఇది ప్రగతికి ప్రారంభము మాత్రమే...

ఇంకా ఎక్కువ అభివృద్ధికి, ఉన్నత లక్ష్యాల సాధనకూ అందరం తీవ్రంగా కృషిచేద్దాం.

ఈ ప్రణాళికా యుగంలో సర్వసమృద్ధికి పాటుపడదాం.



నిర్మాణంలో వున్న నాగార్జున సాగర్

సమాచార, పౌర సంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్

వాటి లక్ష్మీ నారాయణ ఛాయ— [illegible] ఇప్పించి ఈ చిత్రంలో కొన్ని అద్భుతాలు చేయిస్తారుట !

*　*　*

రాజసులోచనకు నటన కన్న నాట్యం అంటేనే ఎక్కువ ఇష్టం. దాటి పట్ల ఆమెకు ఓ ప్రత్యేక అభిమానం, అభిరుచి ఉన్నాయి. అందుకనే "పుష్పాంజలి" నృత్య కళా కేంద్రం స్థాపించింది. ఆ సంస్థ తరఫున 'పద్మావతీ శ్రీనివాస కల్యాణం' డాన్స్ బాలెట్ తయారు చేసింది. ఇందులో ఆమెతో పాటు సుకుమారి—పుష్పాంజలిలో తర్ఫీదు పొందిన యువతులు పాల్గొంటున్నారు.

ఈ నృత్యనాటికకు గీతాలు సముద్రాల (జూనియర్) వ్రాశారు. నృత్యాలు, సంగీతం యస్.దండాయుధపాణి పిళ్ళె సమకూర్చారు. వీరి తొలిప్రదర్శన తిరుపతిలో ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానంద రెడ్డి గారి సమక్షంలో జరిగింది. అటుపిమ్మట ఏడు ఎనిమిది ప్రదర్శనలు యిచ్చారు. ఈనెల మొదటి తేదీన హైదరాబాదులోనూ, అంతకు ముందు విజయవాడలోను ప్రదర్శించారు.

ప్రేక్షకులు ఈడాన్స్ బాలెట్‌ను మెచ్చుకుంటున్నారని, మంచి ప్రోత్సాహం చూపుతున్నారనీ శ్రీమతి రాజసులోచన తెలిపారు. కళను అభివృద్ధిలోనికి తీసుకురావడమే యీప్రదర్శనల లక్ష్యమని కూడా ఆమె వివరించారు. నాట్యకళ పట్ల ఆమెకు యిలాంటి అభిప్రాయం ఉండడము ముదావహమైన విషయం.

*　*　*

"ఎంతధైర్యం! ఎంతధైర్యం! ఆమె నోటితో ఆమె రవిబాబు తీసుకవచ్చాడని చెప్పలేక చెప్పింది బాబూ! లేకపోతేనేనూ నమ్మలేక పోయేవాడిని" అన్నాడు గుమస్తా భయాందోళనలను వ్యక్తపరుస్తూ.

శ్రీపతి గుండెల్లో బరువు నిండింది. కుమారుని ప్రవర్తన ఆయనకు కొంతకాలం నుంచీ నచ్చడం లేదు. వాడిని సరియైన మార్గంలో పెట్టడం గురించి ఆలోచిస్తున్నాడు శ్రీపతి. "హూ! రానీండి వాణ్ణి" అని మాత్రం అనగలిగాడు.

నాగన్న నమ్మినబంటు. యజమాని హృదయం ఎరిగినవాడు. ఎన్నడూ నొప్పించ కూడదనే తత్వంగల వాడు. ఆయన యిద్దరు కొడుకులూ రెండు కళ్ళు తనకు. "బాబుగారూ, ఇందులోని నిజమెంత వరకో విచారించి తెలుసుకోండి" అన్నాడు.

మధు ప్రక్కనేవున్నాడు. నాగన్న సమర్థింపును అతను హర్షించ లేకపోయాడు. "గుమస్తా గారి మాట అబద్ధ మంటావా?" అన్నాడు.

"అది కాదు బాబూ......" నాగన్న ఇంక ఏమో మాట్లాడ బోయాడు.

శ్రీపతి మధ్యలోనే అందుకుని అన్నాడు. "నాగన్న అభిమానమనేది అన్యాయాన్ని సహించడానికి కాదు. నేను అనుకుంటూనే ఉన్నాను. వాడికి కళ కావాలనే కోరిక అనుభూతులకోసం తారట్లాడే తత్వం. ఆడవాళ్ళ వన్నా వాడికి ఆదర్శ మయినప్పుడు ఇలాంటి పని చేశాడంటే ఆశ్చర్యం లేదు"

—ఈ సన్నివేశం అనుపమ ఫిలిమ్స్ వారి "ఉయ్యాల జంపాల" చిత్రంలోనిది.

జగ్గయ్య, గుమ్మడి, ప్రభాకర రెడ్డి, రమణారెడ్డి, కుటుంబ రావు, చలం, కృష్ణకుమారి,

సినిమావార్తలు

వాసంతి, సూర్యకాంతం, మీనాకుమారి, మొదలైన వారు నటిస్తున్న యీచిత్రానికి కథ, సంభాషణలు సంగీతం: పెండ్యాల, కళ: తోట, కెమెరా: వి.వి.ఆర్ చౌదరి. నిర్మాత,దర్శకుడు: తిలక్. ఇన్‌డోర్ షూటింగ్ వీనస్ స్టూడియో లోను, అవుట్‌డోర్సు పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం ప్రాంతాల్లోను జరిపారు. పాచ్ వర్కు మాత్రం మిగిలి వున్నది. ఆంధ్రదేశపు పల్లె సీమల్లోని సౌభాగ్యం, మనోహరమైన ప్రకృతి దృశ్యాలు, అట్లతద్ది వేడుకలు—ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణలు. సంక్రాంతి పండుగలోగా విడుదల చేయాలనుకుంటున్నారు తిలక్.

*　*　*

రేలంగిని ఆమధ్య నలభై రోజులపాటు విశ్రాంతి తీసుకోమని డాక్టర్లు చెప్పారు. ఆయనను నొసారి చూసి వద్దామని వెళ్ళగా — చాలా కులాసాగా, ఉల్లాసంగా కనిపించారు. చిరునవ్వుతో పలుకరించారు. "ఇప్పుడు ఫస్టుగా ఉన్నానండీ, ఐయామ్ ఆల్‌రైట్ రేపట్నుంచి 'నుంగమ్మ శపథం' చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నాను" అన్నారు తన సహజ ధోరణిలో.

రేలంగి మంచి హాస్యనటుడేకాదు, చక్కటి రాజకీయ పరిజ్ఞానంకల వ్యక్తికూడా. రాజకీయాలన్నీ క్షుణ్ణంగా తెలుసు. వాటి గురించి ఆయన అనర్గళంగా మాట్లాడుతారు. అనాళ ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను చక్కగా చర్చించారు. మాట్లాడడం అంతా అయిన తర్వాత "నేనేం చదువుకోలేదు లెండి నా కంతగా తెలియవు ఈ విషయాలు" అన్నారు ఏమీ ఎరుగ నటులు.....లతి గడుసుగా.



'పద్మావతి శ్రీనివాస కల్యాణం' నృత్య నాటికలో సుకుమారి, రాజసులోచనలు.

మీ కృషియే దేశానికి సౌభాగ్యం
మీ పొదుపే రక్షణనిధికి మదుపు



సినిమా వార్తలు

ఛాయాచిత్ర వారి "మంచి మనిషి" చిత్రం పూర్తి అయింది. నవంబరు రెండవవారంలో విడుదల చేయాలనుకుంటున్నామని నిర్మాత కె.సుబ్బరాజు తెలియజేశారు. జమున, ఎన్.టి.రామారావు, జగ్గయ్య గుమ్మడి, పద్మనాభం, రాజ్ బాబు, నూతన నటుడు త్యాగరాజు, గీతాంజలి, నటించిన ఈ చిత్రానికి సంభాషణలు: పినిశెట్టి వ్రాశారు. గీతాలు : సి.నారాయణరెడ్డి, కొసరాజు, శ్రీశ్రీ, సంగీతం: ఎస్.రాజేశ్వరరావు, టి.చలపతిరావు; దర్శకుడు: కె.ప్రత్యగాత్మ.

* * *

పి.యస్.ఆర్. పిక్చర్సువారి "రాజద్రోహి" అనువాద చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. సావిత్రి, ఎస్.వరలక్ష్మి, శివాజీ గణేశన్, వి.కె. రామస్వామి నటించారు. రచన : వీటూరి, సంగీతం : కె.వి.మహదేవన్, దర్శకత్వం— ఏ.పి.నాగరాజన్, నిర్మాత— పింజల సుబ్బారావు.

—మోహన్ కుమార్.

హెచ్. ఆర్. చంద్రన్ మృతి

జెనరల్ పబ్లిసిటీ సర్వీస్ యజమాని శ్రీ హెచ్. ఆర్. చంద్రన్ అక్టోబర్ 30వ తేదీ ఉదయం బొంబాయిలో మృతి చెందారు — కొంతకాలంగా అస్వస్థతగా వున్న వీరు గత 25 సంవత్సరాలుగా అడ్వర్టయిజింగ్ రంగంలో ప్రముఖులుగా పరిగణింప బడ్డవారు. ★



'మంచి మనిషి'లో గీతాంజలి.

శ్రీ వి. వి. గురుమూర్తి

ప్రగతిపథంలో ఆంధ్రప్రదేశ్

(సమాచార, కార్మిక, రవాణా శాఖల మంత్రి వ్యాసం నుంచి)

ఎనిమిది సంవత్సరాల క్రితం, తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోనూ, ఆంధ్రలోని పదకొండు జిల్లాలలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఈ ఉభయప్రాంతాలలోని ప్రకృతి వనరులను సమిష్టిగా సమీకృత కార్యనిర్వహణ ద్వారా చక్కగా అభివృద్ధిపరిచి సర్వతోముఖమైన ఉత్తమ ప్రమాణాలను చేరుకోవచ్చునని ఆశించడం జరిగింది. అయితే ఉత్తమ జీవన ప్రమాణాలకు ప్రధాన ప్రాతిపదిక అధికోత్పత్తి.

రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా, ప్రతి సంవత్సరం ఈ ఫలితాలను పర్యాలోకన చేసుకోవడం పరిపాటి. 'గడచిన సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని గురించిన పరిస్థితిని నేను సంక్షిప్తంగా సమీక్షించదలచాను.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ప్రముఖ స్థానం వహిస్తుంది. 76 శాతం మందికి వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉంది. ప్రస్తుత క్లిష్ట ఆహార పరిస్థితి దృష్ట్యా, త్వరిత గతిని అధికోత్పత్తిని సాధించడానికి ప్రాముఖ్యత లభిస్తూ ఉంది. అందుచేత తీవ్రతర జిల్లా వ్యవసాయ కార్యక్రమం లేదా సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని 1963 ఖరీఫ్ పంట కాలంనుంచి పశ్చిమ గోదావరిజిల్లాలోని 20 బ్లాకులలోనూ వరిమళ్ళలో వేసే పొగాకు, మెరకపంటలకూ పండ్లకూ, కూరగాయలకు, కొబ్బరి పంటకూ విస్తృతీకరించారు. వ్యవసాయోత్పత్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమ ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

1963–64 వ సంవత్సరంలో అదనంగా 5.12 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0.80 టన్నుల నూనెగింజలు 0.24 లక్షల టన్నుల చెరకు (బెల్లం), 0.15 లక్ష బేళ్ల ప్రత్తి ఉత్పత్తి జరుగగలదని అంచనా. 1964–65 వ సంవత్సరంలో 6 63 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0.08 లక్షల టన్నుల నూనె గింజలు 0.24 లక్షల టన్నుల చెరకు, 0.18 లక్ష బేళ్ల ప్రత్తి ఉత్పత్తి లక్ష్యాలను తలపెట్టారు.

నీటిపారుదల పథకాలు

ఆంధ్రప్రదేశ్ "భారతదేశపు నదుల రాష్ట్రం"గా ప్రసిద్ధిచెందింది. ఈ రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో కృష్ణా, గోదావరి, పెన్నార్‌వంటి జీవ నదులు ప్రముఖ పాత్ర వహిస్తాయి. నాగార్జున సాగర్, పోచంపాడువంటి భారీ ప్రాజెక్టులు భవిష్యత్తులో పాడుపడివున్న భూముల స్వరూపాన్నే మార్చివేయడం తథ్యం. చిన్న తరహా మధ్యరకపు నీటి పారుదల పథకాలుకూడా త్వరితగతిని ఫలితాలు చేకూర్చి గమనార్హమైన పాత్ర వహిస్తాయి. ఈ పథకాలవల్ల ప్రభుత్వంపై ఆర్థికంగా భారీ ప్రాజెక్టుల వల్ల పడినంత భారం పడదు. 1963–64వ సంవత్సరంలో మొదట మధ్యరకపు నీటిపారుదల పథకాలకు రూ 395.19 లక్షలు కేటాయించడం జరిగింది. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ, పోచంపాడు ప్రాజెక్టువంటి ముఖ్య పథకాలవల్ల ఏర్పడిన పురోగతి స్థాయిని నిలిపివుంచే నిమిత్తం రూ 148 లక్షల మేరకు అదనపు మొత్తాలు మంజూరుచేయడం జరిగింది. వీటితో కలిపి వార్షిక ప్రణాళిక పెట్టుబడి పరిమితి రూ. 542.72 లక్షలకు పెరిగింది. 1963–64వ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ. 511.71 లక్షలు పూర్తిగా ఖర్చుచేయబడగలవని అంచనా. 1964–65వ సంవత్సరానికి తొలుత రూ. 518 లక్షలు ఖర్చయ్యే ప్రణాళికను ప్రతిపాదించారు. తరువాత ఈ వ్యయాన్ని రూ. 456.50 లక్షలకు తగ్గించారు.

విద్యుచ్ఛక్తి పథకాలు

నీటినుండి, బొగ్గునుండి సంపాదించే విద్యుదుత్పాదక శక్తి ఆంధ్రప్రదేశ్‌కు అపారంగా ఉంది. ఒక్క జల విద్యుత్తు రూపంలోనే మన నదుల నుండి 30 లక్షల కి.వాట్ల వరకూ తీయడం సాధ్యమవుతుంది. 1950–51లో ఆంధ్రప్రదేశ్‌లో స్థాపిత యంత్రశక్తి 43 మె. వాట్లు ఉండగా 1960–61 నాటికి అది 270 మె. వాట్లకు పెరిగింది. మొత్తం భారతదేశాన్నంతటినీ దృష్టిలో ఉంచుకుని చూసినప్పుడు అంతర్ రాష్ట్రీయావశ్యకతకు తగిన విధంగా, తృప్తికరంగా రాష్ట్ర ఉత్పత్తి ఉండాలనే దృష్ట్యా రాష్ట్ర తృతీయ ప్రణాళికలో తగినంత ప్రాధాన్యత విద్యుచ్ఛక్తి అభివృద్ధికి ఇవ్వబడింది. నాగార్జునసాగర్ జలవిద్యుదుత్పాదక కేంద్రంలో కలిపిన శ్రీశైలం జలవిద్యుదుత్పాదక ప్రాజెక్టు అనేది తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించ తలపెట్టిన ఒక కొత్త విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు. నాగార్జునసాగర్‌లో ఒకటి, శ్రీశైలంలో ఒకటి చొప్పున మొత్తం రెండు విద్యుదుత్పాదక కేంద్రాలలో దిగువ కృష్ణా బేసిన్‌లో 430 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన సమీకృత అభివృద్ధికి ఇది దోహదమవుతుంది.

మొత్తం 110 మె. వాట్లలో ఏడు యూనిట్లను నెలకొల్పడానికి వీలుగా శ్రీశైలం దగ్గర విద్యుదుత్పాదక కేంద్రం రూపొందించ బడింది. కాని మొదట్లో ఈ నాలుగు యూనిట్లు మాత్రమే నెలకొల్పబడుతాయి. ఈ ప్రాజెక్టుకు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ 1963 జూలై 24 వ తేదీన శంకుస్థాపన చేశారు.

రూ. 12.39 కోట్ల ఖర్చుతో నిర్మించే కొత్తగూడెం థర్మల్ పథకం (తొలిదశ) ఒక సరికొత్త పథకం. కొత్తగూడెంలో నిర్మించదలచే ఎరువుల ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వీలుగా రెండు 60 మె. వాట్ల సెట్లను ప్రారంభించడం యీ పథకం యొక్క ఉద్దేశం. నమూనాలు ప్రాథమిక పనులు పూర్తయ్యాయి. బాయిలర్లు ఇతర పరికరాల తయారీకి కూర్పుకు, వాటిని పనిచేయించడానికి జపానులోని మెస్సర్స్ మిటుసూయీ కంపెనీ వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. ★

కొంటారు. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాల్లో మొదట చికాకులు కల్పించినా రానురాను అనుకూలత యేర్పడుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో ఇదివరకు యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగి పోతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దూరపు బంధువులకు సహాయం చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

నవంబరు-17

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా కనిపించినా రానురాను అన్ని వ్యవహారాల్లోను ప్రోత్సాహం లభిస్తుంది. వ్యాపారస్థులకు సంవత్సరాంతంలో ధన లాభం ఆకస్మికంగా కలిగే సూచనలు

జన్మదినఫలం

27 వ పేజీ తరువాయి

ఉన్నాయి. వ్యాపారంలో కొంత మంది వ్యక్తులు తమ స్వార్థం కోసం మిమ్మల్ని వినియోగించుకోవడానికి ప్రయత్నం చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీరు ఇదివరకు వృత్తిరీత్యా చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలించవచ్చును. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. మీ శక్తి సామర్థ్యాలు అధికారులచేత గుర్తింపబడడానికి అవకాశం ఉంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. బంధువులకు సంబంధించిన వ్యవహారాల్లో మీరు యెంత శ్రమపడినా తుదకు నిష్ఫ్రయోజనం వస్తుంది. విలాస యాత్రలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

నవంబరు-18

ఈ సంవత్సరం ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది కాని మిగిలిన విషయాల్లో చాలా అనుకూలంగా ఉంటుంది. వెంటనే విశేషమైన ప్రయోజనం యేమీ లేక పోయినా, భవిష్యత్తులో మీ అభివృద్ధికి తోడ్పడే మార్పులు జరగగల సూచనలు ఉన్నాయి. వృత్తి వ్యాపారాల్లో జరిగే మార్పులను చూసి మీరు జంకవలసిన అవసరం లేదు. మీ మంచితనమే మీఅభివృద్ధికి ఆటంకం కాకుండా చూడడం చాలా అవసరం. వృత్తి క్రమాభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో మీ పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆదాయం మామూలుగానే ఉన్నా ఆర్థికంగా అప్పుడప్పుడు ఒత్తిడి కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కొన్ని మార్పులు వస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విద్యార్థులకు శ్రమ మీద జ్ఞాన రాగల సూచనలు ఉన్నాయి.

నవంబరు-19

ఈ సంవత్సరం మొత్తం మీద బాగా ఉన్నా యే వ్యవహారమూ సులువుగా నెరవేరుతుందని ఆశించడానికి అవకాశం లేదు. మీరు ఎంతో కృషి చేసి విసిగి వేసారిన తరువాత గాని వృత్తి వ్యాపారాల్లో యే వ్యవహారమూ ఫలించదు. స్నేహితుల సహకారం వలన వ్యాపారంలో కొంత అభివృద్ధిని సాధించగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తి రీత్యా దూర ప్రయాణాలు చేసి విజయాన్ని సాధించ గలరు. ఉద్యోగంలో స్థాన చలనమునకు అవకాశం ఉంది. వ్యాపారంలో పెట్టుబడి చాలని లోపం అప్పుడప్పుడు కల్పిస్తుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయుతగదు. ప్రేమ వ్యవహారాల్లో మీరు యెదురు చూడని ప్రోత్సాహం లభిస్తుంది. రాజకీయాల్లో బాధ్యత గల పదవిని నిర్వహిస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు ★

Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad